

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
3-9, మే, '85
రు. 2/-

31265



క్రొత్త పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం

రెండు టిన్నులు కొన్నప్పుడు

క్రొత్త ఫారెక్స్ అధిక రుచికరం
క్రొత్త ఫారెక్స్ అధిక సంపూర్ణం

ప్రేమతో మీరు పెట్టే ప్రతి చెంచాడు
మీ పాపాయి పెరుగుదలకు మంచిది.



ఈ కానుక ఎంపిక చేయబడిన పట్టణాలలో ప్రత్యేక
కానుక టిన్నులపై సరుకు వున్నంత వరకు లభ్యం.

మంచి ఆరోగ్యానికి మూలస్థానం - గ్లాక్సో

CLARION/B/GX/5/244 TEL


మళ్ళీ మళ్ళీ తిరిగి చూస్తారు జనం
సూపర్ రిన్ తో తళతళలాడే
ఆ తెల్లదనం
SUPER
RIN
సూపర్ రిన్ తో తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే తెలుపు.
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి


భజన్‌లాల్ 'టెలిఫోన్' ప్రహసనం!

టెలిఫోన్‌లు పని చెయ్యవని అబద్ధాలని ప్రచారం చేస్తున్నది ఎవరు? హర్యానాలో రాజీవ్‌గాంధీ మనిషి అయిన భజన్‌లాల్ విషయంలో అవి చేయవలసిన దానికన్నా మరింత ఎక్కువగా పనిచేస్తున్నట్లు కనిపిస్తున్నది 1-4-1984 నించి 28-2-1985 వరకూ హర్యానా ముఖ్యమంత్రి టెలిఫోన్ బిల్లు రు. 2,94;831-30 అయింది అంటే సరాసరి రోజుకి రు 883 చొప్పున నెలకి రు. 26,803లు అన్నమాట. ఎప్పుడూ హడావిడిగా ఉండే, అతిగా మాట్లాడే భజన్‌లాల్ లాంటి వారెవరైనా కూడా కనీసం కొంత సేపైనా నిద్ర పోతారు కదా? ఆ లెక్కన రోజుకి 20 గంటలు ఆయన ఎడతెరిపి లేకుండా మాట్లాడితే గంటకి రు 44-15 లేదా కాఫీ, బిస్కట్లకి కొన్ని నిమిషాలని తీసి వేసినా నిమిషానికి సుమారు ఒక రూపాయి వంతున ఖర్చయినట్లు. అందువల్ల ఆయన చేయాల్సిన మిగతా పనులకి చాలా కొద్ది సమయం మాత్రమే ఉంటుంది. దీన్ని బట్టి చూస్తుంటే భజన్‌లాల్ తమ చిన్న రాష్ట్రాన్ని నిద్రలోనే ఏలుతున్నారనిపిస్తున్నది. రాష్ట్రాన్ని పరిపాలించడానికి అదేమీ తప్పుదోవ మాత్రంకాదు అయితే ఆయన మెలకువగా ఉన్న సమయంలో ఏం మాట్లాడుతారు? ఆయన మంత్రివర్గ సహచరులతో నేరుగా మాటలు లేవని, వాళ్ళు ఒకరితో ఒకరు ఫోన్‌లోనే మాట్లాడు కుంటారన్నది నిజం కాదు కొం కూపీ తీసిన తర్వాత నాకు తెలిసింది ఏమిటంటే భజన్‌లాల్ వరుసగా ఒకదాని తర్వాత మరొకటిగా విదేశాలకి ట్రంక్ కాల్స్ చేస్తున్నారనీ, దానికి నిదర్శనమే ఈ టెలిఫోన్ బిల్లు అనీ

అలాంటి వాటిలో ఒకటి రాజ్‌పాల్-ఫోన్‌లో అలాగే వినిపించింది- అనే ఆయనకి చేసింది. ఇటీవల ఆయన హర్యానా వచ్చి వెళ్ళిన తర్వాత ఆ రాష్ట్రంలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి అంత ఆసక్తిని చూపించనట్లున్నది.

"హలో, ఎవరూ రాజ్‌పాలేనా? డి.సి.ఎం. ఎస్కార్ట్‌ల సంగతి మరిచిపోండి. మా మేనల్లుడి పాడి పరిశ్రమలో మీరు వాటాలు ఎందుకు కొనకూడదు?అతనికి 500 గేదెలు , 800 ఆవులు, మూడు వేల మేకలు ఉన్నాయి మేక పాలు మీకు ఇష్టం లేదా? మీరు గాంధేయ వాదులమని చెప్పుకుంటారు కదా'మీకు మేక పాలంటే ఇష్టం లేకపోవడ మేమిటి?ఓహో! మీరు మహాత్మాగాంధేయ వాదులు కారా, ఇందిరాగాంధేయులా? కాలాన్ని బట్టి మీరు కూడా మారాలి మిత్రమా! ఇప్పుడు మనమంతా రాజీవ్‌గాంధేయులం. సరే! మేకలని వదిలేయండి. మరి గేదెపాల విషయం ఏమిటి?మంచి మీగడ వస్తుంది అలాంటి రకం మీకు లండన్‌లో ఎంత డబ్బు పెట్టినా దొరకదు థాచర్ ఇక్కడికి వచ్చినప్పుడు ఇస్తే ఆమె ఇలాంటి రుచిని తమ జీవితంలో ఇంతవరకూ ఎప్పుడూ చూడలేదన్నారు. ఈ జనానికి మీరు కాస్త నాగరికత నేర్పాలి ఏమిటి, చిన్న పరిశ్రమలలో మీరు పెట్టుబడి పెట్టదలుచుకోలేదా? అలా అయితే నేను ముఖ్యమంత్రి ఎలా కాగలిగాను? నా జీవితం ఎలా మొదలైందో మీకు తెలియదు. అదొక పెద్దకథ మీ దగ్గర డాలర్లు లేవా? మేము ఏవైనా తీసుకుంటాము. డాలర్, పౌండ్, యెన్, పెసెటా మీరు వాటికి ఏ పేరు పెట్టినా మాకు అభ్యంతరం లేదు. రిజర్వ్‌బాంక్ గురించిన చింత మీకు ఉండదు. దానికి తగిన ఏర్పాట్లని మా పార్టీ చూసుకుంటుంది. అహమ్మదాబాద్‌లో ఒకాయన ఉన్నాడు. ఆయన చిరునామా నాకు తెలియదు, కానీ సోలంకీని అడిగితే తెలుస్తుంది. ఆయనే అన్నీ చేసి పెడతాడు. మాకు కావలసింది రూపాయలే మీరు ఆయనకి రూపాయలు ఇస్తే వాటిని విదేశీ ద్రవ్యంగా ఆయన మారుస్తాడు. హలో, హలో, ఆ ఫ్యాక్టరీ స్వచ్ఛమైన నెయ్యి కూడా తయారు చేస్తుంది ఒకసారి వాడి చూడండి ఇప్పటికే దానిని మేము సౌతాల్‌కి ఎగుమతి చేస్తున్నాము"

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

అటువైపు ఫోన్ గట్టిగా పెట్టేసినట్లు శబ్దం వినిపించింది. ఆయనకి నెయ్యి అంటే ఇష్టం లేదులా ఉన్నది.

"హల్లో, హల్లో, ఎవరది, రాజీవ్ సేఠేనా? హలో, హల్లో, ఆపరేటర్! దయచేసి రాజీవ్ సేఠ్‌కి ఇవ్వండి. ఆయన స్పెయిన్ వెళ్ళారా? స్పెయిన్ ఎందుకు? అక్కడ మైదానాలలో మాత్రమే వర్షం కురుస్తుంది పర్వాలేదు!హల్లో, రాజీవ్! నువ్వు భారతీయ బాంకులని గురించి ఏమనుకుంటున్నావో నాకు తెలుసు అవి నిన్ను నట్టేటముంచాయి నువ్వొక్కడివే కాదులే అవి నన్ను కూడా ఎప్పుడూ మోసం చేస్తూనే ఉన్నాయి. నేనెప్పుడు పది కోట్లు అడిగినా తొమ్మిదే ఇస్తున్నాయి. వాటికి డబ్బు కొరతగా ఉందని కాదు, కాదు, నాకోసం కానేకాదు. నా మేనల్లుడి ఫ్యాక్టరీ కోసం. నీకు ఓ వంద కోట్ల రూపాయల ఓవర్ డ్రాఫ్ట్‌ని ఏర్పాటు చేస్తాను నువ్వు స్వచ్ఛమైన నెయ్యిని గుర్‌గాన్ నించి నైజీరియాకి ఎగుమతి చెయ్యవచ్చు. నైజీరియా అంటే నీకిష్టం లేదా? అందుకు నిన్నేమీ అనను లే. అసలు నాకు కూడా ఆఫ్రికా అంటే ఇష్టంలేదు. ఫర్వాలేదు. ఆర్థిక మంత్రిత్వ శాఖలో నాకు మంచి పలుకుబడి ఉన్నది- మూర్ఖుడా, నా ఆర్థిక శాఖకాదు, ప్రణబ్ ముఖర్జీది – మరేం మాట్లాడకుండా బాంకులు నీ కెంత కావాలంటే అంత ఇస్తాయి. వాళ్ళు నిన్ను అతిగా ప్రశ్నిస్తున్నారా? నువ్విక్కడికి వస్తే వాళ్ళు అలా చెయ్యరు. నేను చెపుతున్నానుకదా. అంగోలాలో 'రు 500 కోట్లు నష్టపోయావా? స్నేహితుల మధ్య కొన్ని వందల కోట్లకి ఏమొచ్చింది? బాంకులన్నీ ప్రభుత్వ సంస్థలు . ప్రభుత్వమే వాటి యజమాని. ప్రభుత్వానికి యజమాని ఎవరో? పరాచకాలాడకు దాని యజమాని ఎవరో నీకు బాగా తెలుసు హలో, హలో ......"

పాల్, సేఠ్‌ల తరువాతి వ్యక్తి ఖొమేనీ. భజన్‌లాల్ ఎందుకు ఖొమేనీ వెంట పడుతున్నారన్న అంతు పట్టని వింత చర్చకి సమాధానం వాళ్ళిద్దరిలో ఎవరో ఒకరు చెప్పవలసిందే. బహుశః గుర్‌గాన్‌లోని గేదెలు, మేనల్లుడి ఫాక్టరీలోని స్వచ్ఛమైన నేతి డబ్బాలతో ఆయన విసిగి పోయి ఉంటారు శాంతి దూత

(9 వపేజీ చూడండి)

ప్రారంభ సంచిక మే 9 విడుదల!

అభిరుచిగల పాఠకులకు అందాల పత్రిక!

మయూరి

సచిత్ర వారపత్రిక

ఆంధ్రుల అభిమాన అగ్రనటి
జయసుధ అగ్రశ్రేణి సీరియల్!

ఇంకా- **మల్లాది వెంకట కృష్ణమూర్తి,**
కొమ్మూరి వేణుగోపాలరావు,
చందు సోంబాబుల రసవత్తరమైన
సీరియల్స్‌తోపాటు-

కథలు, కొత్తతరహా శీర్షికలు, సినిమా విశేషాలు...

అందరికోసం అన్నీ! వెల 2 రూపాయలే!

— పోటీ కథలు చేరవలసిన ఆఖరు తేదీ 30.5.85

KAKATIYA PUBLICATIONS
HYDERABAD

కాకతీయ పబ్లికేషన్స్
5-8-55/ఎ, నాంపల్లి స్టేషన్ రోడ్
హైదరాబాద్-500 001

CHANDRA


వై. హరికృష్ణ సమర్పించు
నటభూషణ శోభన్ బాబు నటించిన
శ్రీనికేతన్ ఆర్ట్ క్రియేషన్స్
దేవాలయం
స్క్రీన్ ప్లే-దర్శకత్వం: కృష్ణ
నిర్మాతలు: శ్రీమతి వై. రాజ్యలక్ష్మి, శ్రీమతి బి. లక్ష్మి
సంగీతం: చక్రవర్తి
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: వి. లక్ష్మీకాంత్ నాయుడు
ఎక్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: నర్రా కోటయ్య
SREE PUBS.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

(1938 - 1972)

శుక్రవారం : 3-9 మే, 1985

శ్రీ క్రోధన నామ సం. వైశాఖ శు. త్రయోదశి

సంపుటము 77 : సంచిక 35

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు. 2-00
ఆరు మాసాల చందా	రు. 55-90
పోస్టులో ఏడాది చందా	రు. 111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

నటి : శ్రీదేవి

(ఫోటో : పి. రవిచందర్)

కథలు :


ఆశ నిరాశలు ... 18
చిక్కావు చేతిలో చిలకమ్మా ... 32
తరాల అంతరం ... 46
నిన్ను నీవు తెలుసుకో ... 56

సీరియల్ నవలలు:

మల్లిక (ప్రారంభం) ... 10
పడమట సంధ్యారాగం ... 24
రాగసంధ్య ... 40
ప్రేమించవే మనసా... ... 50

వ్యాసాలు, శీర్షికలు :

న్యూఢిల్లీ లేఖ-4, ఉత్తరాలు-7, వ్యక్తిగతం, వారఫలం-8, డాక్టర్ సలహాలు-16, ఇ'వేమన' పద్యాలు-22, ధర్మపథం-30, సినిమా విశేషాలు-36, ప్రశ్నావళి-49, ఫాలాక్షుని డైరీ, ప్రపంచంలో కిల్లాలో తైన రంధ్రం-55, సుభాషితాలు-59 హైదరాబాద్ నోట్‌బుక్-60, బయోగ్యాస్ పరిచయం-61



ఆకట్టుకున్నాయి

నటి "ఊర్వశి" ముఖచిత్రం గల సంచికలో, 'బలి' కథను వ్రాసిన 'ఆకుంది సాయిరామ్' గారికి అభివందనములు. "ఎదురు చూడని దేవుడు" కథలో రా... పాత్ర నాకు చాలా బాగా నచ్చినది. ఈ కథను వ్రాసిన ఎ. ఇందుమతిగారికి, నా అభినందనలు. ఈ రెండు కథలు నా మనస్సుకు ఆకట్టుకున్నాయి.

ఎ. కళ్యాణి, కావలి.

చెరగని ముద్రలు

1 2.85 తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రిక శోభాయమానంబున – శోభితయై నిల్చిన జయసుధ – సుధారస భావాలు చెరగని ముద్రలు.

రాగసంధ్య – సందిగ్ధత
పసిడి బొమ్మ – పరవళ్ళు
మౌన విపంచి – మౌనారాధన
కాగితపు పడవలు – కమనీయత

వివిధ భంగిమంబున మమ్మెంతగనో నాకర్షించెను.

నల్లా అభిమన్యుడు, నైవేలి.

సీరియల్స్

29 మార్చి 4 ఏప్రిల్ పత్రికలో ఆదూరి సావిత్రిగారి సీరియల్ పడమట సంధ్యారాగం ప్రారంభంలో నే చాలా బాగా ఉంది. ప్రతివారం చదవాలి అనేలా ఉంది. మరో సంచిక కోసం ఎదురుచూస్తాం.

సి. సులోచన, రామనపల్లె.

కథలు

స్వప్న, నరేష్ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక నూతన అందాలను వెద జల్లింది. ఈ వారం కథలలో కిశోరీగారి పొదుపు, ఘండికోట బ్రహ్మాజీరావుగారి ఎండ మా హృదయాలను దోచుకున్నాయి. ధరలు మండిపోతున్న ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో దుబారా ఖర్చులకు అలవాటుపడే గృహిణులకు "కనువిప్పు" కలిగేలా సరళమైన పదాలతో కిశోరీగారు రాసేరు.

ఇక 'ఎండ' గురించి రాయడానికి పదాలు సరిపోవడం లేదు. చేయి తిరిగిన రచయిత బ్రహ్మాజీరావుగారి కలం చదువరుల హృదయాలకు చక్కిలి గింతలు పెడుతూ మంచి సందేశాన్ని బోధించింది. తొందరపాటు పనికి రాదని తెలిపే కవి భార్గవి రాసిన శ్లోకం కథ ముందు ప్రస్తావించడం సందర్భోచిత, కథకు ఉన్నత విలువలను కలిగించింది. ...నంలో రచయిత వాడుకున్న తేట తెల... ఎన్నతగినవిగా నున్నవి. రచయితకు ధన...

–స్వరాజ్యలక్ష్మి, ఆనందగజపతిరావు, బ...

రాజకీయ చైతన్యం

డా. జయదుబాషి గారి 'ఆర్థిక ఛిన్నాభిన్నము చేస్తున్న అప్పు' శీర్షి... తరువాత 'అప్పు' మూలకంగా దేశ ఆర్థిక విధమైన క్లిష్ట పరిస్థితులకు లోనవుతుం... అవగాహన అయ్యింది. మీరు క్రమము త... వేస్తున్న ఈ వ్యాసాలు సమాజంలో త... రాజకీయ చైతన్యాన్ని ... చేస్తాయి. ... రాజకీయ విజ్ఞానాన్ని అందిస్తున్న మీకు, జయదుబాషి గారికి మా కృతజ్ఞతలు. ని...యిజం లేకుండా నేకెడ్‌గా చూపుతున్న ... జయదుబాషి గార్కి నా హేట్సాఫ్

ప్రభాకర్ అడుసుమల్లి,

కోకొల్లలు

టి.యస్. ...వు (విశాఖ) గారి లేఖలు వుత్తరాల శీర్షికలో చూస్తునే వున్నాం.. లేఖల్లో (29, 4 ఏప్రిల్‌లో కూడ) నెవం నప్పుతల్లా ఎన్టీఆర్‌ను పని కట్టుకుని స్తున్నట్లుగా స్పష్టం అవుతుంది.. ఆ ధోర...యీసారి ఆంధ్రుల్ని అంధుల్ని కూడా చేసి రాశారు. ఏదో ఆయనగారు అలా రాశారు గా... చరచరా ప్రపంచంలో ప్రత్యేకించి మరీ కర్మభూమిలో.. రావుగారి "విజ్ఞానానికి" (స్థైద రాజకీయానికి) అందని విషయాలు, అపూర్వ ...టనలు కోకొల్లలు గదా!

వి. ఆర్. మూర్తి, ...

కోరిక

స్పెషల్ తెలుగు పండితులు 398 రూ.ల ని... వేతనముపై ఆలు బిడ్డలతో గ్రామము గ్రామములో చాలీ చాలని జీతములతో ... అవస్థలు పడుచున్నాము. సుమారు 2 సం... నుండీ మా సమస్యలను అటు విద్యాశాఖవారు మా నాయకులు, కురువృద్ధులు, గురువృద్ధ... అయిన పండిత పరిషత్ వారు కనీస సానుభూ... పరిశీలించక పోవుట మా దురదృష్టము. మ... సమాన జీతముపై నియమించబడిన సోదర సె...దరీ ఉపాధ్యాయులు పూర్తి జీతమును పొం...చున్న విషయము సోదర ఉపాధ్యాయ లోకమున తెలిసినదే. ఒకే వేతనముపై నియమించబ... అభ్యర్థులందరకూ ఒకే విధమయిన న్యాయ... జరిగేటట్లు చూడమని కోరుచున్నాను.

ఎమ్. నరసింహారావు, స్పె. తె. పం., యు. ... స్కూలు, శ్రీనివాసపురం, ప. గో.

వ్యక్తిగతం



చంబల్ లోయలోని బందిపోటు ముఠాలలో అతి పెద్దదానికి నాయకుడైన మల్ఖాన్ సింగ్ బందిపోట్ల రాజుగా పేరు పొందాడు. ఈయన 1976 నుంచి 1981 వరకూ తాను బందీలుగా పట్టుకున్న వారిని విడిచిపెట్టడానికి రు. 9,18,000 ల మొత్తాన్ని వసూలు చేశాడట. అతి భయంకరమైన ఈయన ముఠా ఒక్క మధ్యప్రదేశ్‌నే కాక ఉ. ప్ర., బీహార్, ఢిల్లీ, రాజస్థాన్, మదరాసు రాష్ట్రాలని కూడా గడగడ లాడించింది. మల్ఖాన్ సింగ్‌కి పాపభీతి, దైవభక్తి ఎక్కువ. తన ఆదాయంలో లక్ష రూపాయలని ఈయన దేవాలయాల కోసం ఖర్చు చేశాడు. దుర్గ భక్తుడైన ఈయన ఆ దేవతకి ఒక గుడి కూడా కట్టించాడట. మల్ఖాన్ సింగ్ స్త్రీల పట్ల ఎంతో గౌరవం ప్రదర్శించేవాడు. తన ముఠాలోని వారెవరూ మానభంగాలు చెయ్యకూడదన్న ఆంక్ష విధించాడు. ఎవరైనా స్త్రీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే తీవ్రంగా శిక్షించేవాడు. చంబల్ బందిపోటు రాణి ఫూలన్‌దేవి ఈయన ముఠాలో చేరాలన్న కోరికని వ్యక్తం చేస్తే ఆయన నిరాకరించాడు. పూర్వం రాజులు అశ్వమేధయాగం చేసినట్లే ఈయన కూడా తన బలదర్పాలకి చిహ్నంగా పెద్ద పూజ ఒకదాన్ని నిర్వహించి రెండు కోడెగిత్తల వీపుల మీద త్రిశూలాన్ని ఎర్రగా కాల్చి ముద్రలు వేసి వదిలి పెట్టాడట! 1981 తర్వాత పోలీసుల దాడులు ఎక్కువై ఈయన అనుచరులు చాలా మంది చనిపోవడం, కొందరు పోలీసులకి లొంగిపోయి సమాచారాన్ని వెల్లడించడం జరిగింది. అయినా ఎన్నోసార్లు పోలీసుల బారినించి మెరుపులా తప్పించుకు పోయేవాడు. చివరికి 1982 జూన్ 17న మల్ఖాన్ సింగ్ అప్పటి ముఖ్యమంత్రి అర్జున్ సింగ్ సమక్షంలో ప్రభుత్వానికి లొంగిపోయి తన బందిపోటు జీవితానికి స్వస్తి చెప్పాడు. □

వారఫలం

3-5-1985 శుక్రవారం మొదలు 9-5-1985 గురువారం వరకు.

★ **మేషం** : పదిమందిలో మీ ప్రతిష్ఠ హెచ్చుటకు అవకాశాలేర్పడుతాయి. వృత్తి యందు వికాసం కనిపిస్తుంది. వ్యాపారం ఉత్సాహజనకంగా సాగిపోతుంది. విరోధి వర్గం ఏదైనా ఉంటే మీకు లొంగిపోవటం గమనిస్తారు. స్త్రీలకు : రాబడి యందు తగినంత వృద్ధి కనిపించటంతో కొన్ని వ్యవహారాలు సరిచేసికొంటారు.

★ **వృషభం** : అప్రయత్నంగా ధనాదాయం చేకూరుట గమనించుట, సులభంగా ఒకానొక వ్యవహారం పరిష్కరింపబడుట గమనించగలరు. 'ఉద్యోగం హఠాత్తుగా ఊడిన వారికి, మరలా ఉద్యోగ రీత్యా ఆశలు చిగురుతాయి. స్త్రీలకు : అవసరానికి తగిన సహాయం, ధనాదాయం చేకూరుతుంది.

★ **మిథునం** : ఇదివరకు ఎంత యత్నించినా జరుగని వ్యవహారం బహు సులభంగా ఈ వారం నెరవేరటమే గాక తద్వారా మీకు ఆదాయం కూడా ఉంటుంది. ప్రజా సమూహంలో మీకు పేరు ప్రఖ్యాతులు అధికం కాగలవు. మాట పట్టింపుతో బిగుసుకొని పోయిన మిత్రుడు మరలా ఈ వారంలో కలిసికోనున్నాడు. స్త్రీలకు : పట్టినదంతా బంగారమయి, జీవితమంతా ఆనంద దాయక మవుతుంది.

★ **కర్కాటకం** : పెద్దల అనుగ్రహం, ధనవంతుల పరిచయం ఏర్పడుతుంది. ఈ రాశి జాతకులకు మున్ముందు కాలం ఉపయోగింప గలదన్నట్లు ఒకానొక సంఘటన జరుగుతుంది. లావాదేవీలలో మీదే పయి చేయిగా ఉంటుంది. ప్రభుత్వ పరంగా రావలసిన ద్రవ్యం ఉంటే ఈ వారంలో అందుకొంటారు. స్త్రీలకు : ఉద్యోగమందు వృద్ధియో, నూతనోద్యోగ ప్రాప్తికో అవకాశమున్నది.

★ **సింహం** : చాల యోగవంతంగా ఉంటుంది వారం. మీరు తలపెట్టిన సాంఘిక వ్యవహారం సానుకూలం కాగలదు. శని, ఆదివారాలు మరీ యోగదాయకం. మీరు సాధింపలేని వ్యవహారం లేదు గదా! అని ఆశ్చర్యపడుతారు. ఒకానొక విషయంలో ఉన్న భయాందోళనలు తొలగిపోతాయి. స్త్రీలకు : ఉత్తమ కాలంగా భావించాలి.

★ **కన్య** : అంతో యింతో మీ స్థితి యందు మెరుగు కనిపిస్తుంది. ఉత్తరాల మూలంగా మీకు గల కార్యభారం గుర్తుకు వస్తుంది. రాజకీయంగా మీరేదో మేలు పొందనున్నారు. ధనసంబంధమైన తగాదాలుంటే పరిష్కరింపబడగలవు. స్త్రీలకు : శ్రమించాలి గాని వారం రోజులు మంచి రోజులే.

★ **తుల** : ఇంతవరకు యోగ్యతగలిగి ఉద్యోగం చిక్కకపోతే వారాంతం యోగదాయకం. ధన రాబడిలో యిదివరకటి యిబ్బంది తొలగనున్నది. రాజకీయంగా మేలు జరుగనున్నది. స్త్రీలకు : అధిక విద్యా యోగ్యత కొరకో, ధనార్జనకో, కొందరు దూరప్రాంతాలు చేరుకోనున్నారు.

★ **వృశ్చికం** : ఒడిదుడుకులు లేకుండా ఉద్యోగం కాని వ్యాపారం గాని సాగిపోతుంది. సుఖసంతోషాలకు ఎట్టి లోటు రాదని గ్రహించండి. ఇతరుల చేత చిక్కిన డబ్బు కూడా ఈ వారంలో అందుతుంది. బాగా వ్యాపారం సాగిపోవాలని మీరు గావించే కృషి సఫలమవుతుంది. స్త్రీలకు : వృత్తి యందు, సంపాదన యందు ప్రగతిని సూచించే వారమే.

★ **ధనుస్సు** : ఇతరులకు సహాయపడినారనే పేరు తెచ్చికొంటారు. సాంఘికంగా శ్రమించుటకు అలవాటు పడుతారు. గృహ సంబంధమైన చిక్కులుంటే నివృత్తి అగుట గమనింపగల్గరు. వ్యాపారంలో సాటివారి పోటీని ఎదుర్కొన గలుగుతారు. స్త్రీలకు : కళాసాహితీ మార్గాలలో సముచితమైన అవకాశాలేర్పడనున్నవి.

★ **మకరం** : గ్రహించండి, మేలైన రోజులు. 'బుధ గురువారాలు' లాభదాయకాలని గ్రహింపనున్నారు. లలితకళ లందు ప్రావీణ్యం గలవారు భాసింప నున్నారు. మీ ఆటపాట బహుధా ప్రశంసింపబడుతుంది. వృత్తియందు వికాసం చేకూరుతుంది. స్త్రీలకు : బంధు ప్రీతికి, నూతనోద్యోగావకాశాలకు అనుకూల వారం.

★ **కుంభం** : చాల వారాలు[illegible] వత్తిడితో బాగా బాధపడి ఉంటారు, ఉపకృతి ఒనర్చుటే గాని మేలు పొందుట లేదని బాధపడుతారు. పరుల బాధ్యత నెత్తిపై పెట్టుకొని బాధపడుతారు. సమయానికి డబ్బు అందకపోవటంతో చికాకు పడుతారు. స్త్రీలకు : వృత్తి యందో, ఉద్యోగమందో కొందరకు మార్పు రావచ్చు, ఇల్లు మారవచ్చు.

★ **మీనం** : ఆశించిన ద్రవ్యం అంది అప్పులు తీరి, యితరులకు ఉపకారం చేయగలిగినామని సంతోష పడుతారు. ఆరోగ్యమందు అభివృద్ధి చేకూరటంతో పొంగిపోతారు. చాలమంది అత్యావసర వస్తువులో, వాహనమో సంపాదించు కొంటారు. స్త్రీలకు : కుటుంబానందం, ముఖ్యులను కలిసికొనుట, ప్రయాణ మూలకంగా ఆనందం పొందగలుగుట గమనింపగలుగుతారు.

— విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి.

కావాలని అనుకుంటున్నాడాయన. భింద్రన్ వాలెకీ ఇందిరా గాధీకీ మధ్య కాదు, ఖొమేనీకీ సద్దామ్ హుస్సెయిన్‌కీ మధ్య అసలు ప్రధానమంత్రులే నోబెల్ బహుమానం కోసం ఎందుకు పాకులాడాలి? మీ చుట్టూ ఉన్న టెలిఫోన్‌ల సహాయంతో కొంతలో కొంత మీరు కూడా శాంతి కోసం ప్రచారం చెయ్యవచ్చు!

"హలో, హలో! ఎవరూ. ఆయాతుల్లాయేనా? ఆయాతుల్లా, గయాతుల్లా, దీంట్లో పెద్ద తేడా ఏముంది? మాకిక్కడ ఆయారామ్‌లూ గయారామ్‌లూ ఉన్నారు. చూడండి! మీరు చేస్తున్న ఈ యుద్ధం మంచిదికాదు. నేను చెప్తాను వినండి. యుద్ధాల గురించి నాకేం తెలుసా? నవ్వొద్దు. ప్రపంచంలో అతి పెద్ద యుద్ధం ఇక్కడే, నా రాష్ట్రంలోనే జరిగింది. కాదు, కాదు, గత శతాబ్దంలో కాదు, అయిదు వేల సంవత్సరాల కిందట జరిగింది. మీరప్పుడు పుట్టలేదా? అవును మీరు అప్పుడు పుట్టి ఉండరు. నేను కూడా పుట్టలేదు. కురుక్షేత్రంలో రెండు వారాల పాటు గొప్ప యుద్ధం జరిగింది. అది చాలా భయంకరమైన యుద్ధం అని మాత్రం నేను మీకు చెప్పగలను సద్దామ్‌తో మీ రెందుకు యుద్ధం చేస్తున్నారు? అది నాకు అనవసరమా? అయితే కావచ్చు. కానీ నాకు అవసరమే మాది తటస్థ విధానం కాదు, కాదు!మాకు సరళ రేఖ గీయడం రాదని కాదు దానికి అర్థం. మా ఇందిర తటస్థ దేశాల సమావేశానికి అధినేత. మనం ఒకళ్లతో ఒకళ్లం పోట్లాడుకోడం ఆమెకి ఇష్టం లేదు. పాకిస్తాన్‌తో మేము ఎందుకు పోట్లాడుతున్నామా? అది వేరే కథ. దయచేసి సంభాషణ మధ్యలో అడ్డురాకండి. మీరు మాట తప్పారు. సద్దామ్ కూడా మాట తప్పారు. గత కొన్ని నెలలుగా మీరు మా మేనల్లుడి బిల్లులని చెల్లించలేదు. కానీ మీకు మిసయిల్స్ కొనడానికి డబ్బు కావాలా? ఇక్కడ కురుక్షేత్రంలో కూడా అప్పుడు వాళ్ళు మిసయిల్స్ ప్రయోగించారు. కానీ దానివల్ల వాళ్లకి ఒరిగిందేమిటి? ప్రేమించడం నేర్చుకోండి. యుద్ధం వద్దు కుష్వంత్‌సింగ్‌లా మాట్లాడు తున్నానా? ఏం చెయ్యడానికైనా ఆయన బాగా ముసలివాడు."

ఆ టెలిఫోన్ బిల్లుల విషయంలో భజన్‌లాల్ సంజాయిషీ చెప్పుకోవాల్సి వచ్చిందని విన్నాను. కానీ ఆయనని ఫోన్ చెయ్యకుండా ఆపడం అన్నది అంత తేలికైన పనికాదు. పాపం ఆయన టెలిఫోన్‌లనే పట్టుకుని వేలాడుతుంటారు.

"హలో, హలో, మాట్లాడేది అమెరికా అధ్యక్షుడు రీగనేనా? ఏమిటి నక్షత్ర యుద్ధాల గురించి వింటున్నాను? తెలుసు, నాకు తెలుసు, మీరు కూడా ఒకప్పుడు సినిమా తారే అని... ఆపరేటర్, మేము మాట్లాడుతుంటే మధ్యలో డిస్‌కనెక్ట్ అయిపోయింది..." □

* శిల్పాలలో హస్తముద్రలు
శ్రీమతి ఆర్. వసంత

* కీసర గుట్ట శివాలయములు
డా. ఇంగువ కార్తికేయశర్మ

* మల్లవరపు కవితా మధు కింకిణి
శ్రీ శివలెంక ప్రకాశరావు

* హృదయమా సాగిపొమ్మా
శ్రీ ఇచ్చాపురపు రామచంద్రం

ఇవి మే భారతిలో కొన్ని ఆకర్షణలు!

ఈ సంచికలో ఆరు కథలూ, సీరియల్‌లూ ఉన్నాయి!

అట్ట మీది బొమ్మలు ఒక ప్రత్యేక ఆకర్షణ!

కవిత్వం సంగతి సరే సరి!

కలగూర గంప రచనలూ, గ్రంథ సమీక్షలూ మామూలే!


నేడే మీ కాపీ రిజర్వు చేసుకోండి!

భారతి

ఆరు దశాబ్దాల పయిగా సాహిత్యసేవ!

సాయంత్రం అయిదు గంటల సమయం!

కొత్త సీరియల్ ప్రారంభం!



మన్‌హాటన్‌లోని ఒక పెద్ద బిల్డింగ్‌నుండి రివాల్వింగ్ డోర్ ద్వారా బైటపడిన భార్గవ్ తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాడు.

అమ్మయ్య, మరొక్క రోజు గడిచింది!

ప్రతిరోజూ ఆ సమయంలో అప్రయత్నంగానే ఆ మాట అనుకుంటాడు భార్గవ్. ఇక రేపుదయం ఎనిమిది గంటల వరకూ టైం తన స్వంతమే అనే విషయం మనస్సుకెంతో హాయిని కలిగిస్తుంది.


ఉదయం ఎనిమిది గంటలనుండీ సాయంత్రం అయిదువరకూ ఒళ్ళూ, మెదడూ దాచుకోకుండా పనిచేసినా ఇంకా మంచి రిజల్ట్స్ రాలేదని ఇన్‌డైరెక్ట్‌గా అభిప్రాయాలు వెలిబుచ్చే బాస్ అన్నా, ఎల్లవేళలా చిరునవ్వుతో వున్నట్టుండే ఆ పెదవుల నుండి వచ్చేవి తిట్లో, పొగడ్తలో అంతుబట్టని అతని మాటలన్నా చిరెత్తుకొస్తుంది భార్గవ్‌కి ఈ అమెరికన్లందరూ ఇంతే! మెత్తని చెప్పుతో కొట్టినట్లు మాట్లాడుతారు ఏదీ సూటిగా చెప్పరు కోపమొచ్చినప్పుడు తిడితే, మనవల్ల ఏదో లోపముందనే విషయం మనకి తెలిస్తే, మళ్ళీ అది జరక్కుండా జాగ్రత్త పడవచ్చు కాని అదేం చెయ్యరు సరికదా నవ్వుతూనే తర్వాతి రోజు 'పింక్‌స్లిప్' చేతిలో పెడతారు. అంటే, ఇకనుండీ నీ వుద్యోగానికి వుద్వాసన అని అర్థం అన్నమాట!

భార్గవ్ పనిచేసేలాంటి చిన్న ప్రైవేట్ కంపెనీలలో ఇది సర్వసామాన్యంగా జరిగే విషయం. తుమ్మితే వూడే ముక్కులాంటి వుద్యోగాలివి. వుద్యోగం దొరకటం కంటే దాన్ని నిలబెట్టుకోవటం ఘనమైన విషయం ఇక్కడ. అందుకే ఒళ్ళు దగ్గర పెట్టుకుని పని చెయ్యాలి. అందులోనూ ఇమ్మిగ్రెంట్స్‌కి ప్రెషర్ మరీ ఎక్కువ! స్థానికులతో సమానంగా, వీలైతే ఇంకా ఎక్కువగా పని చెయ్యగలమనే విషయం ఋజువు చెయ్యటానికి మరికాస్త శ్రమపడవలసి వస్తుంది. ఏ క్షణంలో ఏం మూడుతుందో అనే టెన్షన్ ఎక్కువగా వుంటుంది. చూసీ చూడనట్లు కాజువల్‌గా ప్రవర్తించే బాస్ అహర్నిశలూ కనుకొలుకుల్లోనుండి గమనిస్తూనే వుంటాడనే విషయం మరింత నర్వస్‌గా చేస్తుంది.

మొదట్లో ఆఫీస్‌కి వెళ్ళటమన్నా, పని చెయ్యటమన్నా చాలా వుత్సాహంగా వుండేది భార్గవ్‌కి. చదువవ్వగానే చెప్పుకోదగ్గ ప్రయత్నం లేకుండానే వుద్యోగం దొరకటం అతనికి ఈ దేశమంటేనే ఎనలేని గౌరవం ఏర్పడింది. బాస్ అంటే దేవుడిలా వుండేవాడు. పరిమిత వేళలంటూ లేకుండా కష్టపడి పనిచేసి కంపెనీకి నువ్వొక పెద్ద 'ఎసెట్'వని బాస్‌తో పొగిడించుకున్నాడు కూడా! తక్కువ టైంలో నే పైకివచ్చి కంపెనీలో మంచి స్థానాన్ని పొందగలిగాడు.

అంతే! అతను ప్రయాణం చేసే ఎలివేటర్ సగంలో ఠక్కున ఆగిపోయినట్లయింది. అతను ఎంత కష్టపడినా, ఎంత పనిచేసినా ఆ అంతస్తులోనే దిగిపోవల్సి వచ్చింది ఇక నీ అంతస్తు ఇదే అని అధికారులు చెప్పక చెప్పారు


భార్గవ్‌కి అర్థమైంది. తను ఆఫ్టరాల్ ఇమ్మిగ్రెంట్! అర్హతలున్నా పైకి చేరుకోవటాన్ని వీళ్ళు సహించరు వాళ్ళ క్రింద పనిచేసి లాభాలు తెచ్చి పెట్టినంత



వరకూ ఎన్ని ఇంక్రిమెంట్లు ఇవ్వటానికైనా వెనుదీయరు. అదే ఒక మెట్టు ఎక్కువ పైకి వెళితే......

అందుకే భార్గవ్ తన తెలివితేటలు, టైం ఇక వేస్ట్ చెయ్యదలుచుకోలేదు. తను వాళ్ళకు బాకీవున్న ఆ ఎనిమిది గంటలు మాత్రం పనిచేస్తాడు. ఆ తర్వాత టైం అతని స్వంతమే!–

బైట చీకటిగావున్నా, దేదీప్యమానంగా వెలుగుతున్న లైట్లు చీకటిని మటుమాయం చేస్తున్నాయి. రెండు రోజుల క్రితం పడిన స్నో గడ్డకట్టి బిల్డింగ్స్ మీద నుంచి, లైటు స్తంభాల నుండి తీగలుగా వ్రేళ్ళాడుతూ లైట్ల వెలుగులో క్రిస్టల్ కడ్డీలలాగా మెరుస్తోంది! వీధి కిరువైపులా పార్క్ చెయ్యబడిన కార్లు, మంచుతో కప్పబడి పెద్ద సైజు బ్రెడ్‌లోఫ్స్ లాగా కనబడుతున్నాయి. లైట్ల కాంతిలో మరింత ప్రకాశితమైన స్నో ఆ ప్రదేశమంతా తెల్లని వెలుగులు విరజిమ్ముతోంది.



మల్లిక

క్రిస్మస్ వెళ్ళిపోయి నాలుగైదు రోజులైనా, ఇంకా అలంకారాలు తీసి వెయ్యక పోవటంతో వీధులన్నీ పెళ్ళి పందిళ్ళలా కళకళలాడు తున్నాయి. చాలా మందికి ఆఫీసు వదిలే వేళవటం వల్ల వీధులు జనంతో క్రిక్కిరిసి వున్నాయి ఇళ్ళకు చేరాలనే తొందరలో వున్నవాళ్ళు, తాపీగా కబుర్లు చెప్పుకుంటూ నడిచేవాళ్ళు, బస్సులు, ట్రెయిన్లు తప్పిపోతాయేమో అన్న ఆదుర్దాతో చకచకా అడుగులు వేసేవాళ్ళు – చలివల్ల ఆపాదమస్తకం దుస్తులు ధరించటంతో ఆడో, మగో తెలియకుండా ఒకే బీచ్‌లోని ఇసుక రేణువుల్లా కనబడుతున్నారు.

అంత చలిలోను, మంచులోనూ వీధుల్లో రకరకాల వస్తువులు అమ్ముకునేవాళ్ళు జనాన్ని ఆకర్షించటానికి కేకలు పెడుతూనే వున్నారు.

ట్రాఫిక్ సైన్లు లెక్క చెయ్యకుండా దూసుకుపోయే కార్లు, వాక్ సైన్లు వచ్చేవరకూ ఆగకుండా ఆ పోయే కార్ల మధ్య నుండే దారి చూసుకుని అవతలి ప్రక్కకు వెళ్ళే కాలినడక ప్రయాణీకులు– ఆ గందరగోళమంతా ఇది అమెరికాలో న్యూయార్కు మహానగరం తప్ప ఇంకొకటి కాదు అని చెప్పక చెబుతూంది. లేకపోతే అమెరికా రోడ్లమీద ఇంతమంది జనం, ఇంత చెత్తా చెదారం వుంటుందని అంతకుముందు ఆ దేశంలో అడుగు పెట్టని వాడెవడైనా వూహిస్తాడా? రోడ్లమీద కార్లుతప్ప జనం వుండరని, ఇంటిలో పలేకాక బైటా ఎంతో పరిశుభ్రంగా వుంటుందనీ కదా అనుకుంటాడు?

భార్గవ్ సరిగ్గా అలాగే అనుకున్నాడు. కానీ అతని వూహలు తల్లక్రిందులైన నాడు కొంత నిరుత్సాహపడ్డా లోపల్లోపల సంతోషించాడు కూడా! పరిచితమైన పరిసరాల్లో అతని బెరుకుతనం పటాపంచలై హోమ్‌లీగా ఫీలయ్యాడు. ఇక్కడున్న జనమంతా చాలా వరకు దేశాంతరాలు పట్టుకు వచ్చిన వారే. ఒక తోటలోని రకరకాల పువ్వుల్లా, ప్రపంచంలోని వివిధ దేశాల వారినీ ఇక్కడ చూడొచ్చు! ఎవరి భాష వారిది. ఎవరి గొడవ వారిది. ఎవరి సంస్కృతి వారిది. ప్రక్కవాడెలా జీవిస్తున్నదీ ఇంకొకడి కనవసరం. ఎదురుగుండా మర్డర్ జరుగుతున్నా చూసీ చూడనట్లు పోతారు ఎవరికి వారు–

జనాన్ని దాటుకుని భార్గవ్ రెండు వీధులవతల వున్న 'సబ్ వే' స్టేషన్‌లో అడుగుపెట్టే సరికి ఇంకా అతను ఎక్కవలసిన రైలు రాలేదు జేబుల్లోంచి చేతులు తీసి తాపీగా అడుగులు వేస్తూ చుట్టూ చూశాడు రోడ్లలాగానే ఆ స్టేషన్ కూడా జనంతో కిటకిట లాడుతోంది. నేలంతా చెత్తా చెదారంతో నిండివుంది అప్పుడే ఏదో రైలు వచ్చి వెళ్ళటంతో కొంత జనం తగ్గారు. లేకపోతే ఇంకా ఎక్కువ వుండ వలసింది.

భార్గవ్ చోటు చేసుకుని ఒక స్థంబానికానుకుని నిలబడ్డాడు. అతనికి కొంతదూరంలో ట్రాష్‌కాన్ దగ్గర ఒక మనిషి నిలబడి అందులోని ట్రాష్ అంతా కెలికి ఏవేవో ఏరుకుని గుడ్డసంచీలో వేసుకుంటున్నాడు. భార్గవ్ అతని వంకే దీక్షగా చూశాడు. బ్లాక్ అమెరికన్! మాసిన గడ్డం మాసిన బట్టలు. చిరిగి పోయి మురికి కొడుతున్న కోటు. కాళ్ళకు రంగులు వెలిసిపోయి కుట్లూడిపోయిన స్నీకర్స్. గూనిగా నిలబడ్డం వల్ల పొడుగాటి మనిషైనా చాలా పొట్టిగా కనబడుతున్నాడు. లోతుకుపోయి ఏదో లోకంలోకి చూస్తున్నట్లున్నాయి అతని కళ్ళు. కాస్త లోకజ్ఞానం వున్న ఎవరికైనా ఆ మనిషి తీరుచూస్తే 'జంకీ' (డ్రగ్స్‌కి అలవాటు పడిన మనిషి) అని తెలుస్తుంది

ప్రపంచంలోకెల్లా అత్యంత ధనికదేశమైన అమెరికాలో కూడా చెత్త కుండీలలో ఏరుకునే వాళ్ళున్నారంటే మొదట్లో చాలా ఆశ్చర్యంగా వుండేది భార్గవ్‌కి పరిస్థితులు అవగాహన చేసుకున్న తర్వాత అతని కర్థమైనదేమంటే, అట్లాంటి వాళ్ళు చాలామంది బ్రతుకుతెరువు లేక అలా చెయ్యటంలేదనీ, మత్తుమందులకు అలవాటు పడటం వల్ల జీవితానందాన్ని, ఇంటినీ దూరం చేసుకుని అలా బికారుల్లా వీధిన పడ్డారనీను.

క్రొత్తలో, ఒకసారి భార్గవ్ రోడ్డు మీద వెళుతుంటే దరిద్ర నారాయణుడులా వున్న ఒకతను వెంటబడి చెయ్యిజాపాడు భార్గవ్‌కి అతనెందుకు చెయ్యి జాపుతున్నాడో చాలాసేపు అర్థంగాలేదు. ఎందుకంటే, ఇండియా ఒదిలినాక మళ్ళీ అడుక్కునేవాళ్ళను చూస్తాడని అతను కలలో కూడా అనుకోలేదు!

భార్గవ్ చూపులకు జవాబుగా అతను తన గోడు వెళ్ళబోసుకున్నాడు. నాలుగు రోజుల నుండీ తిండిలేదనీ, ఆకలివల్ల శోష వచ్చేట్లుందనీ, దయచేసి ఎంతో కొంత డబ్బిస్తే ఆపూటకి తిండి దొరుకుతుందనీ, మళ్ళీ నాలుగైదు రోజుల వరకూ పస్తులున్నా ఫరవాలేదనీ దీనంగా చెప్పాడు. ఈ దేశంలో ఇట్లాంటి పరిస్థితి ఎదురవుతుందని వూహించని భార్గవ్ కాస్త తికమక పడినా వెంటనే అవతలి వ్యక్తి పరిస్థితికి జాలిపడి జేబులోని వాలెట్ బైటికి తీశాడు. డబ్బిచ్చేముందు కొంత ఆలోచించవల్సి వచ్చింది ఎంతివ్వాలీ అనేదానిమీద అతనేదీ నిర్ధారించుకో లేక పోయాడు. ఇది హైక్లాస్ దేశం! ఈ దేశంలో అడుక్కునే వాళ్ళు కూడా హైక్లాసుగానే వుంటారేమో! ఏ పావు డాలరో, అర్ధ డాలరో ఇస్తే అది తీసి తన మొహానే కొడితే?

భార్గవ్ తెలివితేటలుపయోగించాడు. వేగంగా ఆలోచించాడు. డబ్బిస్తే ఆ పూటకి తిండికి గడుస్తుందన్నాడతను. అంటే ఆ పూట తిండికి సరిపడా ఇవ్వమనా? ఏదైతే అదే అవుతుందని ఒక డాలర్ బిల్ తీసి అతనికివ్వబోయాడు.


ఆ మనిషి చెయ్యి చాచలేదు.

"అదేమిటి సర్! ఒక్క డాలర్ ఏం సరిపోతుంది? హోటల్ బిల్ ఎంతవుతుందో మీకు తెలియనిదేముంది?" పక్కా వ్యాపారస్తునిలా ముఖం పెట్టి అన్నాడు. అసలు భార్గవ్ వాలకం చూడగానే ఆ వూరికి క్రొత్తవాడనీ, పైగా విదేశీయుడనీ ముందే కనిపెట్టాడతను. లేకపోతే కొంపలంటుకుపోతున్నా పట్టనట్లు పోయే

సన్‌రైజ్ నుంచి ఆశ్చర్యకరమైన ఉగాది కానుక!

రు.3/- తగ్గింపు

ప్రతి సన్‌రైజ్ 200 గ్రా. రీఫిల్ ప్యాక్‌పైన



సన్‌రైజ్, మీకు ఒక ప్రత్యేకమైన సదుపాయం కల్పించడంతో ఉగాది ప్రారంభిస్తోంది.

మీకు ఎంతో ఇష్టమైన సన్‌రైజ్ కాఫీ ప్రతి 200 గ్రా. రీఫిల్ ప్యాక్‌పైన రు. 3 ఆదా చేయండి.

సన్‌రైజ్, రోజులో ఏ సమయంలోనైనా సరే, ఉదయమే త్రాగే ఆ మొదటికప్పు కాఫీ తాజాదనాన్ని సువాసనని తిరిగి పొందడానికి ఉత్తమ మార్గం.

త్వరపడండి!
ఈ సదుపాయం స్టాకులు ఉన్నంతవరకే


Nestlé

సన్‌రైజ్

ఇన్‌స్టెంట్ కాఫీ-చికోరి బ్లెండ్

అమ్మ ఇచ్చే ఆ మొదటి కప్పు కాఫీ తాజాదనం, సువాసనలతో

FSL-8663 T



గాయం ఎంత చిన్నదైనా దానిపైన మట్టి పడచ్చు
దాంతో ఆ గాయంపైన సూక్ష్మజీవులు చేరచ్చు, బాధ ఎక్కువ కావచ్చు.

వెంటనే బ్యాండ్-ఎయిడ్ వెయ్యండి



బ్యాండ్-ఎయిడ్ మరింతగా కాపాడేది, మరింత త్వరగా మాన్పేది.

Johnson & Johnson

BAND-AID and JOHNSON & JOHNSON are trademarks of JOHNSON & JOHNSON USA

OBM/4670 TEL

మల్లిక

ఈ వూళ్ళో, తెలియని మనిషి దగ్గరకొచ్చి మాట్లాడటమంటే కొంప మునగటమే అని ప్రఖ్యాతి గాంచిన ఈ వూళ్ళో ఈ మాత్రం ఆగి తన గోడు విన్నాడంటే తన రొట్టె విరిగి నేతిలో పడిందన్నమాటే!

ప్రస్తుతానికి అతన్ని ఒదిలించుకోవటమే ముఖ్యంగా భావించిన భార్గవ్ ఐదు డాలర్ల బిల్ తీసి అతని చేతిలో పెట్టి గబగబా వెళ్ళిపోయాడు, అక్కడే వుంటే అదీ చాలదంటాడేమోనన్న భయంతో.

చేతిలోని బిల్ తీసి ముద్దు పెట్టుకుని ఈల వేసుకుంటూ వెళ్ళిపోయాడా మనిషి.

మొత్తానికి తన మొహమాటత్వం మీద ఒక ఆటాడి కావలసింది గుంజుకుపోయాడు వెధవ అనుకున్నాడు భార్గవ్. వెళ్తూ వెళ్తూ తన పిచ్చితనం కాకపోతే తనకు తోచింది ఇవ్వటమో లేదా పొమ్మనటమో చెయ్యకుండా తనేదో వాడికి అప్పున్నట్టు అడిగినంతా ఇవ్వటమేమిటి? తన మీద తనకే కోపమొచ్చింది భార్గవ్‌కి.

వీళ్ళు ఆ డబ్బుని ఏ 'మేరువానా' మీదో, 'కోకైన్' మీదో తగలేస్తారని తర్వాత తెలుసుకుని ఇంకా చికాకుపడ్డాడు.

పరిచయం లేనివాళ్ళు ఇంటికొచ్చి తలుపు కొడితే తియ్యగూడదనీ, రోడ్డు మీద ఎదురుపడి పలకరిస్తే పలకగూడదనే న్యూయార్కు సిటీ ప్రాథమిక సూత్రాన్ని ఒక ఫ్రెండ్ దగ్గర నేర్చుకున్నాక ఇట్లాంటి సంఘటనలేవీ మరి ఎదురవ్వలేదతనికి.

అంతలో దడదడలాడుతూ 7వ నంబర్ ట్రెయిన్ ఫ్లాట్‌ఫారమ్ మీద ఆగటంతో ఆలోచనల్లో మునిగిపోయిన భార్గవ్ వులిక్కిపడి గబగబా ట్రెయిన్ వైపు అడుగులు వేశాడు.

ప్రయాణీకులంతా ఎక్కి ఎక్కడంతోనే ఎలక్ట్రానిక్ డోర్స్ మూసుకుపోవటం, ట్రెయిన్ కదలటం క్షణాల మీద జరిగిపోయింది. కదిలే సందు కూడా లేకుండా కంపార్ట్‌మెంట్ కిటకిటలాడుతోంది. పైన కడ్డీకి వ్రేళ్ళాడే హేండిల్ పట్టుకుని నిలబడ్డాడు భార్గవ్. ఈ ట్రెయిన్‌లో అతని ప్రయాణం మూడు స్టేషన్ల దూరమే కాబట్టి పెద్ద ఇబ్బంది లేదు.

గ్రాండ్ సెంట్రల్ స్టేషన్‌లో దిగి అప్పుడే కదలటానికి సిద్ధంగా వున్న 5వ నంబర్ ట్రెయిన్ ఎక్కాడు. మొదట్లో నిలబడాల్సి వచ్చినా రెండు స్టేషన్ల తర్వాత అతనికి కూర్చోడానికి చోటు దొరికింది ఇంకా అరగంట ప్రయాణముంది. సీట్లో వెనక్కివాలి నిశ్చింతగా కూర్చున్నాడు. వుదయం నుండీ పడిన ప్రయాసంతా ఆ అరగంటా ట్రెయిన్‌లో బైటికి చూస్తూ కూర్చుంటే తీరిపోయినట్టే వుంటుందతనికి.

రానురాను ఎక్కే జనం కంటే దిగే జనం ఎక్కువవ్వటంతో నుంచున్న వాళ్ళెవరూ లేరు. భార్గవ్ అలవాటుగా ట్రెయినంతా కలియజూశాడు. కొంతమంది నెమ్మదిగా కునుకు తీస్తున్నారు కొంతమంది పేపర్ చదువుతూ కూర్చున్నారు. కంపార్ట్‌మెంట్‌లో రెండు వైపులా గోడల మీద నియాన్‌లైట్లతో వెలుగుతున్న రకరకాల ఎడ్వర్‌టైజ్‌మెంట్లు మెరుస్తూ కనిపిస్తున్నాయి వాటి క్రింద ఎవరో అల్లరివాళ్ళు వ్రాసిన అసభ్యకరమైన మాటలు, స్ప్రేపెయింట్‌తో వేసిన బొమ్మలూ వున్నాయి నేల మీదంతా కాగితాల ముక్కలు, క్యాండీ రాపర్సు పడి వున్నాయి.

న్యూయార్క్ సిటీ ఎంత మురిగ్గా వున్నా, ఎన్ని దౌర్జన్యాలకు, అక్రమాలకు ఆలవాలమైనా అక్కడ నివసించటంలో సౌకర్యం. సుఖం కూడా వుంది. కారుతో పని లేకుండా సిటీలో ఏమూల నుండి ఏ మూలకి వెళ్ళాలన్నా సబ్‌వేలు, బస్‌లూ వుంటాయి. ఏ వస్తువు కావాలన్నా దొరుకుతుంది. వినోదాలకు, కాలక్షేపాలకు అంతే లేదు. ఇక భద్రత విషయంలో కొన్ని విషయాలు తెలుసుకుని ఎవరి జాగ్రత్తలో వాళ్ళుంటే భయం వుండదు.

భార్గవ్‌కి న్యూయార్క్ జీవితం చాలా ఇష్టం. అతను రావటమే న్యూయార్కు

వచ్చాడు. చదువు, వుద్యోగం కూడా ఇక్కడే, అప్పుడప్పుడూ వూళ్ళను, స్నేహితులను చూడ్డానికి వేరే చోట్లకు వెళ్ళటం తప్ప అతని నివాసం పదిహేనేళ్ళ నుండీ ఇక్కడే. మల్లికతో పరిచయం, ఆమెతో వివాహం కూడా ఇక్కడే జరిగింది. అందుకే ఈ వూరంటే అతనికి అపురూపం!

భార్గవ్‌కి ఆ రోజులు గుర్తు వచ్చాయి. మల్లికతో పరిచయం విచిత్రంగా జరిగింది – భార్గవ్ కొలంబియా యూనివర్సిటీలో పి. హెచ్. డి. ఆఖరి సంవత్సరంలో వున్నప్పుడు అవకాశం వున్నప్పుడల్లా కారు డ్రైవింగ్ నేర్చుకొనేవాడు, ఒక డ్రైవింగ్ స్కూల్లో. డ్రైవింగ్ నేర్పే అతను మెక్సికన్. పేరు రొమేరో! చాలా స్నేహపూర్వకంగా వుండేవాడు. డ్రైవింగ్ నేర్పేంత సేపూ ఏదో ఒకటి మాట్లాడుతూనే వుండేవాడు.

ఒక రోజు మాటల్లో నువ్వు ఇండియన్‌వి కదా అని అడిగాడు రొమేరో. అవునన్నాడు భార్గవ్. పెళ్ళయిందా అనడిగితే లేదన్నాడు

"ఒక ఇండియన్ అమ్మాయికి మొన్ననే డ్రైవింగ్ లెసన్ ఇచ్చాను. చాలా ప్రెట్టీ అండ్ స్మార్ట్ లేడీ! ఆమె అడ్రస్, టెలిఫోన్ నంబర్ నా దగ్గరున్నాయి ఇవ్వమంటావా?" వుత్సాహంగా అడిగాడతను.

"అహ వద్దు. ఇట్లాంటివి మా దేశపు ఆడవాళ్ళు ఇష్టపడరు" అన్నాడు భార్గవ్.

"కమాన్ మాన్! అయిన వాళ్ళందర్నీ విడిచి వచ్చి ఈ దేశంలో ఒంటరిగా బ్రతుకుతున్నావు. ఆవిడా ఒంటరిదే. పరిచయం చేసుకుంటే తప్పేముంది? నేనూ ఈ దేశం కడుపు చేత్తో పట్టుకుని వచ్చినవాణ్ణే. క్రొత్తలో నా అనే వాళ్ళు లేక ఎన్ని అవస్థలు పడ్డానో ఆ దేవుడికే తెలుసు. అంత మొహమాట పడితే ఈ దేశంలో నెగ్గుకు రావటం కష్టం. ఈ విషయంలోనే కాదు ఇంకే విషయంలోనైనా సరే చొరవగా ముందుకు దూసుకు పోకపోతే బ్రతకలేం!" అంటూ భార్గవ్ చేతిలో ఆమె అడ్రస్, టెలిఫోన్ నెంబర్ వున్న కాగితం పెట్టాడు.

పేరు ––మల్లిక.

చిరునామా – కొలంబియా యూనివర్సిటీ డార్మిటొరీ.

యూనివర్సిటీ స్టూడెంటైనా అయ్యుండాలి లేదా వుద్యోగస్తురాలైనా అయ్యుండాలి అనుకున్నాడు భార్గవ్ ఆ కాగితం వంక చూస్తూ.

ఆ తరువాత పరీక్షల గొడవల్లో పడి ఆ సంగతే మర్చిపోయాడు. శెలవల్లో ఒక రోజు ఆ విషయం గుర్తొచ్చి వెదగ్గా, అతను పెట్టిన చోటే కోటు జేబులో నలిగిపోయి వుంది ఆ కాగితం.

చాలా సేపు ఆ కాగితం వంకనే చూస్తూ కూర్చున్నాడు. అరగంట తర్వాత పిలవటానికే నిశ్చయించుకుని టెలిఫోన్ తీశాడు.

ఫోన్‌లో అవతల ఎవరో హలో అన్నారు. వుచ్చారణను బట్టి అమెరికన్ అని తెలుస్తూనే వుంది. సాధారణంగా డార్మిటొరీలలో ప్రతి రూమ్‌లోనూ ఫోన్ వుండదు. ఎవరైనా కావాలని స్వంతంగా పెట్టించుకుంటే తప్ప. ప్రతి అంతస్తులోనూ కారిడార్‌లో కామన్ ఫోన్ ఒకటి మాత్రం వుంటుంది. అంతకు ముందు కొంత కాలం డార్మిటొరీలో వున్న భార్గవ్‌కి ఆ విషయం తెలుసు.

భార్గవ్ మల్లిక పేరు, రూం నంబరు చెప్పగానే అవతలి అమ్మాయి వెంటనే అంది. "సారీ! మల్లిక డార్మిటొరీలో నుండి వెళ్ళిపోయి రెండు వారాల పైనే అయ్యింది."

"ఓ! అలాగా?" అని ఫోన్ పెట్టెయ్యబోయి ఏదో ఆలోచన వచ్చి అడిగాడు "ఎక్కడికెళ్ళిందో చెప్పగలరా? ఐ మీన్, ఆమె క్రొత్త అడ్రస్?"

తెలియదంది ఆమె. థాంక్స్ చెప్పి ఫోన్ పెట్టేశాడు చాలా నిరాశగా అనిపించింది భార్గవ్‌కి. రొమేరో అడ్రసిచ్చినప్పుడు మర్యాదకు పుచ్చుకున్నాడు గాని పెద్ద ఆసక్తితో కాదు. తర్వాత గూడా ఇంటరెస్ట్‌గా అనిపించలేదు ఇప్పుడామె ఎక్కడుందో, ఏమయ్యిందో తెలియకపోయేసరికి అతనిలో కుతూహలం చెలరేగింది.

కాస్సేపు ఆలోచించి డ్రైవింగ్ స్కూల్‌కి ఫోన్ చేశాడు. రొమేరో చెప్పింది విని భార్గవ్ ఇంకా నిరాశపడ్డాడు. ఆ తర్వాత డ్రైవింగ్ లెసన్స్ తీసుకోలేదని, ప్రస్తుత అడ్రస్ తెలియదని చెప్పాడు రొమేరో.

భార్గవ్‌కి ఎంతో అసంతృప్తిగా వున్నా చేసేది లేక వూరుకున్నాడు ః అమె ఈ యూనివర్సిటీలోనే వున్నా ఇంత పెద్ద కాంపస్‌లో, ఇంతమంది జన ఆమెను కనుక్కోవటం కష్టమే! పోనీ ఏ డిపార్టుమెంటో తెలిస్తే కొంత నం భార్గవ్‌కి అదీ తెలియదు.


థీసిస్ వ్రాయటం, సబ్‌మిట్ చెయ్యటం – ఆ గొడవల్లో పడి మ విషయం అతని మనస్సులో మరుగున పడిపోయింది

దాదాపు సంవత్సరం తర్వాత అదే యూనివర్సిటీలో పోస్ట్ డాక్ (క డాక్టరల్ ఫెలో) గా పనిచేస్తున్నప్పుడు లైబ్రరీలో ఏదో పనుండి వెళ్లాడు భా ఏదో రిఫరెన్స్ తిరగేస్తూ ఒక మూలగా కూర్చున్నాడు.

అతనికి కొద్ది దూరంలో ఒక అమెరికన్ అమ్మాయి, ఒక ఇండియన్ అమ్మా కూర్చొని ఏదో విషయం నెమ్మదిగా మాట్లాడుకుంటున్నారు. మధ్య మధ అమెరికన్ అమ్మాయి కాస్త గట్టిగా మాట్లాడటంతో భార్గవ్ అనుకోకుండా వ వైపు రెండు, మూడు సార్లు తిరిగి చూశాడు.

"అది కాదు మల్లికా!" అంటూ ఆ అమ్మాయి ఏదో తీవ్రంగా వాదిస్తోంది.

వులిక్కిపడ్డాడు భార్గవ్. అంతవరకూ పూర్తిగా మర్చిపోయిన ఆ పే అతనిలో పాత జ్ఞాపకాలను త్రవ్వి వేసింది. తలెత్తి ఇండియన్ అమ్మాయి వై చూశాడు.



బ్లూ జీన్స్, వైట్ బ్లౌజ్ వేసుకుంది. జుట్టు ఒదిలేసి పైన క్లిప్ పెట్టుకుంది ఆవేశంగా మాట్లాడుతున్న అమెరికన్ వైపు చిరునవ్వుతో చూస్తోంది. చిన్నదైనా చురుగ్గా, ఇంటలిజంట్‌గా చూసే కళ్ళు, తీర్చిదిద్దినట్లున్న కనుబొమ్మలు, నవ్వుతుంటే అందంగా మెరుస్తున్న చక్కటి పలు వరుస! ఆ అమ్మాయిలో అందం కంటే ఆకర్షణ ఎక్కువగా వుంది అనుకున్నాడు భార్గవ్.

కాస్సేపు సంశయించి మెల్లగా వాళ్ళ దగ్గరకెళ్ళి, "ఎక్స్‌క్యూజ్‌మి, మేమ్!" అని మల్లిక వంక చూశాడు.

తల తిప్పి చూసింది మల్లిక. ఎదురుగా ఇండియన్‌ని చూడగానే ఆమె ముఖం అనుకోకుండానే వికసించింది.


కుర్చీ లాక్కుని కూర్చుని, తనని తను పరిచయం చేసుకున్నాడు భార్గవ్.

మల్లిక తన పేరు చెప్పి, ప్రక్కనున్నామెను తన బెస్ట్ ఫ్రెండ్ లూసీ అని పరిచయం చేసింది.

"మీరు యూనివర్సిటీ డార్మిటొరీలో కొన్నాళ్ళున్నారు కదూ?" అడిగాడు భార్గవ్

"అవును మీకెలా తెలుసు?" ఆశ్చర్యంగా చూసింది మల్లిక.

"'ఈజీ డ్రైవింగ్ స్కూల్లో' లెసన్స్ తీసుకున్నారు కదూ?" ఈసారి మరీ ఆశ్చర్యపోయింది మల్లిక



యస్. ఆర్. కె. ఆర్. – అనకాపల్లి.

★ నాకు 18 సంవత్సరములు. నాకు 2 సంవత్సరముల క్రితం హైడ్రోసిల్ వచ్చినది ఆపరేషన్ చేయించుకొనుటకు వీలులేక పోయినది. ఇంత లేటు అవటం వలన ప్రమాదం వున్నదా?

● బెటర్ లేట్ దాన్ నెవర్ అన్నట్లుగా ఆలస్యం అయినందువల్ల ఏ ప్రమాదమూ లేదు.

యం. ఎల్. – ఆర్లగడ్డ.

★ పొత్తికడుపు లావుగా వున్నవాళ్ళు ఏదైనా వ్యాయామంలాంటిది చెయ్యాలా?

● వ్యాయామం చేస్తే చాలా మటుకు తగ్గిపోతుంది. కాని చేసే వ్యాయామం సక్రమమైనదిగా ఉండాలి. ఆసనాలు వేయటం, గుర్రపు స్వారీ లాంటివి మంచివి.

ఎ. ఎల్. ఎన్. – బొడసకుర్రు.

★ దంతాలు గారలుపట్టి చెడువాసన వచ్చుచున్నది. గారలు పోవుటకు ఏదయినా మందు చెప్పవలసినది.

● దంత వైద్యులవద్ద పళ్ళను క్లీన్ చెయించుకోవటం మంచిది. వారే దుర్వాసనకి కూడా మందు చెపుతారు

డి. ఎస్. పి. – ఇచ్ఛాపురం

★ మా బాబు వయస్సు 2 సంవత్సరములు. వాడు పుట్టినప్పటి నించి జ్వరం వచ్చినచో శ్వాస తీసుకొనుటకు చాలా కష్టంగా వుంటుంది

● మాంటో టెస్టు, ఎక్స్–రే తీయించి చిన్నపిల్లల వైద్యులకి చూపించండి పై ఫలితాల ననుసరించి వారి సలహా ప్రకారం మందులు వాడండి

సి. ఆర్. – సంగారెడ్డి

★ నా వయస్సు 14 సంవత్సరములు నేను చాలా పొడవుగా వుంటాను యింకా పొడుగు పెరగకుండా ఏ మందులు వాడాలో తెలపగలరు

● పొడుగు పెరగటానికి గాని, పెరిగే పొడుగును ఆపటానికి గాని మందులు లేవు అక్రోమెగాలీ అనే రోగం ఉన్నప్పుడు పిట్యూటరీ గ్రంధిని నిర్మూలించవలసి ఉంటుంది

వి. వి. యల్. – ఇంటూరు.

★ నా వయసు 18 సంవత్సరములు మెన్సెస్ కాగానే కడుపునొప్పి విపరీతంగా వస్తుంది ఆ రోజంతా వుంటుంది. డాక్టర్‌కి చూపించుకున్నా తగ్గలేదు

● పెళ్ళి కాని వారిలోను, పిల్లలు పుట్టని వారికీ ఈ లక్షణం (స్పాస్మోజిక్ డిస్మెనోరియా) ఉంటుంది. దీనికి తాత్కాలికంగా ఉపశమనానికి ఆస్పిరిన్ వంటి మందులు వాడాలి కాలక్రమేణా ఈ లక్షణం తగ్గిపోతుంది ఈ నెప్పి ఎలా వస్తుందనే దానికి ఎన్నో కారణాలు చెప్పబడుతున్నాయి

టి. బి. యస్.– నాగాయలంక.

★ సన్నగా వున్నవాళ్ళు లావు అవ్వాలంటే ఏమి చెయ్యాలి?

● ఏమీ చెయ్యనక్కరలేదు బాగా అన్నం తింటూ ఉండి లావు అవ్వాలని ఎదురు చూడటమే!

ఈ పద్ధతివల్ల కూడా పరిస్థితి మెరుగవకపోతే ఇంకా వళ్ళు రాదని అనుకోవటం మంచిది అయినా ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవాలి గాని లావు ఎక్కాలని అనుకోకూడదు లావుగా ఉన్న వాళ్ళందరూ ఆరోగ్య వంతులు కారుగా! □

మల్లిక

ఆశ్చర్యంలో నుండి తేరుకుని మల్లిక సమాధానం ఇచ్చే లోపలే భార్గవ్ చిరునవ్వు నవ్వుతూ అంతా వివరించాడు కొంచెం సేపు మాట్లాడి తనకు క్లాసుందని వెళ్ళిపోయింది లూసీ

తర్వాత కూర్చుని చాలాసేపు మాట్లాడుకున్నారిద్దరూ – రెండేళ్ళ క్రితం ఈ దేశం వచ్చింది మల్లిక. ఇండియాలో మేథమేటిక్స్‌తో ఎమ్. ఎస్సి చేసి గోల్డ్ మెడల్ సంపాదించింది. ఇక్కడ మళ్ళీ ఎమ్. ఎస్ చేసింది. ప్రస్తుతం ఏం చెయ్యాలా అన్న ఆలోచనలో వుంది. మొదట ఈ దేశం రావటంలో ఆమె వుద్దేశ్యం మేథ్స్‌లో పి. హెచ్. డి. చెయ్యాలని. కానీ ఇక్కడికొచ్చినాక కంప్యూటర్స్‌మీద ఆసక్తి కలిగింది. ఆ రెంటిలో ఏదీ తెగక కాలయాపన చేస్తోంది.

డార్మిటోరీలో విడిగా వంట చేసుకునే వీలు లేకపోవటంతో, రోజూ బైట తినటం చాలా ఖర్చు కాబట్టి లూసీ, తనూ కలిసి చౌకలో అపార్ట్‌మెంట్ తీసుకుని వుంటున్నారు. ఇవీ మల్లిక వివరాలు!

అలా మొదలైన వాళ్ళ పరిచయం చిలవలై పలవలై మహా వృక్షమై ఇద్దరి మనస్సుల్లోనూ పెకలించలేని విధంగా నాటుకుపోయింది. మూడేళ్ళ తర్వాత మల్లిక కంప్యూటర్స్‌లో డిగ్రీ తీసుకుని వుద్యోగంలో చేరినాక ఇద్దరూ పెళ్ళిచేసుకున్నారు.

పెళ్ళికి ముఖ్య అతిధి రొమేరో!

ఆలోచనల్లో మునిగిపోయిన భార్గవ్ ట్రెయిన్ ఆగిపోయి మళ్ళీ ఎంతసేపటికీ కదలకపోవటం గమనించి చుట్టూ చూశాడు ట్రెయిన్ ఖాళీగా వుంది. బైటకి చూశాడు. అది అతను దిగవల్సిన స్టేషన్! ఆ లైన్‌లో ఆఖరి స్టేషన్. గబ గబా ట్రెయిన్ దిగి స్టేషన్ బైటికి నడిచాడు. బైట పార్కింగ్ లాట్‌లో పెట్టిన కార్లో కూచుని స్టార్ట్ చేశాడు. ఇంకొక పది నిముషాల్లో అతను ఇంట్లో వుంటాడు వాళ్ళుండేది న్యూయార్క్ సిటీ సబర్బ్‌లో. సిటీ వాతావరణానికీ ఇక్కడికీ పోలికే వుండదు. చెదురుమదురుగా ఇళ్ళు తప్ప ఇక్కడ ఆకాశాన్నంటే భవనాలుండవు కార్లు తప్ప ఈ రోడ్ల మీద జనం వుండరు. ప్రశాంతమైన పల్లెటూరిలా వుంటుంది.

సిటీలో పనిచేసే చాలా మంది చుట్టుపట్ల సబర్బ్స్‌లో నివసిస్తూ వుంటారు. రూల్స్ పాటించకుండా ఎవరిష్టం వచ్చినట్లు వాళ్ళు కార్లు నడిపే ట్రాఫిక్‌లో నుండి ఏ యాక్సిడెంటూ కాకుండా ఒకే పీస్‌గా బైట పడతామనే ధైర్యం లేకపోవటం వల్లా, అందరికీ పార్కింగ్ ప్లేస్ దొరకటం చాలా కష్టమవ్వటం వల్లా కార్లు సబ్‌వే స్టేషన్ దగ్గరే వదిలి ట్రెయిన్‌లో వెళ్ళి వస్తుంటారు.

భార్గవ్, మల్లికా కూడా అదే విధంగా చేస్తుంటారు. మల్లిక పనిచేసేది కూడా సిటీలోనే. ఇద్దరివీ వర్క్ స్కెడ్యూల్స్ వేరవ్వటం వల్ల చెరొక కారులో వెళ్ళి వస్తారు.

భార్గవ్ ఇల్లు చేరేసరికి మల్లిక వచ్చిన జాడలేమీ లేవు. కారు గరాజ్ ఖాళీగా వుంది. మామూలుగా మల్లిక అతని కంటే ముందే వెళ్ళి అతనొచ్చేసరికే ఇంట్లో వుంటుంది. ఆ రోజు ఏదో మీటింగ్ వుండటం వల్ల ఆలశ్యంగా వస్తానని పొద్దున్నే చెప్పినట్లు గుర్తొచ్చింది.

(ఇంకా ఉంది)


ఎండాకాలం పెళ్ళి
సుధ
ఏమండోయ్! అమ్మాయి పెళ్ళికొడుకూ కనపట్టంలేదు!
కంగారుపడకు! ఏ.సి. థియేటర్లో సినిమాకెళ్ళమని నేనే పంపించా!
మగపెళ్ళివారికి... చల్లని నిమ్మరసాలు ఐస్క్రీంలు కావాలిట! లేపోతే... తరలిరారట......
మహా మంటగా వుందండీ!
అప్పుడే అయిందా.. ముందుంది.. ముసళ్ళపండుగ!
శోభనం గదిలో ఓ బిందెతో మంచినీళ్ళు పెట్టించు....

శివయ్య మాష్టారు సంచీ భార్య చేతికిస్తూ, ...రికాయలు తెచ్చాను, చూడు" అన్నారు

...మె తెరిచి చూసి, ఆశ్చర్యంగా, "ఇదేమిటి కాసినే ...యి ఇవి పచ్చడికేం సరిపోతాయి?" అన్నది

...పచ్చడికి కాదోయ్, పిల్లలకి యిష్టంకదా తింటా ... కొంచమే తీసుకొచ్చాను ఎన్నున్నాయో చూడు" ...న్నారాయన

ఆమె లెక్కబెట్టి, "పదిహేను" అంది

"పదిహేను భై ఏడు అంటే శేషం ఒకటొస్తుంది. ...టే మనలో ఎవరో అదృష్టవంతులకి మూడు ...సిరికాయలొస్తాయన్నమాట."

"నాకు నాకు" అన్నారు పిల్లలు నలుగురూ

"పాపం చంటాడికి యిద్దామ్రా" అని తల్లి సర్ది చెప్పి, పెద్దవాళ్ళు ముగ్గురికీ చెరో రెండు, చంటాడికి మూడు, అత్తగారికి రెండు, భర్తకి రెండు యిచ్చి తన వంతు తను తీసుకుంది

ముసలావిడ ఉసిరికాయ బుగ్గను పెట్టుకుని చప్పరిస్తూ,

"రసం బాగానే వుందిరా. ఏకంగా పచ్చడికి కూడా తేవలసింది" అంది

"తెద్దునుగానీ, యిప్పుడు రేటు ఎక్కువ చెబుతున్నాడు ఇంకో పది రోజులాగి వెళ్తే తగ్గుతుందని వూరుకున్నాను" అన్నాడు శివయ్యగారు.


"అలా కాదురా కిందటేడు కూడా యిలానే అనుకుని వూరుకుంటేనేగా ఉసిరికాయలన్నీ అయిపోయాయి! ఏటికేడాది పచ్చళ్ళ మీద బతికేవాళ్ళం ఆలస్యం చేస్తే ఇబ్బంది కదా!" అంది

జీతాలు రావటానికి యింకా నాలుగు రోజులు టైముంది మూడు కేజీలు ఉసిరికాయలు తెచ్చేంత డబ్బు ప్రస్తుతం తన వద్ద లేదన్న నిజాన్ని తల్లితో చర్చించటం యిష్టం లేక

"ఏరా పిల్లలూ, మొక్కలకి నీళ్ళు పోశారా" అంటూ మాట మార్చాడు శివయ్యగారు


"లేదు నాన్నా యిప్పుడే లేచాం. మేము" అని వాళ్ళు సమాధానమిచ్చారు.

"సరే బక్కెట్లుతో నీళ్ళు తీసుకురండి" అని వాళ్ళకి పురమాయించి, తను పెరట్లోకి వెళ్లాడు ఉంటున్నది అద్దె కొంపే అయినా, దానికున్న కొద్ది పెరడునీ చాలా తెలివిగా ఉపయోగించుకున్నారు శివయ్య మాష్టారు, ఆయన భార్య శకుంతలమ్మాను! దొడ్డంతా శుభ్రంగా పలుగులతో, పారలతో చదును చేయించి, ఒక పక్కగా కొత్తిమీర, తోటకూర, బచ్చలి కూర మడులు, ఇంకో పక్క పిట్ట గోడ మీదకి గుమ్మడి పాదు, మరో పక్క బెండ చెట్లు, వంగ చెట్లు, దానికొద్ది యివతలగా ఆనప, చిక్కుడు పాదులు, మిగిలిన కొంచం స్థలంలో గులాబి, మల్లె అంట్లు



ఆశ నిరాశలు

తాడపల్లి పద్మప్రియ



వేసింది శకుంతలమ్మ పిల్లలు రెండు పూట్లా నీళ్ళు పోస్తారు మందులు మాకులు అవసరం వస్తే ఆ పని శివయ్యగారు చూసుకుంటూంటాడు. దొడ్డి సరయినది కాకపోవటం వల్ల, సారం తక్కువయి, మొక్కలు అంత ఏపుగా పెరగట్లేదు అయినా తల్లీ పిల్లలు పడుతున్న శ్రమకి ఫలితం చాలా వరకు దక్కుతూనే వుంది

శివయ్యగారు పాదుల మొదళ్ళలో వున్న ఎండు టాకులు, చెత్తా చెదారం ఏరిపారేసి శుభ్రం చేస్తోండగా, పిల్లలు బక్కెట్లతో తెచ్చి నీళ్ళు పోశారు

"బెండపాదులకి ఎక్కువ నీళ్ళు పొయ్యకండిరా, ఇదుగో ఆ గులాబికి నిన్న తీసుంచిన ఉల్లి పొట్టు పట్రామ్మా" అంటూ పిల్లలకి కాసేపు పనులు చెప్పాడు ఆయన. తర్వాత వాళ్ళు స్నానాలు చేసి, ముందు గదిలో కూర్చుని చదువుల్లో మునిగారు.

"అత్తయ్యగారూ కాస్త బచ్చలి కూర, నాలుగు బెండ కాయలు తీసుకొస్తారా వంట మొదలెడతాను" అంది శకుంతలమ్మ ఎసరు పడేస్తూ.

"అలాగేనే" అంటూ ముసలావిడ పెరట్లోకి వచ్చి చెట్లు తణిఖీ చేసింది. వంగ పాదులు పరీక్షించి,

"ఒసేవ్ శకుంతలా! వంగ పిందెలు పడుతున్నాయేవ్". అని సంతోషం వ్యక్తం చేసింది.

"మీరు రెండు రోజుల్నుంచి ఒంట్లో బాగుండక గమనించలేదుగానీ, అవి రెండు రోజుల క్రితమే పడ్డాయి ఆనప పాదు కూడా నాలుగయిదు పిందెలు వేసింది చూడండి' అంది శకుంతలమ్మ జవాబుగా.

ముసలావిడ ఆనప పాదు దగ్గరకెళ్ళి, కళ్ళు చిట్లించి చూసింది నిజమే, నూగు నూగులో చెంబుల్లావున్న పిందెలు నాలుగయిధు ముద్దొస్తున్నాయి. ఆవిడ ఆప్యాయంగా వాటిని తడిమి చూసింది

తర్వాత బచ్చలి మడి దగ్గరకొచ్చి రెండు చేతుల నిండా దుబ్బులు పీకి, ఒక పక్కన పెట్టి, లేతగా వున్న బెండకాయలు నాలుగు చెట్లూ గాలించి, సజ్జబుట్ట నిండా నింపి, రెండూ తీసుకెళ్ళి కోడలి చేతి కిచ్చింది.

శకుంతలమ్మ గబ గబా బచ్చలి కూర పప్పులో పడేసి, బెండకాయలో ఉల్లిపాయ కారంవేసి దోరగా వేయించి, పిల్లల్ని భర్తని అన్నానికి పిలిచింది

వాళ్ళు వంచి న తల ఎత్తకుండా చక చకా పెట్టినది తింటుంటే ఆమెకి జాలేసింది. మధ్య తరగతి కుటుంబాల్లో ముఖ్యంగా కనిపించేవి కోరికలు! కానీ తమ అదృష్టం కొద్దీ ఈ పిల్లలకి చెప్పుకోదగ్గ కోరికలేమీ లేవు అదీ కావాలి, యిదీ కావాలని పేచీపెట్టరు, చిరిగిన బట్టలు ఓపిగ్గా కుట్టుకుని, అవే తొడుక్కుని బడికి వెళ్ళేంత సహనం వాళ్ళకి అబ్బింది చిరు తిళ్ళకీ వాటికీ డబ్బులిమ్మని వేధించరు. కళ్ళ ముందు ఐస్ ఫ్రూట్ బండి వెళ్తోన్నా నోరెత్తరు. అత్తగారు కూడా పెద్దతనంవల్ల పుట్టే కొన్ని కోరికలు అణుచుకుంటుందేగానీ తీర్చమని వేధించదు. శివయ్యగారే అప్పుడప్పుడు తల్లి కోర్కెలు గ్రహించి వస్తూ వస్తూ ఆలకరా పళ్ళో, పలిక బెల్లమో, బెల్లం వుండలో తెచ్చి యిస్తూ వుంటాడు ఆవిడ వాటిని దాచుకోకుండా మనవళ్ళకీ మనవరాళ్ళకీ సమానంగా పంచుతుంది. అందుకే వాళ్ళకి బామ్మంటే అభిమానం ఎక్కువ! శకుంతలమ్మ నిజంగా ఆదర్శ గృహిణి అని చెప్పుకోవచ్చు. భర్త సంపాదన తక్కువ కావటం వల్ల ఆమె గృహ

హణలో కొన్ని ఖచ్చితమయిన నియమాలు
రుచుకుంది పూచిక పుల్లని కూడా వృధా
యకుండా దాంతో బొట్టు పెట్టుకోవచ్చని దాచే
ావం ఆమెది పొద్దున్నే లేచి పాచి చేసి, అంట్ల
లు తోముకోవటం నుంచి సమస్తం పనులూ
చేసుకుంటుంది ఆడపిల్లలు చదువుకోని
ంయాల్లో తల్లికి సహాయపడుతూ వుంటారు.
ట్లో వేసిన ఈ కూరా, ఆ కూరాతో, పచ్చళ్ళతో
ాలు నెట్టేస్తూ వుంటుంది శివయ్యగారి చేతి
బ్బుతో కూరలు కొనాల్సిన సందర్భం ఎప్పుడో కానీ
దు ఏడాదికి సరిపడా ఆవకాయ, మాగాయ,
ంతికాయ, తొక్కుడు పచ్చడి, ఉసిరికాయ వంటి
చ్చళ్ళు పెడుతుంది కూర లేని రోజు భర్తా,
ల్లలు, అత్తగారు శుభ్రంగా ఏదో ఒక పచ్చడి
సుకుని సరిపెట్టుకుంటారు.

ఓటి పడవలాంటి శివయ్య శూస్త్రారి సంసారం
ునిగిపోకుండా నడుస్తోన్నదంటే అందుకు
కుంతలమ్మ చాకచక్యమేనని అందరూ ఒప్పు
ంటారు

భర్త భోంచేసి బయలుదేరబోతూండగా

"నూనె ఈ పూటతో అయిపోయింది రాత్రికి
స్తారా" అంది ఆయన కొంచెం ఆలోచించి," రాత్రికి
ాలాగో అలా సరిపెట్టు, రేపు చూస్తాను" అన్నాడు

"సర్లేండి కాస్త పెసరపప్పుంది రాత్రికి దాన్ని
చ్చడి చేసేస్తాను, నూనె గొడవ వుండదు" అంది

ఆయన వెళ్ళిపోయాకే, అత్తగారు, కోడలు
రదాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనానికి ఉపక్ర
మించారు

* * *

ఆ రాత్రి శివయ్యగారు వరండాలో పక్క పర్చుకుని
పడుకుంటూ "నీకో శుభవార్తోయ్ శకుంతలా"
అన్నారు

మంచి నీళ్ళ చెంబు పక్కన పెడుతూ, "ఏమిటది"
అని కుతూహలంగా అడిగిందావిడ ఆవిడ పద్దెనిమి
దేళ్ళ కాపురంలో శుభవార్తలనేవి భర్త ముఖతః
వినటం చాలా అరుదు

"ఐదారు నెల్లనించీ నలుగుతున్న విషయం ఒకటి
యివాళ్టికి ఫైనలయ్యింది మాకు డి ఏ. పేంచటానికి
గవర్నమెంటు ఒప్పుకుంది అంటే యిక నించి నెలకి
నలభయి రూపాయలు ఎక్కువొస్తాయన్న మాట, ఈ
నెలనించే యిస్తారు "

శకుంతలమ్మ ముఖం ఆనందంతో కళకళ లాడి
పోయింది

ఆ ఉత్సాహంతో అక్కడే కూలబడి, "నిజంగా
మంచి వార్తేనండీ అయితే ఆ నలభయి బ్యాంకులో
వేద్దాం హఠాత్తుగా ఏవయినా అవసరం వస్తే
ఉపయోగిస్తుంది" అంది.

"లేదు శకుంతలా, నిజంగా మనం ఎన్ని అవసరాలు
దిగమింగి సంసారం నడుపుకొస్తున్నామో నీకు
తెలియంది కాదు. పిల్లలకు నీకు సరయిన బట్టలు

ప్రతిభ

భామ మాటలోన ప్రణయభావ మెంత లలితమో
రామ పాటలోన మధురరాగ మెంత శ్రావ్యమో
లేమ యాటలోన ప్రేమ లీల ఎంత సుఖదమో
ప్రేమలోన మునిగి తేలు ప్రియుడు తెలుపగలుగులే.

నల్లని దొర శౌరి వేణునాద మెంత మధురమో
వెల్లని దొర శివుని నాట్య వేద మెంత రమ్యమో
చల్లని దొర బుద్ధదేవు చరితమెంత వేద్యమో
ఉల్లమందు విమలభక్తి ఉన్న నరుడు తెలుపులే.

వందితుడగు ప్రవరుని కడు పావనమ్ము చరితమున్
చందమామ బోలునట్టి సత్యభామ యందమున్
నిందలన్ని మోసినట్టి నిగమశర్మ మోక్షమున్
పందెమన్న సంతసించు పండితుండు తెలుపులే.

కనమలూరు వెంకట శివయ్య

ఆశ నిరాశలు

లేవు అమ్మ అనారోగ్యానికి సరయిన మందు
యిప్పించటం లేదు. నా కళ్ళజోడు మార్పించాలి.
మంచి చెప్పులు కొనాలి ఎన్ని అవసరాలున్నాయో
చూశావా? ముందు మెల్ల మెల్లగా ఈ పనులన్నీ
పూర్తి చెయ్యాలి

"అవన్నీ సరేగానీండి ముందు ఒక పని చేద్దాం.
మనందరం కలిసి సినిమా చూసి ఎన్నాళ్ళయిందో
గుర్తుందా? దాదాపు ఏడేళ్ళు అయింది. మన
పిల్లలు బుద్ధిమంతులు కాబట్టి అటువంటి
ఆలోచనలే పెట్టుకోవటం లేదు. పాపం వాళ్ళ
కోర్కెలు కూడా తీర్చాలి కదా, అందుకే ఆ నల
భయితో ఈ నెలలో సినిమా చూద్దాం అంతా!"
అంది శకుంతలమ్మ

"నువ్వన్నది నిజమేనోయ్. వినోదం మన జీవితాల్లో
బొత్తిగా నశించిపోయింది తినటం పడుకోవటం
అనేది మనకు నప్పినా, పిల్లలకి అది వికాసాన్ని
యివ్వవు. తప్పని సరిగా యిక నుంచీ మనమంతా
రెండు నెల్లకో సినిమా అయినా చూడాలి" పట్టు
దలగా అన్నాడాయన.

శకుంతలమ్మ ద్వారా ఈ వార్త విన్న పిల్లలు
ఆనందంతో ఎగిరి గంతేశారు

* * *

ఆ రోజు రానే వచ్చింది పొద్దుట్నించీ పిల్లల
హడావిడి చెప్పనలవి కాకుండా వుంది. ఆదివారం
కావటంతో ఎవరికీ బళ్ళు లేవు కాఫీలు తాగే
సమయంలో అంతా కలసి ఏ సినిమాకి వెళ్లాలనేది
చర్చించారు

"ఏదయినా భక్తి సినిమాకెళదామురా, ఆ కొట్టు
కోవటాలు రక్కుకోటాలు సినిమాలు నాకు నచ్చవు
బాబూ" అన్నది ముసలావిడ

"షోలే బాగుంటుంది నాన్నా!" పెద్ద కొడుకు
ప్రతిపాదించాడు

"హిందీవి వద్దురా మాకు అర్థం కాదు" అని తల్లి
కొట్టి పారేసింది

ఆఖరుగా శివయ్యగారే "శ్రీకృష్ణ పాండవీయం"
ఆడుతోందని తెలిసి "అందరికీ బావుంటుంది దానికే
పోదాం" అని నిర్ణయించాడు వెంటనే పిల్లలంతా
"మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా" అంటూ
పాట ప్రారంభించారు

శకుంతలమ్మ ఆ రోజు స్పెషల్‌గా పాయసం
తయారు చేసింది సేమ్యా, జీడిపప్పు, ఏలకు పొడితో
ఘుమ ఘుమ లాడుతున్న పాయసాన్ని ముస
లావిడతో సహా అంతా లొట్టలేసుకుంటూ తాగారు

సినిమాకి వెళ్ళబోతున్నామన్న ఆనందంలో ఎవరికీ
అన్నాలు సహించలేదు

భోజనాలయ్యాకే అత్తగారు, కోడలు చెరో గడప
మీదా దిండేసుకుని కాసేపు నడుం వాల్చారు

"ఒసేవ్ నీ పెద్ద కొడుకు బారసాలకి కొనుక్కున్నాను
చూసావా పట్టుచీర, అది కట్టుకొస్తే బాగుంటుం
దంటావా నాకు?" అత్తగారు కోడల్ని సంప్ర
దించింది

"పమిటంచు దగ్గర కొంచం చిరిగింది కదూ!
కొంచం వున్నాకే నాకివ్వండి చీర! నాలుగు కుట్లు
వేస్తాను" అంది కోడలు.

పిల్లలు పన్నెండింటి నుంచే ముస్తాబులు మొద
లెట్టారు నూతి దగ్గర కోలాహలం ఎక్కువయింది
ముఖాలు కడుక్కుంటూ ఒకరి మీద ఒకరు చిలిపిగా
నీళ్ళు చిమ్ముకుంటున్నారు సబ్బు అందనీయకుండా
ఎగరేసుకుంటున్నారు

"లోపలికి రండ్రా" అని తల్లి కేక లేశాకా టవల్స్‌తో
ముఖాలు తుడుచుకుంటూ లోపలికి వచ్చారు.

ఉన్న ఒక్క అద్దం ఒకేసారి అందరికీ కావల
సొచ్చింది నేనంటే నేనని కాసేపు పోట్లాడుకున్నారు,
చివరికి రాజీ పడి, అందరూ ముస్తాబయ్యారు.

ముసలావిడ తలకి కొబ్బరి నూనె రాసి నున్నగా
దువ్వి ముడేసుకుంది కోడలు కుట్లేసి యిచ్చిన పాత
పట్టు చీర పొందికగా కట్టుకుంది సినిమాహాల్లో
తినటానికి పనికొస్తుందని రెండు జంతిక ముక్కలు
కొంగున కట్టుకుంది

చూస్తూండగానే సమయం ఒంటి గంటన్నర
అయింది శివయ్యగారు రోడ్డు మీదికి వెళ్ళి రెండు
రిక్షాలు పిలుచుకొచ్చాడు వాళ్ళు సినిమా హాలుకు ఈ

మీపాపాయికి సిరిలాక్ ప్రేమను అందివ్వండి!



సుమారు 4వ నెల నుంచి, మీ పాపాయికి పాలతోపాటు, ఘనపదార్థాలు కూడా అవసరమవుతాయి. కాబట్టి సిరిలాక్ ప్రేమను అందించడానికి తగిన సమయం ఇదే.

పోషకాహారపు లాభం : ప్రతి సిరిలాక్ మోతాదు, మీ పాపాయికి కావలసిన పోషకాహారాలు—మాంసకృత్తులు-కార్బోహైడ్రేట్లు-కొవ్వు-విటమిన్లు-ఖనిజాలను సమకూరుస్తుంది. మీ పాపాయి ప్రత్యేక అవసరాలకు తగినట్లు సమపాళ్లలో తయారయింది.

త్వరితగతి లాభం : మీ పాపాయికి ఎప్పుడు కావాలంటే, అప్పుడు, సెకన్లలో సిద్ధమవుతుంది. దీనిలో పాలు, పంచదార ఉండనే ఉన్నాయి. ఇక, మీరు, ముందు మరిగించి వుంచుకున్న నీటిలో దీన్ని కలపాలి-అంతే!

రుచి లాభం : మొదటి ఘన ఆహారం, కొత్త గమ్మత్తు రుచిని అనుభూతిని ఇస్తుంది. పాపాయిలకు దీని రుచి ఎంతో నచ్చుతుంది. ఇది, ఖర్చు తక్కువ కూడా. మీ పాపాయికి సమపాళ్లలో పోషకాహారాన్ని అందచేసేందుకూ, తయారీలో శుభ్రతను పాటించేందుకూ, డబ్బా మీద సూచనలను అనుసరించండి.

పెరుగుదల పట్టిక ఉచితం !

మీ పాపాయికి తన స్వంత పెరుగుదల పుస్తకం కోసం రాయండి...





పటాలాన్ని చేర్చటానికి ఆరు రూపాయలడగారు. ఒక రిక్షాలో ముసలావిడ కోడలు కూర్చుని ఆడపిల్లలిద్దర్నీ ఒళ్లో కూర్చొ బెట్టుకున్నారు. ఇంకో రిక్షాలో శివయ్యగారు. పెద్ద కొడుకు, రెండో కొడుకు కూర్చున్నారు రిక్షాలు ఒకదాని వెంట ఒకటి పరిగెత్తాయి.

పది నిముషాల్లో సినిమా హాలు వచ్చేసింది.

'ముసలావిడ కళ్ళకి అది దుర్యోధనుడి రాజ భవనంలా కనిపించి, ఆశ్చర్యంగా, "మా వూళ్లో అచ్చం యిటువంటిదే మునసబు నాయుడికుండేదే.

ఆశ నిరాశలు

దాని తర్వాత యిదే నేను చూడటం " అంది కోడలితో. పాత సినిమానే అయినా, క్యూలో జనం విపరీతంగా వున్నారు.

ఎండా కాలం కావటం వల్ల అందరూ ముచ్చెమటలు కక్కుకుంటూ నుంచున్నారు.

శివయ్యగారు తను కూడా వెళ్ళి క్యూలో జొరబడ్డాడు

అరగంట అయ్యాక టిక్కెట్లు యివ్వటం ప్రారంభించారు. ఐదు నిముషాలు పోయేసరికి ముందున్న వాళ్ళలో ఏదో రగడ ప్రారంభమయింది "తోస్తావేంట్రా వెధవా" అని ఒకడంటే" నువ్వే తోశావుర్రా దొంగ వెధవా" అని మరోడు, ఆ ఇద్దరూ ఆవేశం పెరిగి, కొట్టుకునేదాకా వచ్చి పీకలు పట్టుకున్నారు. అక్కడేవున్న ఒక పోలీసు చప్పున వచ్చి, చెల్లాచెదురుగా వున్న క్యూ జనాన్ని అదిలిస్తూ, అందర్నీ భుజాలు పట్టి తోసేసి, కొట్టుకుంటున్న యిద్దర్నీ లాఠీ దెబ్బలు వడ్డించాడు. దాంతో యింకా గొడవయిపోయింది. అందరూ ఒకటే కేకలు-నలుగు రయిదు. గురు శివయ్యగార్ని తోసుకుంటూ వెనక్కి వచ్చారు. దాంతో ఆయన ఉక్కిరి బిక్కిరయి, చప్పున క్యూలోంచి బైటకు వచ్చేశాడు. ఒళ్ళంతా చెమటలు పట్టేశాయి! ముఖం తుడుచుకోటానికి కర్చీఫ్ తీయబోతూండగా జేబులోంచి పది రూపాయల కాగితం బైట పడింది. అది తీసి జేబులో పెడుతూ ఉలిక్కి పడ్డాడు! ఇంకో నలభయి వుండాలి, అవి లేవు!

ఆయన గుండె గుభిల్లుమంది. ఆదుర్దాగా క్యూ దగ్గరకొచ్చి, "బాబూ, నా డబ్బు పోయింది, ఇక్కడేమయినా పడిందేమో చూస్తాను, కొద్దిగా తప్పుకోండి బాబూ" అని అందర్నీ ప్రాధేయ ఎడుతూ ఆత్రుతగా క్రిందికి వంగి వెతకసాగాడు. ఎంత వెతికినా ప్రయోజనం కనపట్టంలేదు. ఆయన వెతుకులాట గమనించిన, భార్య, పిల్లలు. తల్లి చప్పున దగ్గర కొచ్చారు ఏమిటంటూ.

ఆయన విషణ్ణ వదనంతో సంగతి చెప్పాడు. వాళ్ళ ముఖాలు పాలిపోయాయి.

జనం అంతా టిక్కెట్లు తీసుకుని వెళ్ళిపోయారే, యింకా ఆశ ఛావక అక్కడే చుట్టు పక్కల పిల్లలు వెతికారు! దొరకలేదు!

"ఎవడో కొట్టేసి వుంటాడు" అని చివరి నిర్ణయానికి వచ్చారు. ఆఖరి పిల్లలిద్దరూ బిక్క మొహాలు పెట్టి, "అమ్మా, అయితే యిక మనం సినిమా చూడటానికి కుదరదా" అన్నారు.

వాళ్ళ నిరాశ నిండిన లేత వదనాలు చూసి శకుంతలమ్మ గుండె కలుక్కుమంది. వాళ్ళని దగ్గరకు తీసుకొని.

"పోనిద్దూ మళ్లీ చూద్దాంలెండి! వచ్చే నెలలో యింతకన్నా మంచి సినిమా వస్తుందిట అప్పుడు చూద్దాం" అంది ఓదార్పుగా.

"వచ్చే నెలలో యింకో అవసరం ఏదో రాదని నమ్మకం ఏమిటి?" అన్నాడు పెద్ద కొడుకు.

తల్లి మూగబోయింది ఆ ప్రశ్నకి! వాడన్నది నిజమే!

సినిమా చూడకపోయినా కనీసం కాసేపు రిక్షాల్లో తిరిగామన్న తృప్తి మాత్రం పిల్లలకు మిగిలింది. ఏదో చేయ్యాలని వచ్చి, యింకేదో మాదిరిగా యింటికి పోతున్న అసంతృప్తి పెద్దలకు రగిలింది! □

రోజంతా లక్ష్మి ఇంట్లో
ఒక్కర్తే వున్నా ఒంటరితనం
అనుభవించదు — కారణం నిప్పో

"నిప్పో ఏ నమ్మకాన్ని ఎన్నడూ వమ్ము చేయదు"



మా ఇంట్లో అందరూ పనికి, బడికి వెళ్ళినతర్వాత ప్రపంచానికి నాకు మధ్య తలుపులు వేసినట్లే వుంటుంది.

అప్పుడే నిప్పో స్పెషల్ నాకు నిజంగా తోడుగా వుంటుంది. నిప్పో నా ట్రాన్సిస్టర్‌లో వుండడంతో నాకు నచ్చిన రేడియో కార్యక్రమాలు లభిస్తాయి.

నిప్పో నమ్మకమైన శక్తి శబ్దాన్ని స్పష్టంగానూ శ్రావ్యంగానూ వినిపిస్తుంది. అందుకే ఎవరో నాకు తోడుగా వున్నారనే అనుభూతి కలుగుతుంది. నా టార్చ్‌కి నిప్పో స్పెషల్‌నే వుపయోగిస్తాను — ధర చౌక కూడా!



నిప్పో బ్యాటరీ ఏ నమ్మకాన్ని ఎన్నడూ వమ్ము చేయదు.

National NIPPO Batteries

నిప్పో బ్యాటరీలు — జపాన్ దేశపు నేషనల్ వారి సాంకేతిక విజ్ఞానంతో తయారుచేయుబడినవి.

INL/5/85-A-TEL

పడమటి సంధ్యారాగం
ఆదూరి సావిత్రి

(గతసంచిక తరువాయి)

ఏదో ఆరాటం... ఏం జరగబోతోంది?

ఆశా నిరాశల పెనుగులాట...

ట్రైన్ వచ్చి ఆగింది జనం దిగి వస్తున్నారు..

ఊపిరి బిగబట్టి చూస్తున్నాడు శ్రీనివాస్.

క్రమంగా జనం పల్చబడ్డారు. ఆఖరుగా నడిచివస్తోంది ఒక ఇరవయ్యేళ్ళ అమ్మాయి.

ఆకుపచ్చని బెనారస్ ఆర్గండీ చీరలో తెల్లగా అందంగా ఉన్న ఆ అమ్మాయి చూపులతో నే పరిసరాల్లను గాలిస్తోంది...

నరాలు తెగిపోతాయా అనిపిస్తోందతనికి... ఉద్వేగాన్నణుచుకుంటూ ఆమెవేపు నాలుగడుగు లేశాడు శ్రీనివాస్. అతనివేపు నిర్లక్ష్యంగా చూసి తల తిప్పుకుందామె.

"ఎక్స్క్యూజ్‌మీ.. మీరు లలితకదూ?" అన్నాడు శ్రీనివాస్ మృదువుగా.

"ఆవును మీరు?" అన్నదా అమ్మాయి అనుమానంగా చూస్తూ

"నేను శ్రీనివాస్‌ని."

తృళ్ళిపడింది లలిత అంతలోనే సర్దుకుంటూ "మీరా!" అన్నది.

ఆమె కళ్ళలో స్పష్టంగా కనిపించిన ఆశాభంగం అతన్ని ఓ ఊపు ఊపింది.

"హఠాత్తుగా చూసేసరికి తడబడిపోయానండీ," అన్నది లలిత. తనలో భావాలను ఒక్కతృటిలో అణచేసుకుంటూ

అప్పటికే ఆలస్యమయింది.

గంభీరంగా వెళ్ళి డోర్ తెరిచాడు శ్రీనివాస్ మౌనంగా కూర్చుందామె. తనూ ఆమె పక్కన కూర్చున్నాడు ఎక్కడ తగులుతాడో అన్నట్టు ఇబ్బందిగా సర్దుకుంటున్న లలితను చూసి విరక్తిగా నవ్వుకున్నాడు.

"మిమ్మల్ని ఎప్పుడెప్పుడు చూస్తానా అనిపిస్తోంది. చూస్తే అసలు దూరంగా ఉండలేనేమో నేనే మీకు దగ్గరగా వచ్చి హత్తుకు పోతాను. సిగ్గులేని పిల్ల అనుకోరుగదూ? నాకు చొరవ ఎక్కువ. మీ అంత మొహమాటం లేదు నన్ను అర్థం చేసుకుంటారుగా మీరు?" అని రాసేది లలిత.

"నేనంత బాగుండను లలితా" అని తను రాస్తే .. "బాహ్య సౌందర్యానికి తాను ప్రాధాన్యత నివ్వనని, మానసిక సౌందర్యాన్నే తాను ఆరాధిస్తానని, మిమ్మల్ని చూడకుండానే నేను మీ అబిమాని నయ్యానన్న సంగతి మరిచిపోయారా?" అని ఓదార్చిన లలిత...

ఈమె చుట్టూ తను అమాయకంగా ఎన్ని అల్లుకున్నాడు!

"మన మిప్పు డెక్కడికి?" చిన్నగా అన్నది లలిత

"..... హోటల్‌కి."

"నేనిప్పుడు మీతో రాలేనండీ తెలిసిన వాళ్ళెవరన్నా ..."

అమె మాటలు పూర్తికాకుండానే చటుక్కున కారాపాడు శ్రీనివాస్.....

డోర్ తెరుచుకుని ఆమె దిగిపోయింది.

"....హోటల్ అక్కడ ఫేమస్‌టకదా? అక్కడే మనకు రూం బుక్ చెయ్యండి. అక్కడ ఏకాంతంగా మనం ఎన్నో విషయాలతో పాటు మన పెళ్ళి సంగతీ మాట్లాడు కోవచ్చు. మీ ఇంట్లో కొత్తవాళ్ళ మధ్య నాకు ఊపిరాడదు మీతో ఏకాంతాన్నే కోరుతోంది నా మనస్సు " అని తహతహ లాడుతూ రాసిన లలిత... ఇప్పుడిలా... ఎవరైనా చూస్తారనే కుంటి సాకుతో తన నుంచి దూరంగా పారిపోతోంది.

విరిగిన పాలలాంటి నవ్వు అతని పెదవుల మీద పేలవంగా నిలిచింది.

*　　*　　*　　*　　*

"నల్లగా ఉండటం నా తప్పా? రంగును ద్వేషించమని ఏ నాగరికత నేర్పింది? తెల్లగా ఉంటే అందానికి చిహ్నం అనే భ్రమ చాలా మందికి ఉండొచ్చేమోగానీ.. వాళ్ళలో కొందరి మనసు లెంత ఛండాలంగా ఉంటాయి?

కృష్ణుడు నలుపే. అయినా అతన్నంతా ప్రేమించారు. ఆ రోజుల్లో ఈ రంగులకు, అందచందాలకూ అంత ప్రాముఖ్యం లేదు.

ఇప్పుడెందు కుండాలి? ఎదటి మనిషి మనసు మీద దెబ్బకొట్టి ఆనందించటమేనా మనం సాధించిన ప్రగతి?"" ఆవేశంగా ఉంది శ్రీనివాస్ కంఠం.

"కృష్ణుడు నీలంగదా!" నవ్వటానికి ప్రయత్నిస్తూ అన్నది ఛాయ.

"ఏం కాదు నీలం రంగేమిటసలు? ఉంటే నలుపు... లేకుంటే తెలుపు... అదీ కాకుంటే చామనఛాయ.

నీలం రంగు మనిషి శరీరాని కుంటుందా?

అలా ఉంటే ..ఏ విషపురుగో కాటేసిందని భయపడి చస్తారు.

నల్ల రంగు ఒంటి కేసుకుంటే జనం దడుసుకుంటారని, కృష్ణపాత్ర ధారులంతా నీలం కోటింగ్ కొట్టుకుంటారు "

"నువ్వు నలు పయితేనేం అన్నయ్యా? చక్కని నొక్కుల జుట్టు, కళ కళలాడే ముఖం. .."

"వీటన్నిటినీ డామినేట్ చేసే రంగు.. ."

"ఏ అమ్మాయయినా అమ్మ చెప్పినట్టు నిన్ను సంతోషంగా పెళ్ళి, చేసుకుంటుంది".

"నన్ను చూసి అనకు. అలా ఏ అమ్మాయీ ఇష్టపడదు.

ఎంత మంది ఆడపిల్లలు తామిష్టపడ్డ వ్యక్తిని భర్తగా పొంద, గలుగుతున్నారు?

ఏదో.. పెళ్ళయితే తనకింత కూడూ గూడూ దొరుకుతుంది.ఆ మాత్రం చాలనుకునే వాళ్ళు.....

"ఆ మాత్రం మంచి చెడ్డలు మాకూ తెలుసు. నోరుమూసుకుని ఈ సంబంధం చేసుకో " అని గదమాయించే తల్లి దండ్రులకు లొంగి. తమ ఇష్టాలను బలవంతంగా చంపేసుకుని, పరిస్థితులతో రాజీ పడేవాళ్ళు..... వీళ్ళలో నా భార్య ఒకతి." విరక్తిగా అన్నాడు శ్రీనివాస్.

"అన్నయ్యా నిన్ను మనస్ఫూర్తిగా ఇష్టపడే అమ్మాయి నీకు దొరికేలా చేస్తాను. నా మీద నమ్మకముంచు." అన్నది ఛాయ.

జరిగిన కథ–6: ఇందుకూరు కాలేజీలో ఛాయ లెక్చరర్‌గా చేరింది. ఆమె వెంట తల్లి అన్నపూర్ణమ్మ, తమ్ముడు రాజీవ్ ఇందుకూరు వచ్చేసారు సుధీర్ ఛాయ వాళ్ల మేడ మీద గదిలో ఉంటుంటాడు. ఛాయ కుటుంబానికి విజయ కుటుంబానికి సన్నిహితం ఏర్పడింది. సుధీర్ ఛాయను ప్రేమిస్తాడు. ఛాయ మేనమామ ఛాయను పెళ్లి చేసుకుంటానని ఛాయ తల్లితో చెపుతాడు. ఛాయ అందుకు నిరాకరించిందని అతను కోపంగా వెళ్లి పోతాడు. విజయ చెల్లెలు రేణు పెళ్ళికి వెళ్లి వస్తారు సుధీర్, ఛాయ, రాజీవ్ పెళ్ళిన అనసూయ రాజీవ్‌కు ప్రేమ లేఖ రాసింది రాజీవ్ అనసూయకు రాసిన ఉత్తరం ఆమె తండ్రి చేతిలో పడింది. అది ఛాయ, అన్నపూర్ణమ్మల దృష్టికి వచ్చింది అనసూయ వాళ్లు ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయారు. ఛాయ తన స్టూడెంటు లీల పడే కష్టాలు విని బాధ పడింది. అన్నపూర్ణమ్మ మరిది కొడుకు శ్రీనివాసు వచ్చాడు.

ఆమె మనసులో లీల మెదులుతోంది. ..

శ్రీనివాస్ గురించి, అతని మానసిక భావాల గురించి లీలతో, కళాత్మకంగా వర్ణించి చెప్పింది ఛాయ,

లీల మనసు శ్రీనివాస్‌ను మనస్ఫూర్తిగా స్వీకరించేలా శిక్షణ నివ్వటంలో విజయం సాధించాక అప్పుడామెను శ్రీనివాస్‌కు పరిచయం చేసింది

నిండు మనసుతో శ్రీనివాస్‌ను భర్తగా అంగీకరించింది లీల.

ఆమె కళ్ళలో... ఆమె ప్రవర్తనలో నిండి ఉన్న ఆర్ద్రత, స్నేహ శీలత, శ్రీనివాస్‌ను ఏ లోకాలకో తీసికెళ్ళాయి.....

ఛాయ పర్యవేక్షణలో లీలా శ్రీనివాస్‌ల పెళ్ళి ఇందుకూరులో వైభవంగా జరిగింది.

కట్నం తీసుకోకుండా.. పెళ్ళికి కావలసిన డబ్బంతా శ్రీనివాసే సమకూర్చటంతో లీల తరుపు నుంచి... అంత అర్జంటుగా పెళ్ళి జరగటానికి ఏ అభ్యంతరమూ రాలేదు.



పడమట సంధ్యారాగం

"నీ మేలు మర్చిపోలేను ఛాయా చిన్న దానివైనా నన్ను సరిగ్గా అర్థం చేసుకుని, ఒక మేలిమి ముత్యాన్ని నాకందించావు.

భయంకర మైన ఒంటరి తనంతో వచ్చి, అనుకోకుండా లభించిన నిధిలాంటి తోడుతో తిరిగి వెడుతున్నాను. థాంక్స్.. థాంక్స్ ఎలాట్!" కృతజ్ఞతగా అన్నాడు శ్రీనివాస్.

లీల కళ్ళలో కూడా కృతజ్ఞతతో కూడిన తడి....

"ఎన్ని సంబంధాలు చూడబోయినా... నాకు పెళ్ళే ఒద్దంటూ భీష్మించుక్కూచున్నాడు చివరి కెలాగో ఓ ఇంటి వాడయ్యాడు." నిశ్చింతగా అన్నది శ్రీనివాస్ తల్లి అన్నపూర్ణమ్మతో.

లీలను తీసుకుని వెళ్ళిపోయాడు శ్రీనివాస్ ...

★ ★ ★ ★ ★ ★

మధ్యాహ్నం మూడు గంటలయింది. హఠాత్తుగా ఎండ కనుమరుగయింది. సడన్‌గా క్లయిమేట్‌లో వచ్చిన మార్పుకు తోడు చల్లని గాలి రివ్వు రివ్వున వీస్తూ ఆహ్లాదాన్ని కలిగిస్తోంది.

ఉండీ ఉండీ చినుకులు టపటపా రాలుతున్నాయి

పొడిగా ఉన్న నేల మీద వర్షం చినుకులు పడటంతో ప్రకృతి అంతా సహజమైన కమ్మని వాసనతో నిండిపోయింది..

ఛాయ మనసు కూడా తేలిపోతున్నట్లుంది. ఏదో కావాలని పిస్తోంది. ఏదో చెయ్యాలనిపిస్తోంది

రాజీవ్ లేడు. అన్నపూర్ణమ్మ విజయా వాళ్ళింటి కెవరో స్వాములొస్తే చూడటానికెళ్ళింది

గోరు వెచ్చని నీళ్ళతో స్నానం చేసి, మెత్తని వాయిల్ చీర కట్టుకుని ట్రిమ్‌గా తయారయి, కిటికీ రెక్క మీద చెయ్యానించి బయటకు చూస్తోంది ఛాయ

మనసు సుధీర్‌ను కోరుతోంది. అతనితో మాట్లాడాలనిపిస్తోంది ..

... తను ఒంటరిగా ఉండి అతన్ని ఆహ్వానిస్తే.. దాన్ని అతనెలా తీసుకుంటాడో! అలాంటి పరిస్థితి తనే సృష్టించి, అతన్ని చెడ్డ వాడుగా చిత్రించలేదు

అతనే ఏదైనా పని కల్పించుకుని రాకూడదూ?

కావాలనుకున్న తరుణంలో కావలసిన వ్యక్తు లెప్పుడూ రారు!

నిరాశగా అనుకుంది ఛాయ.

తలుపు చప్పుడయింది

సుధీర్ అయితే ..

ఉద్వేగంతో కంపిస్తూ తలుపు తీసింది.

సుధీర్!

సంతోషాన్నణుచుకుంటూ "రండి" అన్నది ఛాయ.

"ఒక్కరే ఉన్నారా?" అన్నాడతను

"ఔను "

"ఇదిగో" అంటూ ఓ శుభలేఖ తీసి ఆమె చేతికిస్తూ "పెళ్ళికి తప్పకుండా రావాలి " అన్నాడు సుధీర్.

"ఎవరిది పెళ్ళి?" నవ్వుతూ శుభలేఖ చదివిన ఛాయ బిగుసుకు పోయినదానిలా అయింది.

"చి సుధీర్‌కు చి. సౌ. రాధికను ఇచ్చి....."

ఆమె కింకేం కనపడలా. కళ్ళను నీటిపొరలు కమ్మేశాయి.

"ఎంతమోసం! మీరూ అందరిలాంటి వారేనా!" ఆవేశంగా అన్నది ఛాయ.

"అంటే?" అన్నాడతను.

"అమాయకత్వం నటించకండి "

"మీరేమంటున్నారో నా కర్థం కావటం ల్లేదు "

"ఎందుకవుతుంది? నిజంగా మీరు.... మీరు నన్నే ప్రేమించానని, నన్ను తప్ప ఎవర్నీ పెళ్ళి చేసుకోనని విజయతో చెప్పి... నాలో ఆశలు రేపి, చివరకు ఏమీ తెలియని వారిలా... నాతో ఒక్కమాటైనా చెప్పకుండా ఇంకో అమ్మాయిని పెళ్ళి చేసుకుంటారా!

వాళ్ళు కట్నం బాగా గుమ్మరించి, మిమ్మల్ని కొనేసి ఉంటారు. ఆ డబ్బు మోజులో మీరు ప్రేమించిన ఛాయ.... మనసు నిండా మిమ్మల్నే నింపుకున్న ఛాయ ఒక గడ్డిపోచలా కొట్టుకుపోయిందన్నమాట!

ఛీ! మీతో మాట్లాడాలంటేనే అసహ్యం వేస్తోంది. ఆడపిల్లల మనసుతో ఆడుకునే మీలాంటి.. .

గెటౌట్.. ఐసే యూ గెటౌట్... "హిస్టీరిక్‌గా అరిచింది ఛాయ.

ఆ ఆవేశంలో పరిచిన ఆమె హృదయాన్ని స్పష్టంగా చూడగలిగాడు సుధీర్. ఆమె నోటివెంటే తనను ప్రేమించిందనే సంగతి వినగలిగాడు.

"మేడం. . ఈ లెటర్ చదవండి. కాస్త ఆవేశాన్ని కంట్రోల్ చేసుకోండి." అన్నాడు సుధీర్ ఆమెకో లెటరిస్తూ .

"ఏం అక్కర్లేదు. అందులో ... తను మాటిచ్చిన అమ్మాయినే చేసుకోమని ఏ మరణశాసనమో ఉండి ఉంటుంది. ఇండివిడ్యుయాలిటీ లేని మీలాంటి మనుషుల్ని నేనొక్క క్షణం కూడా భరించలేను. దయచేసి వెళ్ళిపోండి."

"ఛాయా , ప్లీజ్! అది చదివాక కూడా మీ కోరిక ఇదే అయితే తప్పకుండా వెళ్ళిపోతాను."

"... ..."

"ప్లీజ్ ఛాయా "

అయిష్టంగానే ఆ ఉత్తరం విప్పింది ఛాయ. అది చదువుతుంటే ఆమె కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి.

"ఇదేమిటి?" అన్నది అయోమయంతో కూడిన నీరసంతో.

ఒక్కసారిగా ముందుకొచ్చి ఛాయను ఊపిరాడకుండా చేతుల మధ్య బంధించాడు సుధీర్

"దేవీ... లెటర్ చదివావుగా? ఏముందందులో?" అన్నాడు.

"చిరంజీవి సుధీర్‌కు. మీ పెద్దనాన్న ఆశీర్వదించి రాయునది. సుధీర్ అన్నయ్యకు ... తేదీపెళ్ళి, మీ నాన్న ముందుగానే వస్తున్నాడు. నువ్వుకూడా వీలయినంత త్వరగా రావటానికి ప్రయత్నించు లేకుంటే సుధీర్ ఊరుకోడు. వాడు నీకు వేరేగా లెటర్ రాశాడు. అందే ఉంటుంది..."

"అర్థంకాలా ఇంకా? మా పెద్దనాన్నగారి అబ్బాయి పేరుకూడా సుధీరే. శుభలేఖ చూడగానే నీమీద ఓ చిన్న ట్రిక్కు ప్లే చెయ్యాలనిపించింది. ఎంత అడిగినా నువ్వు బయటపడి నీ మనసు ఇదీ అని చెప్పకపోతివి.

నా పెళ్ళి ఛాయతోనే జరుగుతుంది

ఔనూ .. నన్నంతగా ప్రేమిస్తున్నావా?! మనసు నిండా నేనే ఉన్నానా! మరయితే... ఇంత గుంభనంగా దాచుకోట మెందుకో! నన్ను దూరంగా ఉంచి ఊరించాలనా?

ఇప్పుడు దొరికిపోయావ్‌గా?" సుధీర్ కంఠం చిలిపిగా పలికింది. .

అగాధంలోకి జారిపోతున్నాననుకున్న సమయంలో హఠాత్తుగా ఆధారం దొరికి సురక్షితమైన ప్రదేశంలోకి చేర్చినట్లయింది ఛాయకు.


గుండెల నిండా సంతోషం.. .

సుధీర్ కౌగిలిలో నయగారాలుపోతూ "మిమ్మల్నేం చెయ్యాలసలు?" ఉక్రోషంగా అడిగింది ఛాయ.

ఆమె తడి కళ్ళను పెదవులతో తుడుస్తూ "పూర్తిగా నీవాణ్ణి. ఏం చేసుకున్నాసరే." అన్నాడతను.

ఆమె అణువణువూ స్పందనతో కంపించి పోతోంది.... ఆ స్పందనలు.... కళ్ళలో బెదురుతో కూడిన అభిమానం... సన్నగా అదురుతున్న ఎర్రని పెదవులు... ముత్యాల్లా మెరుస్తున్న చిరు చెమటలు...ఎగసి పడుతున్న యవ్వనపు పొంగు..






గ్లూకోజ్ చేరిన కొత్త గ్లూకోన్-సి. మీ బిడ్డను ఉరుకుల పరుగుల ఉత్సాహంతో నింపి ఉంచే, అనుకూలమైన సత్వర శక్తిదాయక ఆహారం.

ఇది, పిల్లలలో పళ్లు, ఎముకలు, శరీర ధాతువుల పెంపుదలకు అత్యవసరమైన విటమిన్-సితో పరిపుష్టమైనది.

ఒక గ్లాసు చల్లని ఐస్ వాటర్‌లో నాలుగు టీ స్పూన్ల గ్లూకోన్-సి కరిగించి, జిల్లనిపించే నారింజ రుచిగల ఉల్లాస పానీయాన్ని తయారుచేయండి, రోజుకు రెండుసార్లు మీ బిడ్డకివ్వండి.



గ్లూకోన్-సి

GLL-1174 R

పడమట సంధ్యారాగం

ఆవేశంతో ఒళ్ళు తెలియలేదు సుధీర్‌కు అతని పెదవు లామెను అందిన
ళ్లా చుంబించసాగాయి. తన వీపుమీద బిగుసుకుంటున్న ఆమె చేతివేళ్ళు .
మొహం నిండా అంటుకున్న కుంకుమ, కాటుక ఛాయలు.. వాటిని చూసి
పెదవులమీద చిరుగా కదిలే హాసరేఖలు....

'సుధీర్' ఆమె కంఠం బరువుగా పలికింది

"చెప్పు ఛాయా... ఏం కావాలి?" అతని స్వరం మెత్తగా... లాలనగా ఉంది

"మీరు. మీరు కావాలి."

"నేను నీ చేతుల్లోనే ఉన్నాను."


"ఇంకా దగ్గరగా."

"చాలా?"

"ఊహూ!" కోకిలలా కువకువలాడుతోందామె.

సుధీర్‌లో నిగ్రహం హద్దులు మీరుతోంది...

అతని పెదవు లామె కంఠం కిందుగా జారి అక్కడ అడ్డం వచ్చిన ఒంపులో
భించినట్లు నిలిచిపోయాయి....



ఒక్కసారిగా తెలివి తెచ్చుకుని దూరంగా జరిగింది ఛాయ.

"ఇది.. ఇదన్యాయం ఛాయా! ప్లీజ్" ఎరుపెక్కిన కళ్ళతో మళ్ళీ ఆమెను
ందుకోబోయాడు సుధీర్.

అతని అర్థింపు. అలకలను, ఆమె లాలింపు. బెదిరింపు స్నిగ్ధంగా
నవేసుకున్నాయి....

చివరికి ఛాయకే విజయం లభించింది. అది సహజం. అతనిలో ఉన్నది
మెపట్ల ఉట్టి కోరికేకాదు.. బాధ్యత, ప్రేమకూడా!

"ఇంకా నే నెన్నాళ్ళు దూరంగా ఉండాలి? ఇప్పుడింక.. ఉహూ! నా
ల్లకాదు." అన్నాడు సుధీర్.

"ఇందుకే మీకు ఇన్ని రోజులబట్టీ మనసులో మాట చెప్పకుండా దూరంగా
న్నాను. ఇప్పుడిహ మీరే... ఈ ట్రిక్కు ప్రయోగించి మీ వేపు లాగేసుకున్నారు
హమొదలు....

మీరు ఆలోచించండి సుధీర్. మనదేం ఎదిగీ ఎదగని వయస్సుకాదు. కాస్త
గ్రహం చూపించకపోతే ఎలా?"

"అదికాదు ఛాయా... మనం ఇప్పుడు పెళ్ళి చేసుకుంటే ఏం? నా జీతం మీద
భార్యను పోషించుకుంటాను నీ జీతం మీ వాళ్ళకే ఉపయోగించు."

"ఒద్దు సుధీర్. ముఖ్యంగా మా అమ్మ అప్పుడు నా సంపాదనమీద
ఆధారపడటానికి ఒప్పుకోదు.. ఇంకెంత . నిండా సంవత్సరం కూడా వెయిట్
చెయ్యక్కర్లామనం..." అనునయంగా అన్నది ఛాయ.

"రోజూ నువ్వు నాకు కనపడాలి." చిన్న కుర్రాడిలా అంటున్న సుధీర్‌ని చూసి
నవ్వుతూ "ఇప్పుడు కనపడ్డం లేదా?" అన్నదామె.

"ఇలా కాదు."

"ఇంకెలా?"

"ఇలా" అంటూ మళ్ళీ చుట్టుకున్నాడతను.

"ఇలా అయితే అయినట్లే. ఒక్క క్షణంలో నువ్వు నా కొంప ముంచేస్తావు
సారీ .. 'నువ్వు' అంటున్నాను. 'మీరు' అని దిద్దుకోండి".

"చిత్తం అలాగే దిద్దుకుందాం కొంప మునిగిపోతేనేం? ఇంచక్కా ఇద్దరం
కలిసి కొత్త కొంప కట్టుకుందాం"

"చాల్లెండి జోక్కు - అమ్మొచ్చేస్తుంది మీరెళ్ళండి. ప్లీజ్ ఇలా ఇద్దరం
ఇక్కడుంటే అసహ్యంగా ఊహించుకుంటారు. నా కోసం.. వెళ్ళరూ!"

"సరే. మరి. రోజూ నువ్వు ఎలాగో ఏదో సమయం చూసుకుని నాతో
మాట్లాడాలి."

"నాలుగు రోజుల కోసారి."

"నయం . సంవత్సరాని కోసారి కాదూ? నీ అనుమతి లేకుండా నిన్నేం
చెయ్యను ఛాయా. ప్రామిస్. రోజూ ఒక్క సారైనా ఇలా నాతో ఆత్మీయంగా
మాట్లాడు. చాలు. సంవత్సరం ఈజీగా గడిపేస్తాను."

"సరే".

నవ్వుతున్న ఆమె పెదవులనోసారి స్పృశించి వెళ్ళిపోయాడు సుధీర్.

* * * * *

"ఇదేమిటే? తలుపులు బార్లా తీసి, మతిలేని దానిలా అలా
పడుకున్నావు?" అంటూ వచ్చింది అన్నపూర్ణమ్మ.

కలలో నుంచి మేల్కొన్న దానిలా తుళ్ళిపడింది ఛాయ.

"కళ్ళెర్రగా ఉన్నాయి. ఒంట్లో బాగా లేదా?" అంటూ ఒంటి మీద చెయ్యేసి
చూసి "వేడిగా ఉందే!" అన్నది అన్నపూర్ణమ్మ.

ఆ వేడి ఎలా వచ్చిందో తనకే తెలుసు!

"నేను టాబ్లెట్ వేసుకున్నాలేమ్మా. నువ్వు ఖంగారుపడకు." అన్నది ఛాయ

"రాజీవ్ ఏడీ?"

"సినిమాకెళ్ళాడు."

"నువ్వేమయినా అను ఛాయా. ఆ అనసూయ గొడవతో వీడు బాగా పాడయి
పోయాడు. తిరుగుళ్ళు ఎక్కువయ్యాయి"

"పోన్లేమ్మా. ఎదిగిన పిల్లాడు. మనం మరీ ఆంక్షలు విధించ గూడదు వాడు
చక్కగా చదువుతాడు. వారానికోసారి సినిమా కెడతాడు. నువ్వూరికే భయపడు
తుంటావు ఏదేదో ఊహించుకుని."

"మీ ఇద్దరూ నాకు రెండుకళ్ళు. ఏకంటికేం జరుగుతుందో అనే నా
దిగులు...."

"నీ రెండు కళ్ళకీ వచ్చిన భయమేంలేదు గానీ... మీ స్వాములోరు
ఏమన్నారు?" అన్నది ఛాయ మాట తప్పిస్తూ.


"నా కష్టాలింకా తీరలేదట. త్వరలోనే తీరతాయట. ఈ లోపలేమైనా
అనివార్య సంఘటనలు జరగొచ్చుట".

"అందుకా నీ భయం? నువ్వట్టి పిచ్చిదానివి. ఎవరిని బడితే వాళ్ళని నమ్మి
మనసు పాడు చేసుకుంటూ ఉంటావు. హాయిగా భగవత్ ధ్యానం చేసుకో రాదూ?
ఈ స్వాములార్లు, దేవుడమ్మల వెనకాల చేతులు జోడించి తిరక్క పోతేనేం?
మనసు ప్రశాంతంగా ఉంటుంది గదా? ఇలాంటి పిచ్చి నమ్మకాలు వదిలెయ్యి."

"ఈ కాలం పిల్లలు దేన్నీ నమ్మరమ్మా. మరీ నాస్తిక వాదం ఎక్కువయి
పోతోంది. చదువులు తెచ్చిన అతి తెలివి తేటలివన్నీ." సాధింపుగా అన్నది
అన్నపూర్ణమ్మ.

"దేముడు లేడని నేనంటున్నానా? ఇలా స్వాములార్లంతా మేమే దేముళ్ళ

రైతు సోదరులకు శుభవార్త



అరుణా వారి ఆధునిక వ్యవసాయ పరికరములతో
మీ భవిష్యత్తును బంగారు బాటగా మలుచు
కోండి. గ్రామీణ నిరుద్యోగ యువకులు
ప్రభుత్వం వారిచే రూపొందించిన
గ్రామోదయ పథకమును వినియోగించు
కోండి. ప్రభుత్వమువారు యిచ్చిన
ఈ సదవకాశాన్ని దేశశ్రేయస్సుకు
వినియోగించండి.

ఇవేగాక మావద్ద

పంట నూర్పిడి యంత్రము
వేరుశనగ నూర్పిడి యంత్రము
మొక్కజొన్నలు వలుచు యంత్రము
బావులనుండి పూడకతీయు యంత్రము
వేరుశనగ వలుచు యంత్రము
మరియు ఎన్నో రకముల మరనాగళ్ళు
మీకు ఏమి కావాలో త్వరగా ఎన్నుకోండి.


పంట నూర్పిడి యంత్రము

50 మంది కూలీలతో చేయు పని
6 గురు కూలీలతో చేయవచ్చును.
5 హెచ్. పి. మోటారుతోగాని
ఆయిల్ ఇంజనుతోకాని నడపవచ్చును.


ARUNA INDUSTRIES

119 B, Kattedan Hyderabad 500252
PHONE. 48107

Manufacturers & Exporters of Agriculture Implements & Machinery



ధర్మపథం



సూర్యదేవప్రశస్తి

వేంకటాధ్వరి అనే మహాకవి తన శ్వగుణాదర్శంతో సూర్యుణ్ణి రించి యిలా చెప్పాడు –

"కృత త్రిదశ పోషణం కృతరథాంగ
సంతోషణం
పిశాచకుల భీషణం పృథుతమశ్చటా
పేషణమ్,
వినమ్ర గదశోషణం విగతవారి
జోన్మేషణం
నమస్కురుత పూషణం నను
నభఃస్థలీ భూషణమ్"

ఈ విస్సు మున్నగు యాగసాధ నాలకు కారణ మగుటవల్ల సూర్యుడు దేవతలకు పోషకుడు. రాత్రి పరస్పర వియోగాన్ని పొందిన చక్రవాకాలకు పునస్సమాగమం వల్ల సంతోషాన్ని కూర్చేవాడు, పిశాచాలకు భయం కలిగించేవాడు, చీకట్లు పోగొట్టే-వాడు, రోగాలను నశింప జేసేవాడు, ముకుళించియున్న తామర పువ్వులను వికసింపజేసేవాడు అయిన సూర్యునికి మ్రొక్క వలెనని దాని తాత్పర్యం.

"దేవు డెక్కడ ఉన్నాడు? ఉంటే ఎందుకు కానరాడు?" అనే వితండ-వాదులకు సూర్యుణ్ణి చూపి "ఇదుగో! ప్రత్యక్ష దైవం" అని సమాధానం చెప్పవచ్చును. "సూర్యుడు సర్వ దేవాత్మకుడని ఆదిత్య హృదయం చెప్తూ ఉన్నది. భగవంతుడగు శ్రీమన్నారాయణుడు సవితృమండల మధ్యవర్తి – అంటే సూర్యమండలం మధ్య ఉంటున్నాడు" అని విజ్ఞు-లంటున్నారు. రాత్రి సమయంలో నిద్రాణమై యున్న జగత్తును మేలు-కొల్పి, జనులు తమ తమ కార్యములను నిర్వహించేటట్లు చేసేవాడు తేజోమయుడైన ప్రభాకరుడే!

"నగాయత్ర్యాః పరో మంత్రః" అని గాయత్రీ మంత్రమే ఉత్తమమైన మంత్రం. అది సూర్య దేవతాకమైనదే! సూర్యస్తుతి రూపమైన ఆదిత్య హృదయాన్ని జపించియే శ్రీరాముడు యుద్ధంలో రావణుని సంహరించినట్లు ప్రసిద్ధి. ఆదిత్య హృదయాన్ని జపించి-నట్లయితే వైద్యులకు అసాధ్యాలయిన రోగాలు నశించగలవని మనవారి విశ్వాసం. ఇందు కెన్నో దృష్టాంతా లున్నవి.

భగవంతుడు సర్వ ప్రాణులకు మేత చేస్తాడు సృష్టిలోని ప్రతి వస్తువూ ప్రాణికి ఉపయోగించేదే! సూర్య-భగవానుడు వర్షానికీ, దానివల్ల ఉత్పత్తి అయే సస్యములకూ కారణ-భూతుడు. అతడు లేకపోతే జగత్తు అంధకారంలో మునిగి పోవడమే కాదు, నశించడం కూడా జరుగుతుంది. ప్రతి నిత్యమూ ఉదయమే స్నానంచేసి, సూర్యునికి నమస్కరించి, స్తుతించడం అవసరం. ఆరోగ్యం వృద్ధి అవుతుంది.

– బులుసు వేంకట రమణయ్య

పడమట సంధ్యారాగం

నటం. మీరంతా వెర్రెత్తినట్లు వాళ్ళ వెనకాల పదీ పదీ దణ్ణాలు పెట్టటం. దంతా ఉట్టి పిచ్చి అంటున్నాను."

"ఆయన నా చెయ్యి చూసి ఉన్నదున్నట్లు చెప్పాడు."

"ఎందుకు చెప్పడూ? నువ్వు ముందుగానే నా కూతురిలాగా.. నా కొడుకి గా అని నీకు తెలియకుండానే చెపుతావు. కాస్త ఊహాశక్తిని ఉపయోగించి, నీ మాటల్నే అనుకూలంగా మలచి, జోస్యంగా చెప్పేస్తారు వాళ్ళు. ఇంతకు ముందు నువ్వే వాళ్ళకు హింటిచ్చావనే సంగతి నీకు తోచదు. ఉన్నదున్నట్లు చెప్పాడే! అని ఆశ్చర్య పడిపోతావు. నీ ముఖ కవళికల్ని బట్టి ఆయన ఇంకాస్త ముందుకెడతాడు....

మీకిదో పిచ్చి, వాళ్ళ కదో వృత్తి."

"నువ్వెప్పుడూ ఇంతే. మొన్నా అంతే, ఆవిడెవరో వెంకటేశ్వర స్వామిని పెళ్ళి చేసుకుని వచ్చి శివాలయంలో విడిది చేస్తే.... ఊరు ఊరంతా వెళ్ళి చూసొచ్చారు ఖర్మ కాలి, ఆరోజు ఆదివారమయి, నువ్వు ఇంట్లోనే ఉండి, నన్ను వెళ్ళనివ్వ లేదు. ఆ స్వామీ ఆవిడను ప్రత్యక్షంగా పెళ్ళి చేసుకున్నాట్ట! ఆ పుణ్యాత్మురాలి దర్శనం కూడా చేసుకో నివ్వలా నువ్వు. పెద్దదాన్ని. నా నమ్మకాలు నావి. నువ్విలా ప్రతి దానికీ నాకు అడ్డురాకు. నీకన్నా రాజీవ్ నయం వాడి కే గొడవా అక్కర్లేదు. నువ్వు వెళ్ళవు నన్ను వెళ్ళనివ్వవు."

ఆ రోజు సంఘటన గుర్తొచ్చింది ఛాయకు.

(ఇంకా ఉంది)




హ్యాపీ బర్త్‌డే. హ్యాపీ ఏనివర్సరీ.
ఒక్కటేమిటి:..అన్నీ సంతోషకరం!

సందర్భం ఏదైనా రసనాతో ఉత్సవ ఉల్లాసం.

రసనా ప్యాక్ విప్పితే చాలు. ఉత్సవ ఉత్సాహం పొంగి పొర్లుతుంది.
చల్ల చల్లటి రసనా మధుర పానీయపు గ్లాసుతో మీ అతిథులకు హార్దిక స్వాగతం పలకండి. తయారుచేయడం ఎంతో సులభం—నిమిషాల్లో తయారు!
రకరకాలుగా మజా ఇస్తుంది. ప్లెయిన్ లేక ఐస్ మరియు చిరుబుడగలతో పొంగే సోడా కలిపి ఎలాగైనా ఇవ్వండి. మజా అద్భుతం. అంతేకాదు.
9 రుచుల్లో లభ్యం, అందరికీ తలా ఒక్కటి. **ఆరెంజ్, పైనాపిల్, లైమ్, కాలాఖట్టా, మిక్స్‌డ్ ఫ్రూట్, రోస్, ఖస్, మసాలా మిల్క్, మసాలా సోడా.**



రసనా ఎంతో ఆదా కూడా. దీనికయ్యే ఖర్చు ఏ స్క్వాష్/సిరప్‌పై పెట్టే ఖర్చులో సగం కంటే తక్కువ. ఎందుకంటే, మీరు ఇంటిలోనే తయారు చేసుకొంటారుగా!



సాఫ్ట్ డ్రింక్ కాంసెంట్రేట్
ఎంతో రుచి
ఎంతో ఆదా
ఇప్పుడు రకరకాల రుచులు

ఇచ్చట కూడా లభ్యం: కువైట్, దుబాయ్, బహారిన్, మారిషస్, కైరో, ఖార్టోమ్, ఉసా: నైరోబి, జెడ్డా, అస్లో, లండన్.

తయారుచేయువారు: **పయోమా ఇండస్ట్రీస్**, అసర్వా, అహమ్మదాబాద్ 380 016.

చిక్కావు చేతిలో చిలకమ్మా!

— ఎ.వి. శేషారత్నం

తప్పిపోయిన లేడి పిల్లలా – అమాయకంగా బెదురు చూపులు చూస్తోందా అమ్మాయి.

పాతికేళ్ళుండవేమో – చేతిలో చిన్న ట్రంకు పెట్టె–

బిగించిన పెద్ద జడ కొసన గులాబీ రంగు ఊలు ముక్క – తల్లో మందారపువ్వు వాడి రాలిపోవడానికి సిద్ధంగా వుంది

పసుపు రాసిన పచ్చని ముఖం మీద కాసంత ఎఱ్ఱ బొట్టు – భయం భయంగా చూస్తున్న పెద్ద కళ్ళతో బొద్దుగా ముద్దుగా ముద్దబంతి పువ్వులాగుంది

రాక్షసిలా అరుస్తూ రైలు ప్లాటుఫారమ్ సమీపిస్తున్న కొద్దీ ఆ పిల్లలో గాభరా బి పి. లా పెరిగిపోతోంది

చాలా సేపట్నుంచీ ఆమెనే చూస్తున్న నరుసు నవ్వుకుంది సుతారంగా– పల్లెటూరు పిల్లయి వుంటుంది. ఒక్కతీ పెట్టె చంకన పెట్టుకుని బెదురు చూపులు చూస్తోందంటే ఇదేదో ఇంట్లోంచి ఉడాయిస్తున్న సరుకయి వుంటుంది. కాస్త హడలగొడితే రంగు బయటపడుతుంది నమ్మించి లేపుకొచ్చిన మగాడు డబ్బూ దస్కంతో ఉడాయించి ఉంటాడు!

వయ్యారంగా నడుస్తూ వచ్చి ఆగింది రైలు.

ముద్దబంతి పువ్వు రైలెక్కనా మాననా అన్నట్టు సందిగ్ధంలో అడుగు ముందుకు కదిపి మళ్ళీ ఆగిపోయింది.

నరుసు మెల్లిగా ఆ అమ్మాయిని సమీపించింది. చేతిలో లాఠీని అటూ యిటూ ఆడిస్తూ గద్దించింది–

'ఏయ్ పిల్లా ఎక్కడికెళ్తున్నావు?'

ఆ అమ్మాయి గాభరా పడిపోయి – బాంబు ప్రేలినట్టులికిపడి చేతిలో పెట్టె దబాలున కింద పడేసింది. పెట్టె డబ డబలాడింది పెద్దగా మూలిగి –

'మరి . . మరి .. మా మావ .... వస్తానన్నాడు ఇంకా రాలేదు .. చెన్న చెన్నపట్నం . పోతున్నాం'

తడారిపోతున్న గొంతుకతో నత్తి నత్తిగా అంది. అమె కళ్ళల్లో అబద్ధం ఆడుతున్న బెదురు స్పష్టంగా పట్టేసింది నరుసు.

అధికారం ప్రదర్శిస్తూ అంది – మీ మావెక్కడి కెళ్ళాడు?'

ముద్దబంతి కళ్ళలో కావేరి కట్టలు తెంచుకుంది బావురుమంది.

'ఇంతక్రితం రైల్లో మావకి ఎక్కువగా పొత్తి కడుపులో నెప్పి వచ్చేసింది. ఈ స్టేషన్లో దిగిపోయాం – మందు కొనుకొస్తానని మావ వెళ్ళి నాలుగయిదు గంటలయింది. మావకి ఏమయిందో?'

ఆలోచనలో పడింది నరుసు. ఆమె కనుబొమలు ముడివడ్డాయి.

'ఏంటో ఈ కాలం ఆడపిల్లలు – కాస్త ఎఱ్ఱగా బుఱ్ఱగా వుంటే బుట్టలో పడిపోవడమే అనుమానించినట్టే అయింది. ఆ మావ అన్న శాల్తీ దీన్ని లేవదీసుకుపోతూ మధ్యలో కడుపు నెప్పి వంకతో డబ్బు కొట్టేసి నట్టేట్లో ముంచి మాయమయ్యాడు. పిట్ట బోల్తాపడి బిత్తర చూపులు చూస్తోంది.'

'ఏయ్ అసలు చెన్నపట్నం ఎందుకు పోతున్నారు?'

ముద్దబంతి తల ఊగించింది. చెవులకున్న రవ్వల దుద్దులు లైటు కాంతికి తళుక్కుమన్నాయి.

'నాకు సినిమా పిచ్చి – మావకి చెన్నపట్నంలో తెలిసినవోళ్ళు బోల్డు మంది ఉన్నారు. నన్ను సినిమాలో చేరిపిస్తానన్నాడు. నా నగలమ్మి చెన్నపట్నం పోతున్నాం –'

మావ మీద అప్పటికే అనుమానం కలిగినట్టుంది ముద్దబంతికి. చెప్పనా వద్దా అనుకుంటూనే విషయం మెల్లిగా బయటపెట్టింది.

అంతే – నరుసు తన అధికార హోదాని బయట పెట్టింది.

"నేనెవరో తెలుసా చిలకా? డూటీ మీదున్న ఆడ పోలీసుని నువ్వు చెప్తున్నది నిజమో కాదో – నీ కేసేదో అనుమానాస్పదంగా ఉంది నడు పోలీస్ స్టేషన్కి"


పోలీస్ స్టేషను అనగానే ఘొల్లుమంది ముద్దబంతి రెండు చేతులూ జోడించింది. ఆమె చెక్కిళ్ళపై ముత్యాలు దొర్లిపోతున్నాయి అవిరళంగా–

'నేను చెప్పినదంతా నిజమేనమ్మా – మా మావ కోసం ఎదురు చూస్తున్నాను. ఈ రైలు ఎటు పోతుందో నాకు తెలీదు నేను ఇంట్లో చెప్పకుండా వచ్చింది తప్పే. ఈ తప్పు కాసి నన్ను మా వూరెళ్ళే రైలెక్కించండమ్మా'–

'అదేం కుదర్దు ఇంకెక్కడి మావ? నీ డబ్బుతో హుష్ కాకి అనేశాడు. నిన్ను ఇంకా కొన్ని ప్రశ్నలు వెయ్యాలి. పద స్టేషన్కి. ఈ మధ్య అన్నీ ఇలాంటి కేసులే. నీ తప్పు లేకపోతే మీ వూరు పంపేస్తాంలే–'

ఏడుపు మొహంతో బిక్కు బిక్కుమంటూ నరుసు ననుసరించింది ముద్దబంతి.

ఆటో స్పీడుగా మలుపులు మీద మలుపులు తిరుగుతూ నిర్మానుష్యమైన భవనం ముందు ఆగేసరికి గుండె ఝల్లుమంది. అనుమానంగా నరుసుకేసి చూసింది.



‘పోలీస్ స్టేషన్ అన్నావు’.

‘దిగవే టక్కులాడీ! లేచిపోయినదానికి ఏదైనా ఒక్కటే – సరైన చోటుకే తెచ్చాను. మళ్ళీ ఏ మొహం పెట్టుకుని ఇంటికెళ్తావు? మీ బాబు రానిస్తాడా? నీ బతుకు తిండికి మొహం వాయకుండా గడిచేలా చేస్తాను పద పద’–

తనేదో వలయంలో చిక్కుకున్నట్టు – నటుసు ‘ఆడ పోలీసు కాదని, తను మోసపోయిందని అర్థమయిన ముద్దబంతి ఏడుస్తూ గింజుకోవడం మొదలెట్టింది.

‘కరీమ్’ – నరుసు కేకకి ఇద్దరు దృఢకాయులు పాడుపడిన భవనంలోంచి బయటికొచ్చారు.

‘దిగవే – నీలాంటి చిలకల్ని పట్టడమే నా పని. ఇవాళ బేరం బాగుంది. అందమైన చిలకవిగదా వెయ్యి రూపాయిలు కిట్టాయి నాకు.’– అంటున్న నరుసు నోట్లో మాటలు నోట్లోనే ఉన్నాయి.

ఆమె కళ్ళు భయంతో వెడల్పయాయి–

ముద్దబంతి జాకెట్లోంచి విజిల్ తీసి గట్టిగా ఊదింది ట్రంకుపెట్టెని కాలితో తన్నింది.


బిల బిలమంటూ పోలీసులు పరిగెత్తుకొస్తున్నారు

‘ఏం చిలకా? నువ్వు ఆడ పోలీసువా? ఈ పేరుతో ఈ ఆర్నెల్లూ నువ్వు ఎన్ని వేలు చేసుకున్నావో నీ చేతే కక్కిస్తాను పద’ – ఇద్దరు పోలీసులు ముద్దబంతికి సెల్యూట్ కొట్టి నరుసును స్వాధీనం చేసుకున్నారు

పక పకమని నవ్వుతూ పాడుబడిన భవనంకేసి దర్పంగా ఠీవిగా అడుగులు వేసింది ముద్దబంతి ఉరఫ్ కల్పన.

అప్పటికే ఆ భవనాన్ని చుట్టుముట్టారు పోలీసులు. ‘యస్ మేడమ్’ అంటూ ఆమె ననుసరిస్తున్న పోలీసులను విస్తుపోయి చూస్తూ అవాక్కయి నిలుచుండిపోయింది నరుసు. □

వేసవి వేడిలో ఆహ్లాదం కల్గించే పేంట్స్ షర్ట్స



వేసవి వేడిలో ఆహ్లాదం కల్గించే పేంట్స్, షర్ట్స్.

ఇక్కడ చూపబడిన వివిధమైన పేంట్స్, షర్ట్స్ వేసవి వేడి నుండి కొంతైనా ఉపశమనం కల్గిస్తాయి. ఎందుకంటే ఈ వస్త్రాలు వేసవికోసం ప్రత్యేకంగా తయారు చేయబడ్డాయి. ఫేషన్లు కూడా వేసవికోసం ప్రత్యేకంగా డిజైను చేయబడినవి.

విమల్ పాలిరిచ్ సూటింగ్స్, విమల్ షర్టింగ్స్‌లో మీకు ఎంచుకొనేందుకు ప్రశస్తమైన శ్రేణి లభిస్తుంది. చూడండి నేడే.

పాలిక్లాస్ షర్టింగ్స్

పాలిరిచ్ సూటింగ్స్








'ఎక్సిక్యూటివ్ ఎక్సలెన్స్ & ఫేషన్ సీన్ సమ్మర్ '85' బుక్‌లెట్ కోసం ఈ కూపన్‌ని పంపండి :
ఎడ్వర్‌టైజింగ్ డిపార్ట్‌మెంట్, రిలయన్స్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నరోడా, అహమ్మదాబాద్ 382 330.

Mudra:B:RTI:2244 TEL



ఊరికి సోగ్గాడు'లో విజయశాంతి. శోభన్‌బాబు

సినిమా విశేషాలు

-జి.వి.జి.

ఎ. వి. ఎం. సమర్పణలో శ్రీ సారధి స్టూడియోస్ వారి చిత్రం

ఏసుక్రీస్తు పటం ముందు నిలబడి జపమాల తిప్పుతూ జపం చేస్తున్నాడు హెడ్ కానిస్టేబుల్ ఆత్మానందం (సత్యనారాయణ) వంటింట్లో అతని భార్య (కాకినాడ శ్యామల) పాత్రలు విసిరికొడుతూ గొణుక్కోసాగింది 'ఛీ – ఛీ ఏం కొంప – ఏం సంసారమో! ఏ పూటకాపూట అన్నీ వెతుక్కోవడమై పోయింది తపేలాలు ఖాళీగా ఉన్నా–జపాలకు మాత్రం తక్కువేంలేదు దేవుడి అనుగ్రహం కోసం అల్లాడటం కంటే ఊళ్లో నలుగురు పెద్దమనుషుల అభిమానం సంపాదించుకుంటే ఈ దరిద్రం తప్పేది ఏమిటో లోకంలో ఎక్కడా లేని నీతి. న్యాయం ఈయన ఒక్కడికే వచ్చింది ధర్మాన్ని రక్షించడానికి తనేదో అవతారం ఎత్తాననని అనుకుంటారు" ఆమె హాలులోకి వచ్చి చూసేసరికి ఆత్మానందం జపం ముగించుకుని యూనిఫామ్ తొడుక్కుంటున్నాడు అతని దగ్గరగా వచ్చి అయ్యా, హెడ్‌గారూ! ప్రొద్దుట్నుంచీ నేనదే పనిగా గొంతు చించుకుని అరుస్తున్నాను అంది

ఆత్మానందం తాపీగా 'ప్రొద్దుటి నుంచా? ఇరవై అయిదు సంవత్సరాలుగా ఇలాగే అరుస్తున్నావ్ చచ్చేదాకా అరుస్తూనే ఉంటావ్ నువ్వు మారవు నేనెంతకన్నా మారను." అన్నాడు

"మీతో పాటు పనిచేసే వాళ్ళను చూసైనా మారండి పక్కింటి పోలీసాయన భార్యకు పన్నెండు పట్టు చీరలున్నాయ్ నా ముఖానికి ఒక్కటైనా ఉందా? మీతో పాటు ఉద్యోగంలో చేరి హెడ్ అయ్యాడు ఏడుకొండలు ఆరు - ఆరు సైకిల్ రిక్షాలు నడిపిస్తున్నాడు రైటర్ రామస్వామికి మూడు ఆటోలున్నాయ్ ఇంతెందుకూ – మీ ఇన్‌స్పెక్టర్‌కు మూడు టాక్సీలు, ఒక లారీ మీరూ ఉద్యోగం చేశారు రేపో మాపో రిటైర్ కాబోతున్నారు ఏం సంపాదించారని?

"సంపాదించానే – చాలా సంపాదించాను తరగని ఆస్తిని ఆత్మతృప్తినీ ఆనందాన్నీ సంపాదించాను వాళ్ళందరూ మనసును చంపుకొని బ్రతుకుతున్నారు నాకు డబ్బు లేకపోవచ్చు కాని, నిప్పు లాంటి వాడని పేరూ,మర్యాదా ఉందే!"

"ఆఁ మహా మర్యాద ఏ వూళ్ళోనైనా నాలుగు నెలలు నిలకడగా ఉన్నారా మీరు? ఏ పెద్దమనిషితోనో పేచీ పెట్టుకోవడం. ఆయన అక్కడ్నుంచి మిమ్మల్ని తరలించడం–ఇలా ఊళ్ళు తిరగడంతోనే సరిపోయింది బ్రతుకు"

పెద్దమనుషులతో నేనెందుకు పేచీ పెట్టుకుంటాను? వాళ్ళ వెధవ పనులు చేస్తే నేను నా

డ్యూటీ చేస్తాను. మా అమ్మా, నాన్నా తెలిసో తెలియకో నాకు ఆత్మానందం అని పేరు పెట్టారు. దాన్ని కాపాడుకుంటే చాలు."

"ఆత్మ మీ ఒక్కరికే ఉందా?"

"అందరికీ ఉందే. కాని, చాలామందికి ఆత్మ స్వార్థం. ఏ కొందరికో అది ధర్మం."

నోరు నొప్పెట్టడం తప్ప ఇక వాగడంవల్ల ప్రయోజనం లేదని గుర్తించిన ఆత్మానందంభార్య వంట గదిలోకి వెళ్ళిపోయింది.

రేలంగి నరసింహారావు దర్శకత్వంవహించే ఈ చిత్రానికి పి. శశిభూషణ్ నిర్మాత.

రవికాంత్ నగాయిచ్ ఛాయ, దర్శకత్వంలో "సూపర్ బాయ్" 3–డి చిత్రం


"ఆధునిక విజ్ఞానానికి, దైవభక్తికి జరిగే సంఘర్షణ ప్రధానాంశంగా ఆర్. కె. ధర్మరాజు రసవత్తరమైన కథను ఇచ్చారు. ఆడియన్స్‌ను మంత్రముగ్ధులను చేసే ట్రిక్ వర్క్ పుష్కలంగా



"మిస్టర్ ఎక్స్"లో సంగీత

ఉంటాయి. జర్మనీ నుండి యారీఫ్లెక్స్ కంపెనీ కంప్యూటరైజ్డ్ ఫోకస్ ఏర్పాటు గల యారీవిజన్ 3–డి కెమెరాను, లెన్స్‌లను ప్రత్యేకంగా దిగుమతి చేసుకున్నాం. దీనికి ఇతర త్రిడి కెమెరాలకు అవసరమైనంత లైటింగ్ అక్కర్లేదు. వీడియో ఎటాచ్‌మెంట్ కూడా ఉంది గనుక తీసిన షాట్ అనుకున్న ఎఫెక్ట్‌లో వచ్చిందో – లేదో ఎప్పటికప్పుడు చూసి తెలుసుకోవచ్చు." అన్నారు ప్రముఖ తాంత్రిక ఛాయాగ్రహణ నిపుణుడు రవి కాంత్ నగాయిచ్. ఈయన దరకత్వంలో "గృహలక్ష్మి" చిత్ర నిర్మాత బి. ఆర్. రెడ్డి నిర్మించే బి. ఆర్. మూవీస్ వారి పై చిత్రంలో సుజాత, శరత్‌బాబు, మాస్టర్ హరి, భీమరాజు, చలపతిరావు, చారుహాసన్, అభిలాష ముఖ్య తారాగణం. రమణ్–మూర్తి సంభాషణలు, ఆత్రేయ గీతాలు, ఎం. ఎస్. విశ్వనాధన్ సంగీతం, నాగరాజన్ శిల్పం, ఆర్. కె. కృష్ణన్ కూర్పు తెరవెనుక హంగులు. "మేలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం," అన్నారు నిర్మాత బి. ఆర్. రెడ్డి.

"విష్ణుచక్రం"లో రాధిక, మోహన్‌బాబు



ఆంధ్రచిత్ర వారపత్రిక

ఛాయా చిత్రాల పోటీ !

(ఫొటోగ్రఫీ పోటీ)

మొత్తం బహుమతులు రు. 3000

మొదటి బహుమతి రు. 1000

రెండవ బహుమతి రు. 750

మూడవ బహుమతి రు. 500


ఒక్కొక్కటీ రు. 250 చొప్పున మూడు ప్రత్యేక బహుమతులు

ముగింపు తేది : 15-6-85

నిబంధనలు

1. పోటీకి నలుపు-తెలుపు చిత్రాలనే పంపాలి. రంగుల చిత్రాలు పంపరాదు. ఛాయా చిత్రాలు తెలుగు సంస్కృతిని ప్రతిబింబింప చేసేవిగా ఉంటే మంచిది. ప్రకృతి దృశ్యాలని కూడా పంపవచ్చు.
2. ఛాయా చిత్రాల సైజు 8''×6''కి మించకూడదు. పోటీకి ఒక్కొక్కరు 3 చిత్రాలకన్నా ఎక్కువ పంపరాదు.
3. పోటీకి పంపే ప్రతి ఛాయా చిత్రం వెనుక వైపు అది తాము స్వయంగా తీసినదేనని హామీ రాస్తూ, దానికి సంబంధించిన సాంకేతిక వివరాలని పేర్కొనడం అవసరం.
4. పోటీలో బహుమతి పొందని ఛాయా చిత్రాలని తిప్పి పంపగోరేవారు వాటితో పాటు తగినన్ని తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామా కల కవరు జతపరిచి పంపాలి. లేకపోతే వాటిని తిప్పి పంపడం సాధ్యం కాదు.
5. బహుమతి పొందని ఛాయా చిత్రాలని తిప్పిపంపే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోడం జరుగుతుంది. కానీ వాటి విషయంలో ఎలాంటి బాధ్యతని స్వీకరించటానికి వీలుకాదు.
6. పోటీకి పంపే ఛాయా చిత్రాలు జూన్ 15వ తేదీకి మా కార్యాలయానికి అందాలి. ఆ తర్వాత వచ్చే వాటిని స్వీకరించడం జరగదు.
7. పోటీకి పంపే ఛాయా చిత్రాలని సంపాదకుడు, ఆంధ్రచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520003 అన్న చిరునామాకి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు. కవరు పైభాగంలో ''ఛాయా చిత్రాల పోటీకి'' అని స్పష్టంగా రాయాలి.
8. పోటీలో తుది నిర్ణయం సంపాదకునిదే. పోటీలో పాల్గొనే వారందరూ దానికి బద్ధులై ఉండాలి.

— సంపాదకుడు



"రక్త సింధూరం"లో — రాధ, చిరంజీవి

ఉషాకిరణ్ మూవీస్ "ప్రేమించు–పెళ్ళాడు"

"బూజు పట్టిన ఛాందస సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతమవ్వాలి. నిర్మల హృదయాలకు మూఢాచారాలు అడ్డుగోడలు కావు– అనే ప్రాతిపదిక మీద అల్లబడిన కథ. సెంటిమెంట్‌తో పాటు హాస్యం కూడా పుష్కలంగా ఉంటుంది," అన్నారు వంశీ. ఈయన దర్శకత్వంలో చెరుకూరి రామోజీరావు నిర్మించే ఈ చిత్రంలో భానుప్రియ, తులసి, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, 'శుభలేఖ' సుధాకర్, రాళ్లపల్లి, వీరభద్రరావు, హేమసుందర్, రాధాకుమారి, వై. విజయ ముఖ్య పాత్రధారులు. పరమనిష్ఠాగరిష్ఠుడైన అవధానిగా సత్యనారాయణ, అతని చాదస్తాలు మార్చడానికి ప్రయత్నించే అత్యాధునిక భావాలు గల యువతిగా భానుప్రియ విలక్షణమైన పాత్రలు నటిస్తున్నారు. గణేశ్‌పాత్రో మాటలు, వేటూరి గీతాలు, ఇళయరాజా సంగీతం. ఎం. వి. రఘు ఛాయ. భాస్కరరాజు శిల్పం, శేషు నృత్యాలు, అనిల్ మల్నాడ్ కూర్పు నిర్వహిస్తున్నారు. 'ఏప్రిల్ 7న

ఇది తెలుగు భాష మాట్లాడే రాష్ట్రమే. ఎందుకు నీకా సందేహం వచ్చింది.



రాజమండ్రిలో షూటింగ్ ప్రారంభించాం. ఆ ప్రాంతాల్లోనే ఒకే షెడ్యూల్లో మే 15కి షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అట్లూరి రామారావు.

శోభన్‌బాబుతో వివేక ఆర్ట్స్ తొలి చిత్రం

"సెంటిమెంట్, హాస్యం కలబోసుకుని రూపొందే కుటుంబ గాథా చిత్రం," అన్నారు బి. వి. ప్రసాద్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పై సంస్థ నిర్మించే చిత్రానికి ఏప్రిల్ 1న పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది. రాజశ్రీ మాటలు, పాటలు రాశారు. సత్యం సంగీత దర్శకుడు. చంగయ్య ఛాయాగ్రాహకుడు. ధవళ చిన్నారావు ప్రొడక్షన్ కంట్రోలర్. 'మన రాష్ట్రంలోనే అందమైన లొకేషన్లలో మే, జూన్, జూలై నెలల్లో మూడు షెడ్యూల్స్‌లో షూటింగ్ ముగుస్తుంది.' అన్నారు నిర్మాత కొడాలి బోసుబాబు.

(63వ పేజీ చూడండి)

సీరియల్
రాగసంధ్య
కాశీనాథుని సువర్చలా దేవి

జరిగిన కథ–15: సంధ్య, మధులు ప్రేమించు కొంటారుకాని పెళ్ళి చేసుకో లేక పోతారు తన చెల్లెలు భవిష్యత్తుకై మధు మాధవిని పెళ్ళి చేసుకొంటాడు అనుకోని పరిస్థితులలో ఇష్టం లేకపోయినా గీత కోసం సంధ్య మధు స్నేహితుడు శ్రీకాంత్‌ను వివాహం చేసుకొంటుంది గీత పెళ్ళి మూర్తితో జరిగిపోయింది మూర్తి మొదటి భార్య రాధ పిచ్చిలో తోయడం వల్ల మూర్తి తల్లి మరణించింది మూర్తి రాధను ఆసుపత్రిలో చేర్పి-స్తాడు మూర్తి, గీత శ్రీకాంత్ ఇంటికి వచ్చారు. ఎంత సర్దుకున్నా సంధ్య మనసు శ్రీకాంత్‌ను భర్తగా అంగీకరించదు ఆమె మధుకి రాసిన ఉత్తరం శ్రీకాంత్ చదువుతాడు సంధ్య మెడలో మాంగల్యం తెంపెయ్య బోతే వారి-స్తాడు శ్రీకాంత్ మూర్తి, గీత ఊర్కు తిరగను వెళతారు సంధ్య మళ్ళీ ఉద్యోగంలో చేరిందికాని అక్కడ వారి సంభాషణలు భరించలేక మానేసింది - సంధ్య మనసు శ్రీకాంత్ పట్ల మృదువుగా మారుతుంది మూర్తి మొదటి భార్య రాధ మరణించింది రాధ మరణానికి తనే కారణం అని తలపోసిన మూర్తి ఇల్లు విడిచి వెళ్ళిపోయాడు గీత తల్లితో బెంగుళూరు వెళ్ళి పోయింది శ్రీకాంత్ సంధ్యను భార్యగా కాకపోయినా ఒక స్నేహితు రాలుగానన్న మసలుకోమని కోరుతాడు శ్రీకాంత్ స్నేహితుడు ప్రకాష్ దగ్గర సెక్రటరీగా ఉన్నది మూర్తేనని తెలుసు కొంటారు మూర్తి, గీతల జీవితం కుదుట పడింది మధు భార్య, బిడ్డతో శ్రీకాంత్ ఇంటికి వచ్చాడు సంధ్య మాన సిక పరిస్థితి, ఆమె పడే ఆవేదన శ్రీకాంత్ మధుతో చెప్తాడు మధు తను అందుకు ఏమి చేయలేని నిస్సహాయుడ్నని అంటాడు

(గత సంచిక తరువాయి)

పగలంతా అందర్నీ తప్పుకుని తిరిగి ఎక్కువ భాగం నిద్ర నటిస్తూ కాలక్షేపం చెయ్యసాగింది సంధ్య మధు భార్యతో వచ్చి నాలుగు రోజులయింది భోజనాల సమయంలో అందరి ముందుకూ రాక తప్పదు శ్రీకాంత్ బలవంతం మూలంగా మధు ఆగిపోయాడు ఆ రోజు మధ్యాహ్నం మాధవి తండ్రి దగ్గరకు వెళుతున్నది ప్రయాణం హడావుడిలో మాధవి ముందు భోజనం చేస్తున్నది హాల్లో సోఫాలో బాబు పడుకుని వున్నాడు తను ఎదురుగా పేపరు చూస్తూ కూర్చుని వుంది పడుకున్న మధు కొడుకు కదిలి పక్కకు తిరిగాడు తిరగటంతో కిందపడ్డాడు పడటంతోనే గుక్కపట్టి ఏడుపు మొదలుపెట్టాడు తనేం చేసింది? ఎదురుగా కూర్చుని గుడ్లప్పగించి చూసిందే కాని వాడ్ని ఎత్తుకోవాలనుకోలేదు గబగబా మధు, మాధవి పరిగెత్తుకొచ్చారు అన్నం తింటున్న ఆ చేత్తోనే మాధవి వాడ్ని గుండెలకు హత్తుకుని సముదాయించింది మధు తన అరచేత్తో గబగబా వాడి తల రుద్దాడు ఒకటే హడావుడి పడిపోయాడు మాధవి పాలు పట్టటానికి వాడిని తీసుకెళ్ళిందీ అప్పుడు మధు ఏమన్నాడు? "నువ్వు మనిషివేనా! పసివాడు కిందపడి ఏడుస్తుంటే చూస్తూ కూర్చున్నావు! అవునులే, నీకు కడుపు తీపేం తెలుస్తుంది?" విసురుగా ఎంత తీవ్రంగా అన్నాడు తనకి రక్తం పొంగి ముఖంలోకి వచ్చింది అప్పుడే లోపలికి వస్తున్న శ్రీకాంత్ ఈ మాటలు విన్నాడు శ్రీకాంత్ చూపులతో సంధ్య చూపులు కలిసినయి శ్రీకాంత్ క్షణంసేపు సంధ్య ముఖంలోకి బాధగా చూచాడు సంధ్య ముఖం అవమానంతో పాలిపోయి వుంది!

"నువ్వు వాడ్ని ఎత్తుకుని వుండవలసింది!" నెమ్మదిగా అని తన ముందు నుంచే నడిచి వెళుతున్న శ్రీకాంత్‌ని చూస్తూ స్థాణువులా నిలబడిపోయింది తను అందరూ తనను చిత్రహింస చేస్తున్నారు తానీ ఓటమిని ఎన్నటికీ అంగీకరించలేదు క్రిందటి రోజు రాత్రి ఏమయింది? అందరూ హాయిగా నిద్ర పోతున్నారు అవును, వాళ్ళకి సమస్యలేమున్నయి? తనకి హృదయం నిండా దిగులే! ఎంతకీ నిద్ర పట్టలేదు దిగులు, ఒంటరితనం తనని పీల్చి పిప్పి చేస్తున్నయి శ్రీకాంత్ చెప్పినట్టు తనేదైనా వ్యాపకం పెట్టుకుంటే బాగుండేది! కాని, ఎందులోకి మనసు పోదు ఈ శూన్యం తనని ప్రతి క్షణమూ ఏదో లోకాలికి నెట్టివేస్తున్నది కింద తోటలోకి వెళ్ళింది వెన్నెల వెలుగు, బ్లూలైట్ల వెలుగు తోటంతా మనోహరంగా వుంది ఎంతో సేపు తను తోటంతా తిరిగింది ఉడుకుతున్న మనసుకి చల్లని గాలి ఆనందాన్నిస్తున్నది పొగడ చెట్టు అరుగు మీద కూర్చుంది తను తెల్లటి చల్లటి ఆ రాళ్ళు శరీరానికి మెత్తదనాన్ని, చల్లదనాన్ని ఇస్తూ అలసిన తనకి శుశ్రూష చేస్తున్నట్టనిపిస్తుంటే పొగడ మానుకి ఆనుకుని కూర్చుంది తను ఉన్నట్టుండి కొద్ది దూరంలో అలికిడి అవుతుంటే గబుక్కున అరుగు దిగి చూట్టూతా తిరిగి చూచింది పొగడకి అల్లంత దూరంలో గుబురుగా పెరిగిన మల్లెపొద వెనకాల మంగి భర్త కౌగిలిలో కరిగిపోతున్నది తన గుండెలు వేగంగా కొట్టుకుంటుంటే ఇంట్లోకి పరుగెత్తింది హాల్లోంచి పరుగులు పెడుతున్న తనకి సోఫాలో మదు ఒళ్ళో మాధవి మైమరచి నిద్రపోవటం కనపడింది సన్నని ఆ వెలుగులో మధు సోఫాలో వెనక్కువాలి కళ్ళు మూసుకుని పడుకుని వున్నాడు అతని ఒళ్ళో తల పెట్టుకుని మాధవి పడుకుని వుంది మాధవిని చూస్తుంటే ఆ క్షణంలో తనకేమనిపించింది? గొంతు పిసికి చంపాలనిపించింది తను నిజంగా అంత పనీ చేస్తుందేమో అన్నట్టు మధు భార్య చుట్టూ ఒక చెయ్యి చుట్టి మరీ పడుకున్నాడు తను చీదరించుకుంటూ పైకి వెళ్ళింది శ్రీకాంత్ ముందు బాల్కనీలో నిలబడి చూస్తున్నాడు అతను తను లోపలికి రావటం గమనించి తన దగ్గరకు వచ్చాడు వివర్ణమై, చెమట పట్టిన తన ముఖంలోకి క్షణం చూచి ఎందుకో చిన్నగా నవ్వాడు తనకి అదోలా అనిపించింది అవమానంగా కూడా అనిపించింది మర్నాడు రాత్రి అందరూ నిద్ర పోయిం తర్వాత సంధ్య తోటలోకి అడుగు పెట్టింది తనకు ఆనందాన్నిచ్చే ఒకే ఒక స్వర్గధామం" ఆకులో ఆకునై, పూవులో పూవునై మధురకవి మధుర గేయంతో కలిసిపోవాలనిపిస్తుంది చూసిన పువ్వే మళ్ళీ చూడాలని, తాకిన రెమ్మే మళ్ళీ తాకాలనీ – ఎన్ని యుగాలైనా ఆ ప్రకృతిలో ఆ ప్రకృతి అందాలకి ప్రతిధ్వనించాలనీ వుంటుందామెకు అంత మైమరపు, అంత ఆనందం, అంత తృప్తి ఇవ్వగలిగిన చోటుగాని, ఇవ్వగలిగిన వస్తువు కాని లేదనిపిస్తుంది ఏ కాలంలోనూ ఆ తోటలో శారద రాత్రే! ప్రతిరాత్రీ పౌర్ణమే! ఆ విధంగా ఆ విద్యుద్దీపాలు అమర్చాడు శ్రీకాంత్ చల్లని గాలి తింటూ – ఆ అందాలన్నీ త్రాగుతూ జీవితం గడిపితే చాలు మరే అదృష్టమూ తానాశించదు! ఇదివరకులా తనా తోటకు కూడా హాయిగా రాలేకుండా వుంది ఏ పొద చాటున ఏ జంట కనపడుతుందోనన్న భయమే! అంత హాయిగా ఒకరినొకరు పెనవేసుకుని నిశ్చింతగా ఎట్లా నిద్ర పోతారో! వాళ్ళకి నిజంగా పరస్పరం ఆత్మార్పణ చేసుకోగల

దివ్యమైన ప్రేమ వుంటుందా! మనసులు అంత విభేదాలు లేకుండా ఏక ప్రవాహంగా కలిసిపోతయ్యా! లేక, కేవలం శారీరక వాంఛల్ని చల్లార్చుకోవటమేనా! మనసు లేని శరీరం ఎక్కడుంది! వాళ్ళు మనః శరీరాలు ఐక్యం చేసుకోగలుగుతున్నారు దీర్ఘంగా నిట్టూర్చింది సంధ్య! ప్రణయం ఎంత వున్నతమైనది! దానిని అందుకోవటం, అనుభవించటం – తనలాంటి పేద వాళ్ళకా! మనసు పేదపడిపోయింది ఈ పేద మనసు ఏది ఆలోచించే స్థితిలోనూ లేదు

"సంధ్యా!" మూసుకున్న కళ్ళు ఉలికిపాటుతో తెరిచింది సంధ్య ఎదురుగా

మధు

"మధూ! నువ్వా! ఈ సమయంలో ' తడబడింది సంధ్య అప్రయత్నంగా ఆమె కళ్ళు మేడ మీద బాల్కనీ వైపుకు తిరిగినయి

"సంధ్యా! నీతో కొన్ని విషయాలు ఏకాంతంగా మాట్లాడాలనుకుంటున్నాను!

సంధ్యకు చర్రున కోపం వచ్చింది

"నాతో నా! ఏం మాట్లాడతావు? నా చెవులు దిబ్బడ పడిపోయినయి మధూ! నువ్వేం చెప్పినా ఇప్పుడు వినపడదు!"

"సంధ్యా! మొదటి నుంచీ నీకు ఆవేశం ఎక్కువే! నన్ను మాట్లాడనీయ్!" అభ్యర్థనగా అన్నాడు మధు మొద్దుబారిన సంధ్య హృదయం అవుననలేదు, కాదనలేదు

"నువ్వు శ్రీకాంత్‌ని భర్తగా ఎందుకు అంగీకరించ లేకపోతున్నావు?'

సంధ్య పకపకానవ్వింది వెంటనే కళ్ళు ఎఱ్ఱబడినయి!

"నేను మనసున్న మనిషిని కాబట్టి – వంచన చేత కాదు కాబట్టి – నేను మహా నటిని కాదు కాబట్టి –"

"మనసు నీకేనా! మనసు అందరికీ వుంది నాకు వుంది – శ్రీకాంత్‌కి వుంది! దాని అసలు స్వరూపం తెలుసుకున్న నాడు అది మనసన బడుతుంది కాని – లేని నాడు దాన్ని గర్వం అనీ, అహంకారం అని, మొండి పట్టుదల అనీ పిలవాల్సి వస్తుంది!"

మధు గొంతు తీవ్రంగా వుంది

"ఓహో! మీరందరూ ఆత్మజ్ఞానన్ని పొందిన మహా జ్ఞానులు నాకా స్థితి అక్కరలేదు ఈ అజ్ఞానంలో ఈ ప్రేమలో ఈ పట్టుదలలోనే నాకు ఆనందం వుంది నా మనసంతా ప్రేమ నిండి వుంది – అక్కడ ఏ విషయానికీ చోటు లేదు తెలిసిందా! అయినా – మధుసూధనరావు గారూ! ఈ వ్యర్థ ప్రసంగం దేనికిట?

వ్యంగ్యంగా అంటున్న సంధ్యను జాలిగా చూసాడు మధు

"సంధ్యా! బంగారం లాంటి భవిష్యత్తును, సుఖసంతోషాలతో, పాపలతో ఆనందమయం కావలసిన జీవితాన్ని ఇట్లా అడవి గాచిన వెన్నెల చేసుకోకు! ప్లీజ్ – జీవితాన్ని అర్థం చేసుకో –

"నువ్వు కంటున్నావుగా – పిల్లా–పాపల్ని – చాలు–

"సంధ్యా! పిచ్చిగా మాట్లాడకు–ప్రశాంతంగా మాట్లాడు నాకు చేతనైతే నీకు సాయం చేస్తాను! నీ మనసులో సమాధానాలు రాక సతమతమవుతున్న ప్రశ్నలకు జవాబులు దొరుకుతయ్యేమో ప్రయత్నం చేస్తాను–

"చేసిన సహాయం చాలు నిర్లిప్తంగా అంది సంధ్య

"సంధ్యా! నీ గురించి కాదు నా బాధ– శ్రీకాంత్ గురించి అతనొక ప్రేమ తపస్వి అతని ఆరాధనకు ఫలం కలగాలి! నీ మూలంగా అతని జీవితం వ్యర్థం, కావటం నేను సహించను!"

"నేను వ్యర్థం చేసుకోమన లేదే! పెళ్ళి చేసుకోమన్నాను– డైవోర్సు తీసుకుందామనుకున్నాను– ఇంకా నీ ప్రాణ స్నేహితుడి కోసం నేను తప్ప ఏం కావాలన్నా చెయ్యటానికి సిద్ధపడుతున్నాను– ఆ స్నేహితుడి కోసం ఈ స్నేహితుడూ, ఈ స్నేహితుడి కోసం ఆ స్నేహితుడూ – గొప్ప త్యాగమూర్తులు–

సంధ్య కళ్ళలో నీళ్ళు చివ్వున బయట కురికినయి మధు కొంత సేపు మాట్లాడలేదు

"నువ్వు అతన్ని పెళ్ళి చేసుకోకుండా వుండవలసింది!' తాపీగా అంటున్న మధుని కళ్ళు పెద్దవి చేసుకుని చూసింది సంధ్య

అవును, నీమాట ఇంకోసారి విని మోసపోయాను!"

ఈసారి మధుకి నిజంగా కోపం వచ్చింది

నా మాట విని నువ్వు శ్రీకాంత్‌ని పెళ్ళి చేసుకున్నావా! అబద్ధం! అసలది నీ స్వభావానికి సహజమైనదేనా! నువ్వు– నీ అంతట నువ్వు కావాలనుకుంటే తప్ప ఏ నీ చెయ్యవు! నువ్వు మొండిదానివి పట్టువిడుపులు లేవు నీకు అంతరాంతరాల్లో ఎక్కడో శ్రీకాంత్ మీద అభిమానం లేకపోతే నువ్వు ఒప్పుకుంటావా! నీ మనసులో ఇంకా ఏవో ఉద్దేశాలు పెట్టుకుని ఈ పెళ్ళికి ఒప్పుకున్నావు? సంధ్యా – ఇంకో విషయం కూడా నిన్ను హెచ్చరిస్తున్నాను మొదటి నుంచీ నువ్వు అతన్ని ద్వేషిస్తూ వచ్చావు! ఒక మనిషి మీద ప్రేమ గాని, ద్వేషంగాని ఎందుకొస్తుంది!

చాల్లే–ఆపు – మనిషి కనపడితే తినేసేటట్లు చూసేవాడు మనిద్దరం పార్కుకి షికారు కెళ్తే గూఢచారిలా పసికట్టి మరీ ప్రత్యక్షమయేవాడు అటువంటి మనిషిని ద్వేషిస్తే దానికేదో కొత్త అర్థాలు లాగుతున్నావు?

"మరి, ఒక రోజెప్పుడైనా రాకపోతే నీ కళ్ళెప్పుడూ నాలుగు దిక్కులూ పరికిస్తుండేవెందుకని? నేనెంత తెలివి తక్కువవాడినైనా ఆమాత్రం గ్రహించగలను రాని రోజు ఎంత ఉగ్గబట్టుకున్నా వెళ్ళిపోయే ముందైనా నువ్వు అడిగేదానివి – గుర్తుందా – ఏం ఇవ్వాళ నీ ప్రాణం రాలేదేం? ఎక్కడో దిలో చ్చావు?" అని సంధ్యా! నీకు తెలియకుండానే అతను నీ మనసులో చోటు చేసుకున్నాడు!



నువ్వు ఆ విషయం బయటకు రానివ్వలేదు దాన్ని లోపల్లోపల అణచి పైకి ద్వేషం అన్న రంగు పూసి చిత్రవిచిత్రంగా అనేక కోణాల నుంచి ఆ చిత్రాన్ని చూసి ఆనందించావు! ఇప్పుడూ అదేపని చేస్తున్నావు!"

"స్టాపిట్ – ఫూలిష్‌గా మాట్లాడకు–" సంధ్య అరుపుకి మధు క్షణం దిగ్భ్రాంతి పొందినా అంతలోనే తెప్పరిల్లాడు


"నేను వున్న మాట – నేను నమ్మిన మాట చెప్పాను నువ్వు అరిచినంత మాత్రాన విషయం మారిపోతుందా! నీకు ఇంకా ఇంకా ఎన్నో చెప్పగలను– ఒకరోజు శ్రీకాంత్‌తో కలిసి మీ ఇంటికి వచ్చాను మర్నాడు మనం పార్కులో కలుసుకున్నప్పుడు నువ్వేమన్నావో తెలుసా! 'నువ్వు శ్రీకాంత్‌ని వెంటబెట్టుకుని తిరుగుతావెందుకు? ఆ డాబూ దర్పం – అతని రూపం, అతను వేసుకునే

రాగసంధ్య

బట్టలు, అతని పక్కన నువ్వు – ఎందుకో బాగుండదు' అన్నావు ఎందుకు బాగుండదని నిన్ను అడగ్గా అడగ్గా చెప్పావు– 'అతను అందంగా ఉంటాడు– గంభీరంగా ఉంటాడు – అతని పక్కన నువ్వు పీలగా తక్కువగా కనపడతావు మీరిద్దరూ కలిసి వస్తుంటే కలిమిలేములు కలిసి వస్తున్నట్లుంటుందన్నావు' – ఆ రోజు నాకు నిజంగా కష్టం వేసింది నీ ఉద్దేశ్యం ఏమిటో తెలియలేదు కాని – నువ్వు నన్నెందుకో చిన్నబుచ్చుతున్నావనిపించింది – మధు ఆగాడు

అయితే, ఇవన్నీ నీ పనిని సమర్థించుకోవటానికి కారణాలుగా చూపిస్తున్నావా"

కాదు, నేను చేసిన పని తప్పయితే కదా సమర్థించుకోవటానికి – సత్యాన్ని బయటపడనీయకుండా క్షణక్షణమూ నువ్వు పేర్చుకుంటూ పోతున్న అజ్ఞానపు, అబద్ధపు ఇనుప పొరలను ఛేదించటానికి చేస్తున్న ప్రయత్నం! నువ్వు – నీకు తెలియకుండానే నీలో ఎక్కడో ఎప్పుడో అతనికి చోటిచ్చావు దానికి ముందు నుంచే మనకు పరిచయం వుంది అతని అంతస్తు, హోదా, నువ్వు అందుకోలేననుకున్నావు – నీకు విరక్తితో కూడిన నిరాశ ఏర్పడింది అతని మీద



నువ్వు అందుకో లేననుకున్న అనురాగం ద్వేషంగా మారి నిన్ను క్షోభ పెట్టింది నిజానికి నీ కోసం అతని హృదయ ద్వారాలు అన్నివైపులా తెరుచుకునే వున్నాయి అది నీకూ తెలియదు అతనూ వ్యక్తం చెయ్యలేదు నాకు సందేహంలోనే వుండిపోయింది నేను ఆలస్యంగా తెలుసుకున్నాను–"

ఆ ప్రశాంత నిశీధి సమయంలో మధు చెప్తున్నాడు, సంధ్య వింటున్నది ఆమెలో అంతకుముందున్న ఉద్రేకం లేదు ఏవో వింత విషయాలు వింటున్నది అంతా కొత్త కొత్తగా వుంది తెలిసిన విషయాల లాగానూ ఉన్నాయి తెలియని విషయాల లాగానూ వున్నాయి వింటున్న కొద్దీ అసహ్యం కలిగించేవిగా వున్నాయి వినాలనిపించేట్టుగా వున్నాయి మధు చెప్తున్నాడు –

సంధ్యా! ప్రణయం గురించి, ప్రేమ గురించి ఇప్పుడు నీకు నేను ఉపన్యాసాలివ్వటంలేదు నిజంగా నిన్ను పెళ్ళి చేసుకుని వుంటే జీవితాంతం మిత్రద్రోహం చేశానన్న చింతలో కుమిలిపోయేవాడ్ని ప్రియురాల్ని పెళ్ళి చేసుకోగలనుగాని, నాకు సోదర సమానుడు, నాకు ఆత్మీయుడు అయిన స్నేహితుని భార్యను పెళ్ళి చేసుకుని భరించగల 'సంస్కారం' నాలో లేదు ఆలస్యంగానైనా నేను అధర్మం నుంచి బయటపడగలిగాను. శ్రీకాంత్ ఎంతో ఉదారంగా నిన్ను నాకు ధారపోద్దామనుకున్నా – అంతకంటే ఉదారంగా నిన్ను స్వీకరించే శక్తి నాకు లేదు అందుకే చెప్తున్నాను అన్నివిధాలా అతను యోగ్యుడు నా కంటే ఎన్నో రెట్లు ఉన్నతుడు విశాల భావాలు కలవాడు నిన్ను మింగేసేట్టు చూశాడని అపవాదు వేస్తున్నావు అనుక్షణం నీ కళ్ళల్లోకి అతను అన్వేషించేవాడు నా మీద నీ ప్రేమను కొలుచుకునేవాడు–" మధు మాటలకి అడ్డు వస్తూ సంధ్య విరగబడి నవ్వసాగింది

మధూ! నీకు భలే ట్రైనింగ్ ఇచ్చి పంపాడే నీ ప్రాణ స్నేహితుడు భలే, చాలా అద్భుతంగా వుంది అతని మీద నా ద్వేషం ప్రేమంటున్నావు అతని అసహ్యకరమైన చూపులు ఆరాధనంటున్నావు–

సంధ్య మధు ముఖంలోకి దీక్షగా చూస్తూ ఆగిపోయింది

ఇద్దరి మధ్యా మాటలు కరువైనట్టు మౌనంగా కూర్చున్నారు

'మధూ! నీతో మాట్లాడకూడదనీ, నీ ముఖం కూడా చూడకూడదనీ – ఎన్నో అనుకున్నాను కాని, చిత్రంగా నువ్వు ఈ సంభాషణలోకి నన్ను దింపావు నేనూ నా అనుమానాలు తీర్చుకుందామనుకుంటున్నాను–' ఆగింది సంధ్య

"నీ అనుమానం నాకు తెలుసు అయినా, అడుగు – చెప్తాను!'

మనిద్దరం కేవలం స్నేహితులం కాదని నా నమ్మకం నేను నీకు గుర్తురానా! ఒకవేళ గుర్తొస్తే నీ భార్య ముఖంలోకి నువ్వు నిష్కల్మషంగా ధైర్యంగా చూడగలవా! నీకు భయం వెయ్యదూ?'

నువ్వు గుర్తురావు అని నేనంటే అది అబద్ధమవుతుంది ఎందుకు గుర్తురావు' మన పరిచయం ఒకనాటిదా! మనం పెళ్ళి చేసుకోవాలనుకున్నాం కదా!"

సంధ్య ముఖం పక్కకు తిప్పుకున్నది

'సంధ్యా! మనం చాలా ప్లేన్‌గా మాట్లాడుకుంటున్నాం నువ్వు ఏ విషయానికి బాధపడకూడదు నిష్కల్మషంగా హృదయం విప్పి మాట్లాడుకుంటే కొన్ని కాకపోయినా కొన్ని సమస్యలైనా పరిష్కారమవుతాయి–

ఆ, ఇంతకీ గుర్తు రావటం కదూ! చెప్పానుగా, నువ్వు నా స్నేహితుడి భార్యగానే జ్ఞాపకం వస్తావు నా పెళ్ళికి పూర్వం మన పరిచయం గుర్తొచ్చి మర్చిపోవటానికి ప్రయత్నం చేస్తాను అయినా, మన మధ్య అంత గుర్తు పెట్టుకుని జీవితాంతం మధురంగా పదిలంగా దాచుకునే సంఘటనలేమున్నాయి కనుక! ఎప్పుడు మనం కలుసుకున్నా బరువెక్కిన గుండెలతో, సమాధానాలు దొరకని ప్రశ్నలతో తల్లడిల్లిపోయేవాళ్ళం మనం తీరిగ్గా కూర్చుని ప్రేమ పాఠాలు వల్లించుకుని, ప్రణయ గీతాలు పాడుకున్నామా! ఆలోచనా పద్ధతిలో, జీవన సరళిలో – మన మన ఆలోచనలు ఒకే రకంగా వుండేవి ఇద్దరం పెళ్ళి చేసుకునే వయసులోనే వున్నాం కనుక సహజంగా చేసుకుందామనుకున్నాం తరువాత పరిస్థితులు ఇంకో దారి పట్టించాయి అందుకని కావాలని అందులోనే, ఆ బాధతోనే క్రుళ్ళి పోవాలనీ నేననుకోను!'

"నీ అంత తేలిగ్గా నేనీ విషయాన్ని తీసుకోలేదు నేను మనస్ఫూర్తిగా నువ్వు కావాలనే అనుకున్నాను సంధ్య తగ్గు స్థాయిలో అంది


నువ్వా అనుకోలేదు సంధ్యా! అనుకున్నట్టయితే శ్రీకాంత్‌ని వివాహం చేసుకునే దానివే కాదు!'

'అవునులే! ఇప్పుడా మాట నువ్వు తేలిగ్గా అనగలవు నువ్వు ఉత్తరంలో రాయలేదూ! నీకు తెలియదు మధూ! గీత భవిష్యత్తు మా వివాహంతో ముడిపెట్టాడతను ఎంత దుర్బుద్ధి కాకపోతే బెదిరించి పెళ్ళి చేసుకుంటాడు!"

'నువ్వు పొరబడుతున్నావు సంధ్యా! బలవంతంగానైనా నిన్ను పెళ్ళికి ఒప్పించమని నేనే అతన్ని ఒత్తిడి చేశాను. అతనెంత బాధపడ్డాడో తెలుసా! శ్రీకాంత్ అమృత హృదయుడు నిన్ను ఆ అమృత ధారలతో అభిషేకం చెయ్యాలనుకున్నాడు నువ్వు తిరస్కరిస్తున్నావు!"

'సరే, కాసేపు నీ మాటే అనుసరిస్తాను! తిరస్కరించటం నా ధర్మం కాదా! అమృత హృదయుడంటున్నావు? కలుషితమైన ఈ మనసుని అతనికెలా అర్పించగలను!'

"ప్రయత్నం చెయ్యి! నీ హృదయాన్ని పదే పదే ప్రశ్నించుకో – అహంకారాన్ని వదిలిపెట్టు, జరిగిన విషయాలన్నీ యథాతథంగా ఆలోచించు దాని మీద


నెస్టమ్ బేబీ సిరియల్
ప్రారంభించేందుకు ఆదర్శప్రాయమైనది
పెరుగుదలకు ఆదర్శప్రాయమైనది
నెస్టమ్: పాలు-పూర్తి పోషక విలువలున్న ఆహారం.
మీ బాబు సుమారు 4 నెలలవాడయ్యేసరికి, కావాలి పాలతోపాటు ఘనఆహారం. పాపాయికి తేలిగ్గా జీర్ణమయ్యేటట్లు, ప్రత్యేక శ్రద్ధతో తయారయిన నెస్టమ్ బేబీ సిరియల్ ని పెట్టడం ప్రారంభించండి. ముందుగా మరిగించి చల్లార్చిన గోరువెచ్చటి పాలతో కలపండి. ఇక, పూర్తి పోషక విలువలున్న ఆహారం సిద్ధమవుతుంది.
పాపాయి ఆరోగ్యంగా, చలాకీగా పెరిగేందుకు తోడ్పడుతుంది.
నెస్టమ్‌తో మీ వంటలు-పాపాయి ఆహారంలో బోలెడన్ని రకాలు
మీ పాపాయి ఎదుగుతున్న కొద్దీ కొత్త రకాలు రుచి చూపించండి.
ఉడికించిన కూరముక్కలూ, పండ ముక్కలూ, పప్పు-పిండిని నెస్టమ్‌తో కలిపి పెట్టండి. బాబు, కుటుంబంలోని వారు తినే ఆహారాన్ని తీసుకోవడం నేర్చుకునేందుకు ఇది తోడ్పడుతుంది.
నెస్టమ్®
రైస్
ఇనుము-విటమిన్లతో కూడినది
పాలలో కలపండి.
Nestlé
Nestum
baby cereal
Rice
ఉచితం
మీ బాబు, తన ఆహారంలో, కొత్త రుచులను కోరుతాడు అందుకని—మీ ఉచిత నెస్టమ్ వంటల పుస్తకం కోసం రాయండి.
నెస్టమ్

L/N/3800 TEL

రాగసంధ్య

మలినమైన ఏ రంగులూ పూయాలని ప్రయత్నం చెయ్యకు క్రమంగా నీ మనోఫలకం మీద నా మూర్తి తొలగిపోయి స్వచ్ఛమైన ఆ మూర్తి రూపం నీ కళ్ళకు సాక్షాత్కరిస్తుంది అకాల మేఘంలా నేను ఆ రూపం మీద

కమ్ముకున్నాను పవిత్రమైన, స్వచ్ఛమైన 'గాలులు వీచాలి ఆ మేఘం తొలగిపోవాలి! నువ్వు ఆ దివ్య ప్రణయాన్ని అందుకోవాలి! శ్రీకాంత్ నీకు పరాయివాడు కాడు ' నీ మనసుని గట్టిగా నిలదీసి ప్రశ్నించు! నువ్వీ ప్రశ్న ఎప్పుడూ వేసుకోలేదు కదూ! నిజంగా శ్రీకాంత్ మీద నీకు ప్రేమ లేదేమో! నీ హృదయమే నీకు సరయిన సమాధానం ఇవ్వగలదు!"

'అమ్మాయిగారూ! బాగా చలిగా వుంది! లోపలకు వచ్చి కూర్చోమంటున్నారు, అయ్యగారు మధుబాబు గారికి ఆరోగ్యం బాగాలేదట రమ్మంటున్నారండి!' రంగన్న నెమ్మదిగా చేతులు కట్టుకుని చెప్పాడు సంధ్య అప్రయత్నంగా పైన బాల్కనీ వైపు చూసింది అక్కడ దీపాలు లేవు

మీ అయ్యగారేం చేస్తున్నారు!" సంధ్య సందేహంగా అడిగింది రంగన్నను

"శానా సేపటి నుంచి అమ్మగారి గదిలోనే పడుకున్నారండి! అయ్యగారికి రెండు రోజుల నుంచీ జ్వరం కదా! ఇప్పుడే పాలు కావాలన్నారు ఇచ్చానండి! పైకి వెళ్ళే ఓపిక లేదుట కిందే పడుకుంటారట–"

'మేం ఇక్కడున్నామని ఎవరు చెప్పారు?

"అదేమిటి? నాతో శ్రీకాంత్ కూడా వచ్చాడు నేనే అతన్ని వెళ్ళమన్నాను సంధ్య ఆశ్చర్యంగా చూసిందతన్ని మధు ఇదివరకటి కంటే కొద్దిగా లావయాడు కొంచెం రంగు కూడా వచ్చింది అంటే, సంతోషంగానే వున్నాడన్న మాట

రంగన్న అక్కడే నిలబడి వున్నాడు మధు అతని వంక చూసి వస్తున్నాం పద – అయ్యగార్ని మందు వేసుకోమను టైమయింది –" అని అన్నాడు

రంగన్న వెళ్ళిపోయాడు

తనకి జ్వరంగా వుందా! ఆశ్చర్యంగా అడిగింది సంధ్య

అవును, నీకు తెలియదా! నిన్న బాగా వుందే అంతకంటే ఆశ్చర్యంగా తెలియనట్టుగా అడిగాడు మధు సంధ్య నుంచి ఏం సమాధానం వస్తుందాని ఆత్రంగా చూచాడు సంధ్య తల వంచుకుంది

'మధూ! నేనే రకంగానూ ఈ ఇంటికి ఉపయోగపడను అన్నం పెట్టి పోషిస్తున్నందుకు చిన్న పనికూడా చెయ్యలేకుండా వున్నాను ఈ డబ్బే ఎవరి మీదైనా ఖర్చుపెడితే ఆయనకి కనీస సదుపాయాలైనా ఎవరైనా చేస్తారు–

"ఛ, అవేం మాటలు సంధ్యా! ఆ దృష్టితో నీకు అన్నం పెట్టి పోషిస్తున్నాడా!"

"అతని దృష్టి ఏదైనా – జరుగుతున్న విషయం అదే కదా!"

'సరేలే, పద! నీకు శుభం జరగాలని కోరుకుంటున్నాను శ్రీకాంత్ నా నోరు నొక్కాడు కాని అతి ముఖ్యమైన విషయం ఇంకోటుంది–'

ఏమిటది?'

"సమయం వచ్చినప్పుడు అవసరమైతే తనే చెప్తాడు!"

మధు లేవబోయాడు


మధూ! ఇంకో విషయం మాధవిని పెళ్ళి చేసుకోవటానికి వచ్చిన అంత బలవత్తర సంఘటన లేమిటి?"

(ఇంకా ఉం



దొరుకుచోట్లు

1 డా పుల్లక్కి స్ట్రీట్, తెనాలి, ఫోన్ 3150, 2 మాకెటి వీరరామయ్య, కోటబాద్రి లేన్, విజయవాడ, ఫోన్ 73567, 3 1-3-166 రాజా మొదలియార్ స్ట్రీట్, కలాసిగూడ, సికింద్రాబాద్, ఫోన్ 76160, 4 కోట శితారామాంజనేయులు & కో, ఒంగోలు, 5 శ్రీరామకృష్ణ ట్రేడర్స్, నంద్యాల, ఫోన్ 544, 6 రఘురామచంద్ర జనరల్ స్టోర్సు, నంద్యాల; 7 గుండా చినవెంకయ్యశెట్టి, 9/11 మెయిన్‌రోడ్, గుంతకల్-515501, ఫోన్. 335; 8 యుజ్జ నాగేంద్రం, గుంటూరు మరియు అన్ని ప్రముఖ కిరాణాషాపులు, 9. ప్రిన్స్‌కో., అన్ని బ్రాంచీలు, కాకినాడ. ఫోన్.4777, 10 చంద్రు నరసింహం 'స్టోన్‌హౌస్‌పేట', నెల్లూరు, 11 అన్నపూర్ణ ట్రేడర్సు 145, అన్నాపిళ్ళె స్ట్రీట్, మద్రాస్ ఫోన్ 23095, 12 యిమ్మిడిశెట్టి రామకృష్ణయ్య & సన్సు, బరంపురం, ఫోన్ 2043, 13 శాంతిలాల్ మన్నిలాల్, యితవారి, నాగపూర్, ఫోన్ 42316, 42340, 14 బాలాజీ ట్రేడింగ్ కంపెనీ, 25, లేక్‌రోడ్, కలకత్తా, ఫోన్.461960.


BOMBAY TILES
In 10 shades.

తరాల అంతరం

నెల్లుట్ల రమాదేవి

కళ్ళు విప్పి చూసేసరికి ఎదురుగా అలారం టైంపీస్ ఆరున్నర చూపించింది సావిత్రికి

బరువుగా రెప్పల నంటిపెట్టుకున్న నిద్రమత్తు ఎక్కడికో ఎగిరిపోయింది అయ్యా బాబోయ్! అత్తగారు ఏం దండకం చదువుతోందో!" అనుకుంటూ లేచి పక్కకు తిరిగి చూసింది గాఢనిద్రలో ఉన్న భర్తకు దుప్పటి సరిగా కప్పి బయటికి వచ్చింది చీర సర్దుకుంటూ

వంటింట్లోంచి అత్తగారి స్తోత్రపాఠాలు వినపడుతూనే వున్నాయి

ఏం నిద్రలో తల్లీ మాయదారి నిద్రలు! బారెడు పొద్దెక్కే దాకా మంచం దిగకపోతే మహాలక్ష్మి ఉండాల్సిన నట్టింట ఇనుప గజ్జెల తల్లి నాట్యం చేయదూ! మేమూ చేశామమ్మా సంసారాలు! ఏ యామురాత్రికి లేచి ఇల్లూ వాకిలీ ఊడ్చి, అలికి, కళ్ళాపు జల్లి ముగ్గులు పెట్టాకే తెల్లవారేది ఇప్పటి కాలమే వేరు తల్లీ – ఝాము పొద్దెక్కే దాకా మొగుడి పక్క వదల్లు సాని పాపల్లాగా.

ఇలా సాగిపోతూనే వుంది రాంబాయమ్మ వాక్ప్రవాహం ఇలాంటి మాటలు వినీవినీ అలవాటయి పోయాయి సావిత్రికి. అసలు తను రోజూ అత్తగారు లేవక ముందే నాలుగ్గంటలకే లేచి పని చేసుకుంటుంది. నిన్న రాత్రి ఆవిడే రామాలయంలో పురాణ కాలక్షేపానికని వెళ్ళి పదకొండు గంటలకు తిరిగి వచ్చింది ఆవిడ వచ్చేలోగా తను నిద్రపోతే ఇంకేమన్నా వుందా? తలుపు కొట్టగానే తీయకపోతే ఒకసారి ఎంత గొడవ చేసిందని? ఆ భయంతోనే నిద్ర వస్తున్నా బలవంతంగా ఆపుకుంటూ కూర్చుంది తీరా పడుకునే సరికి పన్నెండయింది ప్రొద్దున తొందరగా మెలకువ రాలేదు. అదేమంత ఘోర అపరాధమని



అంత నీచంగా మాట్లాడుతోంది? అయినా తనేమైనా యంత్రమా? అక్కడికి ఉదయం లేచింది గగ్గర్నుంచీ రాత్రి పడుకునే వరకు క్షణం తీరిక లేకుండా పని చేస్తూనే వుంటుంది

ఎంత పాపం చేసుకున్నానో, ఈ కొంపలోకి వచ్చి పడ్డాను" బాధగా అనుకుంది సావిత్రి

రాంబాయమ్మది ఉత్త నోటి దురుసు స్వభావం దానికి తోడు కొడుకు పుట్టగానే భర్త పోయి అతని అన్నదమ్ములు ఆవిడ్ని మోసం చెయ్యడానికి ప్రయత్నిస్తే అష్టకష్టాలు పడి తన వంతు ఆస్తి దక్కించుకోవడంలో - అహంకారం, దాక్షిణ్యం బాగా అలవడ్డాయి సావిత్రి పెద్ద కుటుంబంలో పుట్టింది రాంబాయమ్మకు సూర్యం ఒక్కడే కొడుకనీ బుద్ధిగా వ్యవసాయం చేసుకుంటున్నాడని విని సావిత్రికి అంతకంటే మంచి సంబంధం తెలేక సూర్యానికిచ్చి పెళ్ళి చేసారు ఛామనఛాయగా వున్నా సావిత్రిది మంచి కళగల ముఖం పైగా పనిపాటా బాగా వచ్చు వినయ విధేయతలకేమి తక్కువలేదు చెప్పినట్టల్లా వినే కోడలు రావడంతో ఆనందించడానికి బదులు ఆమెను రాచి రంపాన పెట్టడం అలవాటయింది రాంబాయమ్మకు

చేతిలో చెంబు పట్టుకుని ఎంతసేపు నిలబడ్తావే గోడలాగా? త్వరగా ముఖం కడుక్కో. నా ఖర్మ! ఇంత జాడ్యం మనిషి అయిన కోడలు రావాలని రాసుందేమో నా నొసట! గొణుక్కుంటూ వెళ్ళింది రాంబాయమ్మ

'నీ ఖర్మ కాదు ఇదంతా నా ఖర్మ మనసులో అనుకుంది సావిత్రి

ఆ రోజు ఉదయం నుంచి ఒంట్లో జ్వరంగా వుందని పడుకుంది రాంబాయమ్మ. అప్పుడప్పుడు ఇలా దొంగ నుస్తులు ఆవిడకు మామూలే అయినా మంచంలో పడుకొని వుండే తన గొడవకు ఇల్లూ వాకిలి ఒకటి చేసింది

పడుకుంటే కాస్త మందు తెప్పించే దిక్కు కూడా లేదీ కొంపలో అదే పెళ్ళానికయితే ఈ పాటికి నలుగురు డాక్టర్లు ఇంటికి వచ్చేవారు అన్నారా పెళ్ళాం బెల్లం తల్లి అల్లం అని ఈ ముసలి ముండ ఛస్తేనేం?"

సూర్యం డాక్టర్నడిగి మందు తెచ్చేలోగా సావిత్రికి వినిపించేటట్టు గొణుగుతూనే వుంది మధ్యాహ్నానికల్లా జ్వరం పూర్తిగా తగ్గింది అయినా నీరసం నటిస్తూ పడుకునే వుంది.

సాయంత్రం సావిత్రిని సినిమాకు వెళదాం తయారుగా వుండమన్నాడు సూర్యం

అమ్మో! ఇంకేమన్నా ఉందా! అత్తయ్యకు జ్వరం ఇప్పుడు సినిమా కెళ్తే ఏం బావుంటుంది' అంది సావిత్రి

"జ్వరమేమీ లేదని చెప్పాడుగా!, అయినా చేతనవుతుందంటే తనను కూడా తీసుకెళదాం ఆ సినిమా ఇవాళే ఆఖరు అసలు నేనొక్కడ్ని వెళ్ళి చూసి రాగలను కానీ, నువ్వు కూడా చూస్తావని రమ్మంటున్నాను' అన్నాడు సూర్యం


సావిత్రికీ వెళ్ళాలనే వుంది ఎప్పుడూ పని– పనీ విసుగ్గా ఉంది కూడా. అలా ఎటైనా వెళ్తేనన్నా మనసు బావుంటుందనుకొని తయారు అయింది

రాంబాయమ్మను అడిగితే రానంది మనసులో వెళ్ళాలని వున్నా పొద్దుట్నుంచీ పడుకుని ఇప్పుడు సినిమా కనగానే వెళితే ఏం బావుంటుంది అనుకుంది తీరా కొడుకూ, కోడలూ వెళ్తున్నామని చెప్పేసరికి ముఖం గంటు పెట్టుకుని ఏమీ మాట్లాడలేదు

సినిమా చూసిన ఆనందంలో ఇంటికి వచ్చిన సూర్యం, సావిత్రిలకు మంచంలో దుప్పటి కప్పుకుని వణుకుతూ పడుకున్న రాంబాయమ్మ కనిపించింది.

"ఏమయిందమ్మా! మళ్ళీ జ్వరం వచ్చిందా?" సూర్యం అడిగాడు.

"నేనేమైతే నీకేంలె నాయనా! వెధవ ప్రాణం పోయినా బావుండేది. నా గురించి బాధపడే వాడివయితే వెళ్ళేవాడివా? అయినా అడ్డాల నాడు బిడ్డలు గానీ అని ఊరికే అన్నారా? ఇదంతా నా



తలరాత ఆ మారాజుతో బాటు ఆనాడే పోయి వుంటే ఈ తిప్పలు వుండేవా? "ముక్కు చీదుతూ సావిత్రి కేసి తిరిగింది.

"అయినా ఇవేం టక్కులాడి వేషాలే? వాడు రమ్మనగానే వెళ్ళడానికి నీకు సిగ్గెలా లేకపోయింది? మా కాలంలో పగటిపూట మొగుడి ముఖం చూస్తేనే ఎంతో తప్పుగా ఎంచేవారు ఇప్పటాళ్ళకి సిగ్గూ, ఎగ్గూ లేకుండా పోతున్నాయిలే! మొగుడ్ని కావిలించుకుని ఏకవికలూ, పకపకలూ – హూ ! మా కాలంలో అత్త అంటే ఎంత భక్తి! వణికి చచ్చిపోయే వాళ్ళం. ఇప్పుడో అత్త మాటంటేనే విలువ లేదు. పాడు కాలం" గబగబా అంటూనే వుంది.

సినిమా చూసి వచ్చిన ఆనందమంతా ఎగిరి పోయింది సావిత్రికి "ఛీ! ఏం బ్రతుకు తనది? ఒక సినిమాకు వెళ్ళే స్వతంత్రం కూడా లేకపోయాక ఎందుకీ బ్రతుకు?" అనుకుంది.

ఆ తరువాత వారం రోజులకు దీపావళి పండుగ వచ్చింది. పంట తాలూకూ డబ్బు రాగానే సూర్యమే బజారుకెళ్ళి తల్లికీ సావిత్రికీ కొత్త చీరలు తెచ్చాడు. తన తెల్ల "జరీ చీరను చూసుకుని మురిసిపోయిన రాంబాయమ్మ సావిత్రికి తెచ్చిన చీర చూడగానే ముఖం చిట్లించింది. నెమలి పింఛం రంగు చీర నిండా జరీ బుటాతో, కింద పెద్ద బార్డర్‌తో ఎంతో అందంగా వున్న ఆ చీరను చూసుకుని మురిసి పోతున్న సావిత్రిని చూసి మూతి మూడు వంకర్లు తిప్పింది.

"ఎందుకురా సూర్యం ఇప్పుడు అంత ధర పెట్టి ఇలాంటి చీర కొన్నావు? ఏదో ఇలాంటిదే దానికీ తేలేక పోయావా? అయినా సావిత్రి మాత్రం బయటికి వెళ్ళేదా ఏమైనానా? ఇంట్లో వుండే వాళ్ళకు అంతంత చీరలు మాత్రం ఎందుకు? దానికేం? మహారాణిలా ఇంట్లో కూర్చుని నువ్వు తెచ్చినవన్నీ కట్టు-కుంటుంది. ఎక్కడి నుంచీ వస్తుందీ అన్న ఆలోచనుంది గనకనా?" అంది కొడుకుతో.

సావిత్రికి మనసు చివుక్కుమంది. ఒక్క చీర కోసం అంత రాద్ధాంతం చేస్తుందేమిటి ఈవిడ? అసలు కోడలు అంటే ఒక మనిషే కాదు ఈవిడ దృష్టిలో. ఎప్పుడూ బాధ పెట్టడానికి కోడలు ఓ సాధనం అనుకుంటుందేమో? తనను ప్రేమగా చూసుకుంటే తను మటుకు ఇప్పటిలా భయంతో కాక భక్తితో గౌరవంతో ఎంత బాగా చూసుకునేది ఆవిడని? ముందు ముందు తనకు కోడలు వస్తే మాత్రం ఇలా బాధ పెట్టకూడదు. ఎంతో ప్రేమగా చూసుకోవాలి అనుకుంది సావిత్రి.

★ ★ ★ ★

కాఫీ డికాషన్‌లో పాలూ, పంచదారా కలిపి రెండు కప్పుల్లోకి పోసింది సావిత్రి. కొడుకూ, కోడలూ అప్పుడే లేచినట్టున్నారు వాళ్ళకు కాఫీ ఇవ్వాలని ఆవిడ తొందర. మళ్ళీ త్వరగా వంట చేయాలి. టైం చూస్తే ఎనిమిదయింది తొమ్మిది కల్లా కొడుకూ, కోడలూ ఆఫీసుకు వెళతారు. వెళ్ళేవరకు వంట చేయాలి.

కాఫీ తీసుకుని గది వరకూ వెళ్ళింది సావిత్రి. లోపల కొడకూ, కోడలూ నవ్వుతున్నారు.

"యూ నాటీ" అంటోంది సుధ కిలకిలా నవ్వుతూ.

"సుధా! కాఫీ తెచ్చాను. తీసుకెళ్ళమ్మా" అని బయట్నుంచి కేకేసింది సావిత్రి.

ముఖం అప్రసన్నంగా పెట్టుకుని బయటికి వచ్చి కాఫీ కప్పు లందుకుని మళ్ళీ లోపలికెళ్ళింది సుధ. తను వాళ్ళను డిస్టర్బ్ చేసినందుక్కాబోలు అని నవ్వుకుంది సావిత్రి.

భర్త పోయిన ఏడాదికే కొడుక్కు ఉద్యోగం వచ్చింది. అత్త అంతకు చాలా ఏళ్ళ క్రితమే పోవడంతో ఇక ఊర్లో ఉన్న ఆస్తిపాస్తులు అమ్ముకుని వచ్చి ఇక్కడే ఇల్లు కొనుక్కుని స్థిర-పడ్డారు. కూతురు పెళ్ళి సూర్యం ఉండగానే చేశారు. కొడుకు రవిని పూర్తి స్వేచ్ఛగా పెంచింది సావిత్రి. అందుకే సుధది కులాంతరమైనా కొడుకు ఇష్ట-

శ్రీమతి పుణ్యశీలా ప్రసాద్ ఇంగ్లాండ్ పర్యటన



ప్రముఖ రచయిత్రి శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్ ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ వారి పనుపున ఆరు వారాల పర్యటన నిమిత్తం ఏప్రిల్ చివరి వారంలో ఇంగ్లాండ్ వెళ్తున్నారు. భారతీయ సంస్కృతి, సాహిత్యాలపై ఆమె అక్కడ అనేకచోట్ల ప్రసంగిస్తారు. ఈమె రచించిన అనేక సీరియల్ నవలలు, కథలు, నాటికలు వివిధ పత్రికలలో ప్రచురింపబడి పాఠకుల ఆదరణని పొందాయి.

శ్రీమతి పుణ్యశీలా ప్రసాద్‌తో పాటు ఆమె భర్త, ప్రముఖ విద్యావేత్త, బరోడాలోని భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీ ఎం. వి. ప్రసాద్ కూడా ఇంగ్లాండ్‌లోని నార్తాంప్టన్ షైర్ ఎడ్యుకేషనల్ అథారిటీ వారి ప్రత్యేక ఆహ్వానంపై ఆరు వారాల పాటు ఇంగ్లాండ్‌లో పర్యటిస్తారు.

ఇంగ్లాండ్ పర్యటన అనంతరం ఈ దంపతులిద్దరూ ఫ్రాన్స్, బెల్జియం, హాలెండ్, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్ మొదలైన దేశాలని సందర్శించి జూన్ చివరి వారంలో స్వదేశానికి తిరిగి వస్తారు. □

పడ్డాడని సంతోషంగా పెళ్ళికి ఒప్పుకుంది. కొడుకూ, కోడలూ ఇద్దరూ ఉద్యోగాలు చేసేవాళ్ళు కావటాన ఇంటి పనంతా దాదాపు సావిత్రే చేస్తుంది. కొడుకూ, కోడలూ అన్యోన్యంగా ఉంటే చూసి సంతోషించడమే తప్ప ఏనాడూ కోడల్ని పల్లెత్తు మాట అనదు. ఇరుగుపొరుగు వాళ్ళంతా అదృష్ట-మంటే సావిత్రమ్మగారి కోడలిదే అనుకుంటుంటారు

కానీ సావిత్రికి ఏ మూలో కాస్త బాధ తను ఎంత చనువిచ్చి ప్రేమగా చూసినా సుధ అందుకు తగ్గట్టుగా ప్రవర్తించదని. తన అత్తగారు చాలా మంచిదని ఆవిడ లాంటి అత్తలు ఎంతో అరుదని గుర్తించనట్టే ఉంటుంది.

"అన్నం రెడీ అయిందా అత్తయ్యా!" అంటూ వచ్చింది సుధ. తనూ తయారయి వెనకే వచ్చాడు రవి.

"పూర్తయింది. ఒక్క నిమిషంలో వడ్డిస్తాను. కూర్చోండి" అంది అన్నీ తెచ్చి టేబిల్‌పై సర్దుతూ.

"ఎందుకు లెండత్తయ్యా! మేమిద్దరమూ వడ్డించుకుని తింటాంలెండి" అంది సుధ.

"ఫర్వాలేదమ్మా! నాకు మాత్రం వేరే పనేముంది కనుక" అంటూ తనే వడ్డించింది సావిత్రి ఇద్దరికీ.

తరాల అంతరం

ఆ సాయంత్రం రవి తల్లితో "అమ్మా! ఎల్లుండి మా మేరేజ్‌డే హోటల్లో అరేంజ్ చేయాలను-కుంటున్నాం" అని చెప్పాడు.

"లంకంత ఇల్లు పెట్టుకుని హోటల్లో ఎందుకురా నాయనా? ఇంట్లోనే చేసుకోండి కావల్సిన ఏర్పాట్లన్నీ మనమే చూసుకోవచ్చు" అని కొడుకును ఒప్పించింది సావిత్రి.

మేరేజ్‌డే రోజు పొద్దున్నే కొడుకూ, కోడల్ని పిలిచి తను కొన్న బట్టలు ఇచ్చింది సావిత్రి "నిన్ననే బజారుకు వెళ్ళి కొనుక్కు వచ్చాను. ఈ చీర ఇవాళ కట్టుకో సుధా" అంది.

"ఇప్పుడెందుకత్తయ్యా! అయినా ఇవాల్టి ఫంక్షన్‌కని నేను వేరే చీర కొనుక్కున్నాను. ఫంక్షన్‌కు ఈ చీర ఏం బావుంటుంది? ఇంకెప్పుడైనా కట్టుకుంటా లెండి!" అంటూ ఆ చీరను బీరువాలో పడేసింది సుధ.

సావిత్రి మనస్సు చివుక్కుమంది.

* * *

ఆ రోజు ఆదివారం కావడంతో సుధా, రవీ ఇంట్లోనే ఉన్నారు. మధ్యాహ్నం భోజనం చేశాక కాసేపు నడుం వాల్చింది సావిత్రి కొడుకు గదిలోంచి మాటలు విన్పిస్తున్నాయి.

"మీరెన్నయినా చెప్పండి 'మీ అమ్మగారి వరస నాకేమీ నచ్చడం లేదు ప్రతి దానికీ ఆవిడకు నచ్చినట్టే చేయాలంటుంది. ఆవిడ కాలానికీ ఇప్పటి కాలానికీ బోల్డు తేడా ఉందని గ్రహించక పోతే ఎలా? ఇద్దరం కల్సి సర్దాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేద్దామంటే తన చేతుల్తో వడ్డిస్తేనే తృప్తి అంటుంది. నా బట్టలు కూడా ఆవిడ సెలక్షనే అయితే ఇక ఎలా చచ్చేది? మొన్నటి చీర ఎంత దరిద్రంగా ఉందో చూసారా? మొన్నటికి మొన్న మన ఫ్రెండ్సుందర్నీ పిలిచి హోటల్లో పార్టీ ఇద్దామను-కుంటే ఇంట్లోనే జరగాలని పట్టుబట్టింది. ఇంకో మూడేళ్ళ దాకా పిల్లలు వద్దనుకున్నామా? ఇక ప్రతివాళ్ళ ముందూ సుధ నా కెపుడు మనవడ్నిస్తుందో అంటూ వుంటుంది. అక్కడికి నాకు వేరే పనేమీ లేనట్టు ఐ కాంట్ బేర్ దిస్ ఎటాల్ ఈ రోజుల్లో పెళ్ళి కాగానే ఎవరికి వారు వేరే కాపురాలు పెడుతున్నారు మనం తప్ప. మీరేమో చెబితే వినరు. మనం కూడా వేరే ఇల్లు తీసుకుని ఉందాం. ఏమంటారు?" అది సుధ గొంతు.

"ఉష్! ఊరుకో సుధా! అమ్మ వింటే బాధపడుతుంది. ఈ వయసులో అమ్మ ఒకర్తీ విడిగా ఎలా వుంటుంది? అయినా మనిద్దరం ఉద్యోగాలు చేస్తూ హాయిగా వుంటున్నామంటే ఇంట్లో పనంతా అమ్మ చేస్తుండబట్టే కదా! లేకపోతే ఎంత కష్టమవుతుందో ఆలోచించు రేపు మనకి పిల్లలు పుడితే అమ్మ లేకపోతే నీకే ఎంత కష్టమవుతుందో తెల్సా?" అంటున్నాడు రవి.

వింటున్న సావిత్రి గుండె వెయ్యి ముక్కలయింది. తను అత్తగారి చేతుల్లో అష్టకష్టాలు పడి తిరిగి ఆ బాధలు తన కోడల్ని పెట్టకూడదని ఎంత అపురూపంగా చూసుకుంటోంది? తన మంచితనం తన కోడలుకు తెలియడమే లేదు. తను ఇప్పుడు సుధనెలా చూసుకుంటోందో, అప్పుడు తన అత్త తనను అలా చూసుకుంటే ఎంత బావుండేదో అనుకునేది. తను ఆదర్శవంతురాలైన అత్త అనుకుంది. కానీ సుధ అలా అనుకోవడం లేదు సుధ దృష్టిలో తను పాతకాలం అత్తే. పైగా పాత అలవాట్లు, పిచ్చి సెంటిమెంట్లతో కోడల్ని బాధించే అత్త తను సుధ దృష్టిలో మంచి అత్త అనిపించుకోవాలంటే తను ఇంకొక తరం ముందు ఆలోచించగలగాలి. అది తను ఈ జన్మకు చేయలేదు. అంటే సుధకు తను ఎప్పుడూ నచ్చదు. హు! ఒక తరానికీ మరో తరానికి ఎంతటి వ్యత్యాసం? అటు కోడలుగానూ, ఇటు అత్తగానూ బాధపడ్డ సంధియుగంస్త్రీ తాను! సావిత్రి నిర్లిప్తంగా నిట్టూర్చింది. □

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

సి. వి. ఎస్. రామగుండం.

★ నేను విధిచేత చిన్నప్పుడే ఉద్యోగం చేయడం జరుగుతూంది నేను మా మేనమామ కూతుర్ని ప్రేమిస్తున్నాను కాని ఆమె చదువుకుంటూంది నన్ను ప్రేమిస్తుందా అని ప్రేమకి విద్యార్హతలు అవసరమా?

● డిగ్రీలు డబ్బిచ్చి కొనుక్కో గల యీ రోజుల్లో మీరింత చదువుకో లేదని బాధ పడ్డం– విడ్డూరంగా వుంది సూటిగా ఆమెనే అడగండి నిరుద్యోగి అయిన చదువుకున్న వాడిని చేసుకుంటావా? ఉద్యోగం వున్న చదువుకోని నన్ను చేసుకుంటావా అని తెలివైన పిల్ల అయితే– నిన్నే చేసుకుంటాను– ప్రైవేటుగా పరీక్షలకి కట్టడం ప్రారంభించు అంటుంది

సి. హెచ్. జి. కాశిబుగ్గ.

★ సిస్టర్, ఒకరిని ప్రేమించి, యింకొకరికి ప్రేమలేఖలు రాసి, ఇంకొకరిని పెళ్ళాడే స్త్రీ విషయంలో మీ అభిప్రాయం

● పూర్వం సినిమాల్లో యిలాంటి ఆడది వాంప్ అయి– చివరికి పశ్చాత్తాప పడి చచ్చేది కాని ఈ రోజుల్లో సినిమాల్లో– హీరోయిన్లు కూడ యీ పని చేసుఖున్నారు– అందుకే చెప్పలేకుండా వున్నా

ఎమ్. ఎస్. పి విజయవాడ.

కె రా గారూ, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు కోని రూపు రేఖలు మార్చిందే ఎన్నికలలో అది గెలవడం సాధ్యం కాదని మీరు ముందే చెప్పిన జోస్యం నిజమైనందుకు అభినందిస్తున్నాను

● ఆంధ్రలో అప్పట్లో వెళ్ళిన ఏ కాంగ్రెసు నాయకుని మాటలూ చేష్టలూ విన్నా – యీ సంగతి ఎవరేనా చెప్పి వుండేవారు నోరు పారేసుకుని సీట్లు పారేసుకున్నారు–

ఎమ్. ఎస్. బి. మచిలీపట్నం.

★ మీ శీరికను ఎప్పటి నుంచో కంటిన్యుయిస్ రీడర్ని సైకాలజీలో ఎంతవరకు చేశారో గాని ప్రశ్నలు వేసే వారి మనసుని అర్థం చేసుకుని తగిన సమాధానం యిస్తారు బహుశా యిప్పటికి ఎంత మంది మనసులను కడిగారో

● నేను పొలిటిక్సు హిస్టరీ చదివినదాన్ని సైకాలజీ తెలియదు గాని మనుషుల తత్వాలు పరిశీలించడం గమ్మత్తుగా వుంటుంది నాకు ఒకరు నడిచినట్లు యింకొకరు నడవరు ఒకరి మాట తీరుకీ యింకొకరికీ పోలిక వుండదు ప్రకృతి, తత్వం యివన్నీ – చూస్తుంటే నాకు బాగుంటుంది మనుషులని తెరచిన పుస్తకంలా చదవలేను వాళ్ళు నాకే గోతులు తవ్వినా తెలుసుకోలేను అయినా – నేను మనిషిని ముందు నమ్ముతాను నా నమ్మకం వమ్ము అయినప్పుడే – నా అభిప్రాయం మార్చుకుంటాను

ఎం. డి. ఏ. ఇల్లెందు.

★ అక్కయ్యా క్షుద్ర సాహిత్యం పెరిగి పోతోంది దానిపై మీ అభిప్రాయం?

● నేను చదవను నన్నెవరూ చదవమని బలవంత పెట్టలేదు ఇష్టం లేకపోతే చదవకండి

రఘురామ్. మద్రివాడ.

★ మీ అమ్మాయి లౌ మేరేజి చేసుకొని ఆశీర్వాదం కోసం వస్తే

● మీ కాస్త మద్రివాడ వాతావరణం వెర్రి పుట్టించింది కాబోలు లౌ మారేజి చేసుకుని ఆశీర్వాదం కోసం రావడం ఏమిటి?! అయినా లౌ మారేజి ఏ బస్సుస్టాండు లోనో ఏ సినిమా హాల్లోనో, బీచీలోనో చేసేసుకోడం అనుకుంటున్నారా? ప్రేమ వివాహాలకే– బాధ్యత ఎక్కువ. మీరు సినిమాలు చూసి జీవితాన్ని వూహించకండి నా పిల్లలేం అంత పిచ్చి మొద్దులు కారు ఇంగితం ఎరిగినవాళ్ళు □

రు. 40000 విలువచేసే బహుమతులు గెలవండి

HIND SALES announce this Sales Promotion Plan to popularise their products.

1వ బహుమతి యెజ్డి మోటారు సైకిలు లేదా రు. 13,000 నగదు.

రెండవ బహుమతులు కలర్ టీవి లేదా రు. 9,000 నగదు ఒక్కొక్కటి.

మూడవ బహుమతులు ● తగ్గింపు ధర రు. 500/-కు మూడు స్పీడులుగల మిక్సర్-కమ్-గ్రైండర్‌లు./


● తగ్గింపుధర రు. 325/-కు రెండు స్పీడులుగల మిక్సర్-కమ్-గ్రైండర్‌లు. OR TAPE RECORDER

● తగ్గింపుధర రు. 225/-కి రెండు బ్యాండ్‌ల ట్రాన్సిస్టర్‌లు. OR TWO-IN-ONE AT REDUCED RATE RS. 900/-

ఈ క్రింది మూడు లైనులలో మేము పదకొండునుంచి 19 వరకు అంకెలను. ఎటునుంచి కూడినా మొత్తం నలభైఅయిదు వచ్చే విధంగా ఉపయోగించాము

పన్నెండు	పదిహేడు	పదహారు
పందొమ్మిది	పదిహేను	పదకొండు
పధ్నాలుగు	పదమూడు	పద్దెనిమిది

మీరు చేయవలసినది :. అదే విధంగా మీరు పన్నెండు నుంచి ఇరవై వరకు అంకెలను మూడు లైనులలో ఎటు వైపు నుంచి కూడినా నలభై ఎనిమిది వచ్చే విధంగా ఉపయోగించవచ్చును ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి



మీ ఎంట్రీలను, తెల్లకాగితం పైన, లేదా పోస్ట్ కార్డు పైన ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రం వ్రాసి 15 రోజులలోగా పంపించండి ఎక్కువ మంది ఎవరివి ఎంపిక చేసుకుంటారో దానిని బట్టి కరెక్టు పరిష్కారాన్ని నిర్ణయిస్తారు ఆ వారంలో అందిన కరెక్టు ఎంట్రీల ఆధారంగా ప్రతి వారం తగ్గింపు ధరలకు బహుమతులను యిస్తారు. విజేతలకు పోస్టు ద్వారా తెలియజేస్తారు జడ్జిల నిర్ణయం తుది నిర్ణయం అన్ని వివాదాలు ఢిల్లీ న్యాయస్థానాల పరిధి లోపలే ఉంటాయి



HIND SALES CORPORATION(TL)
POST BAG NO. 1, SAROJANI NAGAR N DELHI-110023

ప్రేమించవే మనసా......

అద్దేపల్లి సుచిత్రాదేవి

(గత సంచిక తరువాయి)

మరో పది నిముషాల తర్వాత బయటకొచ్చిన విశాలాక్షి అన్నాచెల్లెళ్ళను నవ్వుతూ చూసింది.

"అమ్మాయి పుట్టిందయ్యా సంజయ్. అదృష్టం! మొదటి కాన్పు అయినా యీజీగానే అయిపోయింది. ఇక త్వరగా పార్టీకి అరేంజ్ చెయ్యి" అన్నది. ఆమె వెనుకే సిస్టర్ చేతులలో పాపను పదిలంగా పడుకోబెట్టుకు తీసుకువచ్చింది.

"బొమ్మలాగుంది అనుకుంటున్నావా సస్యా" పాప వంక చూస్తూ విశాలాక్షి అంటుంటే.

"అబ్బ. ఎంత మెత్తగా వున్నాయి బుగ్గలు!" సున్నితంగా తాకుతూ అన్నది సస్య. రజియాకి ఏ రూమ్ యివ్వాల్సిందీ సిస్టర్‌కి చెప్పి ఆవిడ తన కోసం ఎదురు చూస్తున్న పేషంట్ల కోసం తన గది వైపు వెళ్ళిపోయింది. లేతగా గులాబీ మొగ్గలా వున్న ఆ పాప యిక తమ యింట్లో అందరి హృదయాల్లో అపురూపంగా చోటు చేసుకుంటుంది.

ఈ చిన్నారి తన రక్తం, తన ప్రతిరూపం అనుకుంటుంటే సంజయ్‌కి తెలియని ఏంత అనుభూతి కలుగుతుంది.

"అన్నయ్యా పాపని తాకవేం? సిగ్గా?" అని చెల్లెలు అల్లరిగా అడుగుతుంటే హాయిగా నవ్వాడు.

విజ్జూ రాగానే పాపని ఉత్సాహంగా చూపుతూ అడిగింది సస్య.

"ఎలా వుంది పాప?"

పక్కనే మంచంపై కనులు మూసుకుని పడుకుని ఉన్నదల్లా రజియా కుతూహలంగా విజ్జూ వైపు చూసింది.

జరిగిన కథ–9: భువనేశ్వరి, శివశంకరం గార్ల కూతురు శిల్ప. ప్రేమించిన శ్యామ్ దూరమవడంతో ఆమె బ్రతుకే చీకటయిపోయింది. ఆమెను ఆ దిగులు నుంచి మరిపించేటందుకు సస్య శిల్పను తమింటికి తీసుకు వెళ్ళింది. విజ్జూ, సస్య, శిల్ప, సంజయ్, రజియా కలసి యాదగిరి గుట్టకు వెళ్ళి వచ్చారు. మరునాడు ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్ళిన శిల్ప మధ్యాహ్నం అయినా ఇంటికి రాలేదు. శిల్ప గండి పేటకు వెళ్ళి ఉంటుందని ఊహించి వెళ్ళిన విజ్జూ, సస్యలకు రౌడీలు వెంబడిస్తుంటే పరుగెత్తుకొస్తున్న శిల్ప కనబడింది. నిస్త్రాణగా పడిపోయిన శిల్పను ఇంటికి తీసుకు వచ్చారు విజ్జూ, సస్య. పెళ్ళి చేస్తే శిల్ప మనసు కుదుట పడుతుందని సస్య తండ్రితో అంటారు శివశంకరంగారు. ప్రకాష్ మనసులో సస్య తన నసలు ప్రేమిస్తోందా? అనే ప్రశ్న ఉదయించింది. ప్రకాష్‌లో మార్పు సస్య పసిగట్టింది. శివశంకరంగారు శిల్పకు పెళ్ళి కొడుకుగా ఒక అబ్బాయిని చూసారు. అతని పేరు శ్రీనాథ్. మొదట శిల్ప వివాహానికి నిరాకరించినా తుదకు అంగీకరించింది. శ్రీనాథ్, శిల్పల వివాహం జరిగిపోయింది. శ్రీనాథ్ స్నేహితుడు భానుతేజను తన తండ్రికి పరిచయం చేసింది సస్య.

"హెల్దీ బేబి!" అన్నాడు పాప వంక పరిశీలనగా చూస్తూ.

"పోవోయ్ పెద్ద డాక్టర్ బడాయి. నేను ఎవరిలా వుంది అని అడుగుతున్నాను" అన్నది.

"అప్పుడే పోలికలు చెప్పేస్తున్నారా? నన్ను రానిండర్రా" అంటూ గదిలోకి వచ్చింది భువనేశ్వరి.

ఆవిడ వెనుకే శిల్ప, శ్రీనాథ్‌లు కూడా వచ్చారు. "శిల్పకి అంత ఆత్మీయులైన వారయితే. తనకూ కావలసిన వారే కదా!" అని అనుకుని శ్రీనాథ్ కూడా వచ్చాడు. అంతేకాక పెళ్ళిలో సంజయ్ స్నేహితుడైనాడు కూడా.

"హలో రండి రండి. కొత్త పెళ్ళికొడుకుగారు కూడా వచ్చేసారే?" అంటూ సంజయ్ ఎంతో ఆదరంగా చిరునవ్వుతో అతన్ని ఆహ్వానించాడు. రజియా ముఖంలో కనిపిస్తున్న ప్రపంచాన్నే జయించినంత సంతోషం. ఆమె నవ్వులో అంతకు ముందెన్నడూ చూడనటువంటి తృప్తిని చూస్తూ అనుకుంది శిల్ప లోలోన "తల్లి కావటంలో స్త్రీకి నిజంగా యింత ఆనందముంటుందా?" అప్రయత్నంగా శ్రీనాథ్ వైపు చూసింది. శ్రీనాథ్ ఉయ్యాల్లోని పాపను శిల్పకి కనులతోనే చూపుతూ కొంటెగా నవ్వాడు. చప్పున తల పక్కకు తిప్పేసుకుంది శిల్ప.

"అబ్బ యీ శిల్ప ఓ రాతి శిల్పమా ఏమిటి? దేముడు అందంగా శిల్పంగా మలిచి ప్రాణం పోసాడే కానీ అనుభూతుల మాట మరిచిపోయినట్టున్నాడు." అనుకున్నాడు శ్రీనాథ్ భార్య నుంచి తాననుకున్న స్పందన రాకపోయేసరికి.

"పాప అంతా సంజయ్ పోలికే! తండ్రి పోలిక వస్తే ఆడపిల్లలకు అదృష్టమంటారు."

రజియాకి ఆ మాటలు నచ్చినట్లు ప్రేమగా పాప వంక చూస్తోంది.

"పిల్లలు తనలాగ వుండటంకన్నా తండ్రి పోలికతో వుండటమే స్త్రీ యిష్టపడుతుంది సహజంగా!"

* * * * * *

చుట్టూ క్రమబద్ధంగా, అందంగా పెంచబడిన పూలతోట మధ్యలో ముచ్చటలొలికేలా కట్టించిన మేడ అది. శ్రీనాథ్ స్వయంగా దగ్గరుండి తన అభిరుచికి తగ్గట్టు కట్టించుకున్నాడు దాన్ని.

శామ్ మరణము ఆపైన శిల్ప వైఖరిని చూసి యిక తమ కూతురి జీవితంలో ఆనందంగా భర్తతో కలిసి కాపురం చేసుకునే ఘడియలు వస్తాయో రావో అని తల్లడిల్లుతున్న భువనేశ్వరీ, శివశంకరం గార్ల హృదయాలు తృప్తిగా నిట్టూర్చాయి. అంతకు ముందుగానే సమయం చూసుకుని ఓ రోజు శ్రీనాథ్‌కి ఆ విషయం చెప్పారు శివశంకరంగారు. అయితే కొద్దిగా మార్చి చెప్పారు తెలివిగా శిల్ప, శామ్‌ల ప్రేమ విషయం అసలు ప్రస్తావించలేదు. తమకే శామ్ గుణాలు నచ్చి శిల్పతో అతనికి వివాహం జరిపి అల్లుడిగా చేసుకోవాలనుకున్నారని. అయితే విధి వక్రించి హఠాత్తుగా అతను చనిపోవటంతో, ఆ అవాంఛనీయ సంఘటనకూ, పైగా పెళ్ళి అనగానే అలా జరగటంతో శిల్ప సున్నితమైన మనసు గాయపడిందనీ, అందుకే అప్పట్నుంచి శిల్ప అన్నిటి పట్ల అనాసక్తంగా వుంటుందని చెప్పారు.

"ఇకపై శిల్పని మార్చి ఆ దుస్సంఘటన మరిచిపోయేలా చేసి మళ్ళీ ఎప్పటిలా చైతన్యవంతంగా సంతోషంగా మసలుకునేట్టు చూసే బాధ్యత నీదే బాబూ?" అన్నారు.

శ్రీనాథ్ నిజమేననుకున్నాడు. "తన సాహచర్యంలో శిల్పలో తిరిగి చూసేసరికి మార్పు రాదూ?" అనుకున్నాడు.

వయసు వచ్చినప్పటి నుంచీ తనకు ఎలాంటి భార్య రావాలని కలలు కన్నాడో ఆ వూహలకి ప్రతి రూపంలా అగుపించిన శిల్పపై శ్రీనాథ్ చూసిన మొదటి క్షణం నుంచే అనురాగం పెంచుకున్నాడు. తను కోరుకున్న వారితో జీవితం పంచుకోవటం కన్నా ఎవరికైనా కావలసిందేముంటుంది అనుకున్నాడు తృప్తిగా. శిల్ప తన యింట అడుగు పెట్టిన రోజున!

మరునాడుదయం తల దువ్వుకుంటూ డ్రస్సింగ్ టేబిల్‌పై చూస్తే అక్కడ

బొట్టు మొదలైన ఆడవారి అలంకరణ వస్తువులు కూడా చోటు చేసుకోవటం చూసి చిన్నగా నవ్వుకున్నాడు.

మొన్న మొన్నటి దాకా యీ గది తనది. కానీ యిప్పుడు తనతో పాటు శిల్పది కూడా. ఈ గదిలాగే మొన్నటి దాకా తన జీవితమూ ఒంటరిది. కానీ యిప్పుడది శిల్పతో ముడిపడిపోయి నిండుతనం తెచ్చుకుంది. తల దువ్వుకుంటున్న వాడల్లా వంగి కుంకుమ భరిణను మృదువుగా తాకాడు. అప్పుడే కాఫీ కప్పుతో లోపలికి వస్తున్న శిల్ప ఆ దృశ్యాన్ని ఆశ్చర్యంగా చూసింది.

ఆమెను చూసి అతను గభుక్కున చెయ్యి వెనక్కి తీసుకున్నాడు. దగ్గరగా వచ్చి కప్పు అందుకున్నాడు. మెల్లిగా తాగుతూ అన్నాడు. "నేనిక్కడ స్థలం కొని యిల్లు కట్టిస్తున్నప్పుడు, యింటి క్కావలసిన ఫర్నిచర్ ప్రతి ఒక్కటీ చూసి చూసి నాకు నచ్చిన విధంగా ఆర్డరిచ్చి చేయించుకొచ్చి సర్దిస్తున్నప్పుడు, నా తాపత్రయం చూసి భాను నవ్వేవాడు. ఫర్నిచర్‌తో సహా యిల్లంతా రెడీ అవగానే వాడిని ఓ రోజు భోజనానికి పిలిచాను. అంతా చూసి ఏమన్నాడో తెలుసా?" ఆగాడు.

"ఏమన్నారు?" అని కుతూహలంగా శిల్ప అడుగుతుందేమోనని చూసాడు. పెదవి విప్పలేదు కానీ ప్రశ్నార్థకంగా చూసింది.

"ఇల్లంతా మంచి రంగులతో అందంగా తయారుచేసిన చక్కని ప్లాస్టిక్ పువ్వులా వుందట. ఇది అచ్చమైన పువ్వుగా మారి పరిమళాలు వెదజల్లాలంటే యిల్లాలు రావాల్సిందే!" నవ్వాడు శ్రీనాథ్.

తనూ చిన్నగా నవ్వింది శిల్ప.

ఆ తరువాత అతను తాగిన కాఫీ కప్పు అందుకని వచ్చినంత నిశ్శబ్దంగానే గదిలో నుంచి వెళ్ళిపోయింది.

నిరుత్సాహంగా అనిపించింది శ్రీనాథ్‌కి. తమాషాగా భుజాలెగుర వేసి ఆ న్ని పోగొట్టుకునేందుకు ప్రయత్నించాడు.

కొందరమ్మాయిలింతే కాబోలు. పెళ్ళయిన కొత్తలో అసలు మాట్లాడటమే ట్టుంటారు. కొత్త తగ్గి పాత పడే కొద్దీ మొత్తం అందరి మాటలు తామే తసేసుకుంటారు!" నవ్వుకున్నాడు.

"శిల్పకి తన పట్ల యీ కొత్త, సంకోచం పోయి హాయిగా మనసు విప్పి ఖర్చు చెప్పాలంటే ఏం చేయాలి?" తనలో ప్రశ్నించుకున్నాడు. "పెళ్ళయిన ంటనే తామిద్దరూ ఎక్కడికయినా వెళ్ళాల్సింది!" అతనికి తను చేసిన తప్పేమిటో లిసినట్టయింది.

"పెళ్ళి కాగానే కొత్త జంట హనీమూన్‌కి వెళ్ళటంలో అసలు ఉద్దేశం, ర్యాభర్తల మధ్య కొత్త బిరుకు తగ్గి తమ వారెవరూ లేని చోట 'నీకు నేను, నాకు నీవు' అనే భావం కలిగి పెరుగుతుంది. చేయీ చేయీ పట్టుకుని తాము చూస్తున్న అందమైన ఆ ప్రదేశాలలాగే తమ జీవితమూ నయనానందకరంగా, ఆదర్శప్రాయంగా సాగిపోవాలని బాసలు చేసుకుంటారు. పెళ్ళి అయిన మరునాడే చక్కగా హనీమూన్‌కి వెళ్ళి వుండవలసింది. సరిగ్గా యిప్పుడే ఫేక్టరీలో పనులన్నీ ఒక్కసారే అర్జంటుగా తానుండి చూసుకోవల్సిందే నన్నట్టు తయారయ్యాయి. ఈ వీకెండ్‌కి పనులన్నీ ఒక కొలిక్కి వచ్చినట్టే. జాలీగా తనూ, శిల్ప ఓ పది రోజులన్నా అలా ఎక్కడికయినా వెళ్ళి గడిపి రావాలి. అప్పుడైనా శిల్ప తనకి దగ్గర కాదా?"

ఆ నిర్ణయానికి వచ్చిన తర్వాత అతనికి ఉత్సాహంగా అనిపించింది.

* * * * *

శిల్పకి తనను చూస్తుంటే ఎంతో ఆశ్చర్యంగా ఉంటుంది.

"తను కలలు కన్న జీవితమేమిటి? తను జీవిస్తున్న దేమిటి?!"

"నేనున్నదే చిత్రాలు చేసేందుకు సుమా, అన్నీ మీరనుకున్నట్టే జరిగిపోతుంటే యిక నా వునికి ఏమిటి?" అని దైవం కనిపించకుండానే ఏ మూల నుంచో నవ్వుతూ పలుకుతున్నట్టుంది.

"మనసులు యిచ్చిపుచ్చుకోవటము, తర్వాత నా వాళ్ళ కోసం నిన్ను వదులుకోక తప్పటం లేదు. నన్ను మన్నించు!" అంటూ కన్నీళ్ళతో అవతల వాళ్ళకు వీడ్కోలు యిచ్చేసి' తన దారి తాను చూసుకోవటం లాంటి ప్రేమ కథలంటే ఒకప్పుడు తానెంతో అసహ్యించుకొనేది.

త్యాగమనేది చేస్తే ఏదైనా ప్రేమించిన వారి కోసం చేయాలి కానీ తనవారి కోసం ప్రేమనే త్యాగం చేసేయటం ఏమిటి? అంతా ట్రాష్! అదో అందమైన ఆత్మవంచన! అనుకునేది.

కానీ యిప్పుడు తాను చేసిందేమిటి? అమ్మా నాన్నల కన్నీరు చూడలేక వాళ్ళ మాట కెదురాడలేక, వాళ్ళ మమతకు కట్టుబడిపోయి శామ్‌కే అంకితం అనుకున్న జీవితాన్ని శ్రీనాథ్‌కి స్వంతం చేసింది. అంటే? అంటే తానూ శామ్‌ని స్వచ్ఛంగా ప్రేమించనట్టేగా?" ఆ వూహకే బాధగా కనులు మూసుకుంది శిల్ప. మూసుకున్న కనురెప్పలు దాటి వెచ్చని రెండు కన్నీటి బిందువులు చెక్కిళ్ళపై జారాయి.

కలలు కనటం కనులకి సహజం
కరిగి పోవుటయే కలల నైజం
నిజం, ముమ్మాటికీ నిజం!"

బాల్కనీలో కూచుని వున్న శిల్ప కిలకిలమని సందడిగా నవ్వులు వినిపించటంతో ఆ నవ్వులు వినవస్తున్న వైపు తల తిప్పింది. పక్కింటి డాబాపై రోజూ కనిపించే చక్కని దృశ్యం. సాయంత్రమైతే ఆ భార్యాభర్తలు పిల్లలతో కలిసి డాబాపైకొస్తారు సరదాగా. ఇద్దరు అబ్బాయిలు, ఏడాది పాపతో ఎంతో ఆనందదాయకమైన జీవితం అనిపిస్తుంది వారిని చూస్తుంటే. రెండు చేతుల్తో ఎత్తుకుని పాపని పైకెగురవేస్తున్నాడు ఆయన నవ్వుతూ. ఆ పాప కేరింతాలకి అబ్బాయిలిద్దరూ చప్పట్లు కొట్టి నవ్వుతున్నారు. భర్త పక్కనే చేరి "జాగ్రత్త!" అంటూనే ఆవిడా నవ్వుతుంది. ఆ నవ్వుల్లో, ఆ ముద్దు ముచ్చట్లు, ఆటల్లో ఆనందమంతా వారి మధ్యనే బందీ అయినట్టు వుంటుంది.

తను పెళ్ళికి పెద్దలొప్పుకున్న తర్వాత తనతో ఎపుడేకాంతం దొరికినా శామ్ భవిష్యత్తు గూర్చి ఎన్ని కలల సౌధాలు కట్టేవాడు.



ప్రేమించవే మనసా....

*   *   *   *   *

"శిల్పా, మనకి ఎంత మంది పిల్లలు కావాలంటావు? నాకయితే యింటి నిండా పిల్లలుంటే యిష్టం!" పార్కులో పచ్చికపై వాలి ఆకాశంలో తేలుతున్న మబ్బులను చూస్తూ స్వప్న లోకాల్లో తేలుతున్నట్టు శామ్ అన్నదానికి శిల్ప ఫక్కున నవ్వింది

"ఇంటి నిండా పిల్లలా? నయం ఎవరన్నా అప్పుడు మనింటికి వస్తే అరెరె, తప్పిపోయి ఏదో స్కూల్‌కొచ్చినట్టున్నాం అనుకుంటారు. అదేదో పాత జోక్‌లాగ అయినా నీకు కొద్దిగా కూడా దేశభక్తి, సామాజిక స్పృహల్లాంటివి లేకుండా అదేం కోరిక?"

"దేశభక్తి! సామాజిక స్పృహ! అవేమిటి? నా పిల్లలకి వాటికి సంబంధమేమిటి?"

"లేకపోతే ఏమిటి? దేశంలో నానాటికి పెరిగిపోతున్న జనాభా సమస్య వలనే యీ ఉత్పత్తులింత పెరిగినా లాభం లేకపోయింది మనం ప్రగతి నేమాత్రం సాధించలేక పోతున్నాం అని నాయకులు, మేధావులంతా గగ్గోలు పెడుతుంటే నువ్వేమో గంపెడు పిల్లల్ని కంటానంటే ఎలా? అందుకే చైనాలో లాగ మనదేశంలో నూ ఒక బిడ్డకే పర్మిషన్ అనాలని దంపతులతో అంటాను నేను"

"మైగాడ్, అయితే నువ్విప్పుడా సదరు చైనా ప్రభుత్వంలా నాకు ఒక్క బేబీకే పర్మిషన్ అంటున్నావా?" నిరుత్సాహం కళ్ళలో చూపెడుతూ అడిగాడు.

"చాల్లెద్దూ అలులేదు చూలులేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టు పెళ్ళి కానిదే యిప్పుడా కబుర్లెందుకు?" శిల్ప మురిపెంగా కసురుతూ కొట్టి పారేసింది

*   *   *

ఒడిలోని విశ్వనాథ వారి "పునర్జన్మ" సిల్కు చీర మీద నుంచి జారి కిందపడుతూ శిల్పని గతం లోంచి యీవలకు తెచ్చింది వంగి పుస్తకం అందుకుంటుంటే పైకెట్‌పై నుంచి కొత్తగా మెరుస్తున్న మంగళసూత్రాలు వుయ్యాల్లా వూగుతూ కనిపించాయి. వాటిని పైట కిందకి వేసుకుంటుంటే "నువ్వింకా యిలా ఎప్పుడూ శామ్ ఆలోచనలతో గడపటం భావ్యమా?" అని అడుగుతున్నట్టనిపించింది. శామ్ వైపు అడుగులు వేస్తున్న తనని శ్రీనాథ్ ఆ మాంగల్యం చైన్‌తో బిగించి వెనక్కి లాగుతున్న భావం కలిగింది మదిలో. కానీ ఆ భావం ఎక్కువ సేపు నిలవటం లేదు. శ్రీనాథ్ నిర్మలమైన వదనము, మృదువైన చిరునవ్వు గుర్తుకి వచ్చాయి. తానాతని భార్య కావటమే ఎంతో అపురూపం అన్నట్టు ప్రవర్తిస్తాడు! తనని దేవతలా చూసుకుంటాడు

అతనలా ప్రాణప్రదంగా అనురాగంతో దరిచేర్చుకోవాలని చూస్తుంటే దానికి ప్రతిఫలంగా తనేం యిస్తుంది?

నిత్యం యిలా శామ్ జ్ఞాపకాలతో కుమిలిపోవటం న్యాయమేనా? ఆలోచనలతో తల బద్దలవుతున్నట్టనిపించసాగింది శిల్పకు

"శ్రీనాథ్ యింటికి వచ్చే వేళయింది. తానిలా కూర్చుని ఉండటము బాగుండదు ఏమిటి, ఎందుకిలా వున్నావు అంటూ తానూ అదుర్దా పడతారు" అనుకుంటూ లేచింది శిల్ప ముఖం కడుక్కునేందుకు

*   *   *   *   *   *   *

రజియా అయిదవ రోజే హాస్పిటల్ నుంచి డిస్చార్జ్ అయి యింటికి వచ్చేసింది.

అందరూ కలిసి ఆలోచించి రకరకాల పేర్లు సూచించుకుని ఆఖరకు పాపకు "ప్రియ" అన్న పేరు బాగుంటుందనుకున్నారు.

తెల్లగా ముద్దులు మూట కట్టేలా వుండే తన పాపను తల్లిదండ్రులకి, తోబుట్టువులకి చూపాలని రజియా కోరిక.

"ఒకే వూరిలో వుంటున్నాము కావాలనుకుంటే తెలియకుండా వుండదు పాప పుట్టిన సంగతి. కనీసం ఓ సారి చూసేందుకయినా రాలేదంటే ఎంత కఠినమనస్కులనుకోవాలి? నువ్వు మాకు చచ్చిపోయినట్లే లెక్క అనేసారు కదా, ఇంకా వాళ్ళకి తన మీద ప్రేమ వుంటుందనుకోవటము తన భ్రమ!" అనుకుని నిట్టూర్చింది

పాపాయంటే మామగారికి, ఆడపడుచుకి వున్న ప్రేమ చూసి మురిసిపోయేది. "పోనీలే అమ్మమ్మ తరుపున ఎవరి ఆపేక్షలు పాపకి దక్కకపోయినా యిప్పుడొచ్చిన లోటేమిటిగనుక" అనుకునేది.

సస్య యింట్లో వున్నంత సేపు పాప దగ్గరే వుండేది. ఇంకా నెల కూడా నిండని పాప ఆకలేసినప్పుడో, స్నానం చేయిస్తున్నప్పుడో, పక్క తడి చేసుకుని చలి వేస్తున్నప్పుడో లేచి "కేర్‌కేర్" మని ఏడవటం, మిగిలిన వేళల్లో చక్కగా గడ్డం కింద చిట్టి పిడికిళ్ళు వుంచుకుని నిద్ర పోవటం చేస్తుంటే సస్య ముద్దుగా చిరాకుపడేది.

"అబ్బ, ఏమిటో దీనా, కుంభకర్ణుడి సిస్టర్‌లా ఎప్పుడూ నిద్ర యీవిడగారికి కాస్త కళ్ళు విప్పి కబుర్లు చెప్పకపోయినా కనీసం వినకూడదూ?" అనేది ఉయ్యాల్లోని పాప బుగ్గలు తాకుతూ

"మరే చిన్నప్పుడు నువ్వయితే పుట్టిన నెలకే లేచి పక్కపై డాన్స్ చేసేదానివట మరి మీ మేనకోడలికి మాత్రం ఎందుకనో తమరి పోలికలు వచ్చినట్టు లేదు!" అక్కడ సంజయ్ గనుక వుంటే అలా నవ్వుతూ ఏదో ఒకటి అనేవాడు

రజియా గలగలా నవ్వేది

"పెద్ద గొప్పలే? అప్పుడే పుత్రికారత్నంను వెనకేసుకు రావాలా?" సస్య బుంగ మూతి పెట్టేది

"ఈ పుత్రికారత్నం వచ్చి నెల కూడా కాలేదు కానీ యీ సహోదరి యిరవై ఏళ్ళి నాతో వున్నది తెలుసా?" అనేవాడు

"చాల్లే మహా కాకా చూడన్నయ్యా యీ ప్రియ. ఈవిడగారి కోసం కాచుకుని కూర్చుంటానా పాలు తాగేటప్పుడు ఏం మేలుకుంటుందో, అంతే మళ్ళీ ఆ అని నిద్రలోకి జారిపోతుంది!" గారాంగా అనేది సస్య.

"కొంచెం ఆగవమ్మా తల్లీ ఓ సంవత్సరం పోనీ మీతో టేబిల్ టెన్నిస్ ఆడుతుంది" నవ్వేది రజియా.

సస్య పాప వంక చూస్తూ అనుకునేది "ఎంత హాయి పాపాయిల పని. వెచ్చగా అమ్మ ఒడిలో చేరి పాలు తాగటం, మెత్తని పక్క మీద కమ్మని కలలు కంటూ నిద్రపోవటం! హాయిగా పాపలాగానే వుండిపోతే ఎంత బాగుండును!" మళ్ళీ తన వూహలకి తనే నవ్వుకునేది.

"పాపలలాగే వుండిపోతే యిక యీ లోకంలో యిన్ని ఆరాటాలు, పోరాటాలు ఏం వుంటాయి?" అనుకుంది

*   *   *   *   *   *

*

ఆ రోజు ఆదివారం కావటంతో యింట్లోనే వుంది సస్య సంజయ్ ఏదో పనుందని బయటకెళ్ళాడు.

సత్యనారాయణగారు ఆయన గదిలో ఏదో చదువుకుంటున్నారు రజియా పనిమనిషి ఏదో చెప్తుంటే వింటూ వంటింట్లో పని చేయిస్తోంది. రెండు పెద్ద బక్కెట్లు నీళ్ళు వేడివేడిగా స్నానం చేయించి చక్కగా పొడరద్ది, పాలు పట్టటంతో హాయిగా నిద్రపోతుంది పాప. నిదురలోనే నవ్వుతూ తన బుల్లి పెదవులు చప్పరిస్తూ. పాప దగ్గర్నుంచి లేచి తన గదిలోకి వచ్చింది సస్య

ఏమీ తోచటం లేదు, ఎన్నడూ లేనిది యీ మధ్య తను ఒంటరిదన్న ఫీలింగ్ కలుగుతుంది సస్యలో ఎందుకనో. శిల్పకు పెళ్ళి అవటంతో చిత్రంగా తామిద్దరి మధ్యా ఏదో దూరం పెరిగినట్టు అనిపిస్తుంది. చుట్టూ వున్న వారందరూ ఎవరి బాధలు, ఆనందాలు వారివేనట్టుగా తననెవరూ పట్టించుకోనట్టు, తన అవసరం ఎవరికీ లేనట్టు అనిపిస్తుంది

నయం చేసే శక్తి మీ చేతుల్లోనే ఉంది.





బెణుకులు, కండరాల పట్లు, కీళ్ల పట్లు, ఒళ్లు నొప్పులకు.

మీ చేతుల వెచ్చని, సౌమ్యమైన స్పర్శ, అయొడెక్స్‌లో గల నయం చేసే శక్తి–ఇవే మీ కుటుంబానికి కావలసినవి అందుకే అయొడెక్స్‌ను అందుబాటులో ఉంచుకోండి ఎందుకంటే, అయొడెక్స్‌లో గాయపడిన ధాతువులను నయంచేసే అయొడిన్, నొప్పిని తగ్గించే మిథైల్ శాలిసిలేట్ చేరిఉన్నాయి

అయొడెక్స్ రోజుకు రెండు సార్లు రెండింతలు గుణకారి

నొప్పి తగ్గే వరకూ, ఆ తర్వాత రెండు రోజుల వరకూనూ రోజుకు రెండు సార్లు అయొడెక్స్ వాడమని సిఫారసు చేస్తున్నారు డాక్టర్లు ఎందుకంటే, నొప్పి ఒక లక్షణం మాత్రమే కాగా అసలు సమస్య లోపలి ధాతువుకైన గాయం

కనుక మీ ఆప్తులు ఎవరైనా బెణుకులు, కండరాల పట్లు, కీళ్లపట్లు, లేదా ఒళ్లు నొప్పులతో బాధపడడం జరిగితే అయొడెక్స్ మర్దించండి. రోజుకు రెండు సార్లు. తమని రెండింతలు శీఘ్రంగా మళ్లీ చురుకుగా చేసినందుకు వారు మీకు ఋణపడి ఉంటారు

అయొడెక్స్® – నయం చేసే శక్తిగల నమ్మకమైన బామ్.


SK+F – ఎస్‌కేఎఫ్ ఉత్పాదన.

ప్రేమించవే మనసా....

చదువు మీద కూడా మునుపటిలా శ్రద్ధ కలగటం లేదు. నిర్మానుష్యమైన దీవిలో తానొంటరిగా నిలిచిపోయిన అనుభూతి! చిన్నప్పట్నుంచి తనను ప్రేమిస్తున్న కన్నవారు, అభిమానిస్తున్న తోబుట్టువులు, స్నేహితులు వెంట ఎందరున్నా వయసు వచ్చిన వారి మనసు మరేదో ఆత్మీయతకై కలలు కనటం సహజం! ఎవరికైనా తప్పనిది అది. ఆ తరుణంలో వాళ్ళకు తమ జంట కోరుకునే వారు తోడుగా వుంటే యీ లోకమంతా తమ కోసమే వున్నట్టు, తమ చుట్టూ నందనవనం ఉన్నట్టు అనిపిస్తుంది!

ఇంత క్రితం ప్రకాష్ తన వాడు అనుకున్నప్పుడు సస్య ఓ విధమైన నిశ్చింతతో వుండేది. ఎప్పుడు, ఎక్కడ, ఎలా వున్నా తన కోసం ఆరాటపడే తహతహలాడే ఓ వ్యక్తి వున్నాడంటే ధీమాగా అనిపించేది. కానీ ప్రకాష్ దూరమవటం మనసులో తెలియకుండానే వెలితి ఏర్పడినట్లుంది. ముందు ఆ విషయాలు కొన్ని రోజులు పెద్దగా పట్టించుకోకపోయినా, తనూ కావాలని నిర్లక్ష్యం చూపినా రోజులు గడిచే కొద్దీ జీవితంలో ముఖ్యమైన దాన్నేదో తను పోగొట్టుకున్నట్టు అనిపిస్తుంది.

అలా అని అతని దగ్గరకు తాను వెళ్ళటం అంటే మనసు మరలా అంగీకరించటం లేదు. తనంటే ప్రేమ వున్నవాడయితే అసలేమో పెద్ద



కారణమంటూ లేకుండానే యిలా ఎందుకు ప్రవర్తిస్తాడు? ఒకవేళ అతని మనసులో మరెవరైనా అమ్మాయి ప్రవేశించిందా? అందుకేనా ఆ మార్పు?

నిరంతర ఆలోచనలతో మనసు చిందరవందరగా తోస్తుంది. రోజులన్నీ నిస్సారంగా గడుస్తున్నట్టున్నాయి. గదిలో ఒంటరిగా, నిశబ్దంగా కూర్చుని దిగులు నిండిన కనులతో తనలో తానేదో ఆలోచనలతో మునిగి వున్న సస్య విజ్జూ రాకను గమనించలేదు.

ఎప్పుడూ నవ్వుతూ, తుళ్ళుతూ, చలాకీగా వుండే సస్య తన రాకను కూడా గమనించనంత పరధ్యానంగా వుండటము, ఆ కూర్చున్న తీరు చూసి ఆశ్చర్యపోయాడు విజ్జూ.

"సస్యా, ఏం చేస్తున్నావ్?" దగ్గరగా వచ్చి ఎదురుగా నున్న కుర్చీ లాక్కొని కూర్చుంటూ అడిగాడు.

హఠాత్తుగా అయిన శబ్దానికి ఉలిక్కిపడిన సస్య తన ఉలికిపాటును కప్పిపుచ్చుకుంటూ, పెదవుల పైకి నవ్వు తెచ్చుకుంటూ చూసింది.

"ఏం చేస్తున్నావు ఖాళీగా కూర్చుని?"

"ఆలోచిస్తున్నాను!" మెల్లగా అన్నది.

"దేన్ని గురించి?"

"మనుషులంతలో ఎలా మారిపోతారా అని!"

"మారకపోతే తప్పదు నీటికి పాచి, మారకపోతే మనిషి భావాలు బూజు అన్నారు కానీ యింతకీ యిప్పుడలా ఎవరు మారారంటావు?"

"ప్రకాష్!" నాలికదాకా వచ్చిన మాటను ఆపేసింది సస్య.

"ఎవరూ లేరులే!" అన్నది ఉదాసీనంగా.

"మళ్ళీ అదేమిటి?" అని ఆమె వైపు పరిశీలనగా చూస్తూ అడిగాడు.

"సస్యా ఏమిటదోలా వున్నావు? ఏం జరిగింది?"

"మనసు ప్రభావం శరీరంపై అంత బాగా కనిపిస్తోంది కాబోలు. మనసులోని అలజడిని వెంటనే కనిపెట్టేస్తారు దగ్గరివారు!" అనుకుంది సస్య.

సస్య మౌనం చూసి మళ్ళీ అడిగాడు విజ్జూ.

"నిన్నే. ఏమిటదోలా వున్నావు అని అడుగుతున్నాను!"

"ఎలా వున్నాను. బాగానే వున్నానే బుకాయించబోయింది.

"తీయవోయ్ మహా ముసుగులు! ఏమిటి? విషయం చెప్పు!" ఆత్మీయంగా అడిగాడు.

"ఏం లేదన్నాగా!" చేతిగోళ్ళవంక చూసుకోసాగింది.

విజ్జూకి వింతగా అనిపించింది సస్య ధోరణి. విషయం ఏమై వుంటుందా అని తనే ఆలోచించసాగాడు. హఠాత్తుగా ఏదో స్ఫురించినట్టు అడిగాడు.

"ప్రకాష్ యీ మధ్య కనిపించటమే లేదేం? ట్రైయినింగ్ నుంచి వచ్చేసి వుండాలే?"

తల అటు తిప్పుకుంది సస్య.

"నన్నడిగితే నాకేం తెలుసు?" కాస్త కోపంగా అన్నది.

"ఆహా! అదన్న మాట సంగతి!" విజ్జూ కర్తమయి పోయింది.

"బానేవుంది. మీరిద్దరూ దెబ్బలాడుకున్న సంగతి నాకు తెలియదుగా. అందు మామూలుగానే అడిగాను!" తమాషాగా అన్నాడు.

చురుక్కున చూసింది సస్య.

"ఏమయిందంటే చెప్పవేం? ఫ్రెండ్స్ మధ్య దాపరికాలు వుండకూడదని నువ్వే అనేదానివిగా!"

అప్పటికీ సస్య మౌనంగానే వుండటంతో, "సర్లే, నాతో చెప్పకూడనిది మీ యిద్దరి మధ్యా సీక్రెట్ అయితే చెప్పద్దు?"

మంచంపై బోర్లా పడేసి వున్న నవల "లవ్ ఎట్ క్రాస్‌రోడ్స్" చెయి చాపి అందుకుని పేజీలు తిప్పసాగాడు.

ఓ నిముషం మౌనం తర్వాత పెదవి విప్పింది సస్య.

"అసలేమైనా వుంటేగా చెప్పేందుకు" అంటూ ప్రారంభించి విజ్జూకి దెబ్బ తగిలిందనగానే తను ముందూ వెనుకా ఆలోచించకుండా ప్రకాష్‌ని వదిలేసి విశాలాక్షి గారితో వెళ్ళిపోవటం, దానికి ప్రకాష్ తననేదో నిర్లక్ష్యం చేసినట్టు భావించి దూరమవటం చెప్పింది.

విజ్జూ ఆశ్చర్య పోయాడు. అంత మాత్రానికే ప్రకాష్‌కి సస్యతో ఎడముఖం పెడముఖం అయేటంత కోపం వచ్చిందంటే అతనికి నమ్మ బుద్ధి కావటం లేదు.

"ఇంతేనా? దీనికే!" అడిగాడు.

"ఆ , అంతేకాక యింకేమై వుంటుంది. నాకు తెలిసి నావలన జరిగిన పొరపాటు. అది పొరపాటైతే అదే జరిగింది. అప్పటికీ మరునాడు పొద్దున్నే ఫోన్ చేసి సారీ చెప్పాను. ఆ తర్వాత అతను నిన్ను చూసేందుకు వచ్చినపుడు మామూలుగానే మాట్లాడబోయాను.

తనే ఏమిటో నేనేదో మహాపరాధం చేసినట్టు ముభావంగా ఉండి పోయాడు. అప్పై నాకూ కోపం వచ్చింది. అంతే ఆ తర్వాత అతనూ మాట్లాడలేదు. నేనూ మాట్లాడలేదు!"

"ప్రకాష్ ట్రైయినింగ్ కని వూరికి పోవటమూ సరిగ్గా యిప్పుడే జరిగింది. లేకపోతే ఎప్పటిలా తరుచూ అతను రాక పోతే తమ కెప్పుడో అనుమానం వచ్చివుండేది. ఆరోజు శిల్ప పెళ్ళికని ఓ పూట వచ్చి వెంటనే వెళ్ళిపోయాడు. మైగాడ్! వీళ్ళిద్దరూ యిన్ని రోజుల్లై గొడవ పడ్డా తమకు తెలియలేదు. ఇద్దరికిద్దరూ ఎంత కామ్‌గా వున్నారు!"అనుకున్నాడు.

షాక్కుని డైరీ

ప్రాణాలు కోల్పోయిన పరోపకారి!

రాపూర్ అరుంధతీయ వాడకు చెందిన సుభద్రయ్య అనే అతను దాసయ్య అనే అతనికి వో యాభై అప్పిచ్చి, తాగిన మైకంలో ఆ డబ్బు యివ్వమని అరుస్తూ చేతికందిన రోకలి బండతో ఆ దాసయ్య నెత్తినో చిన్న పెట్టు పెట్టాడట ఆ దెబ్బకు దాసయ్య నేల కరుస్తే, అది చూసిన పక్కింటాయన ఈశ్వరయ్య ఏమి అన్యాయము అంటూ ఆ దాసయ్యను రక్షించబోయే సరికి సుభద్రయ్య తన చేతిలో వున్న రోకలి బండతో అతని నెత్తిన కాస్త వూతంగా ఒక్కటుచ్చుకున్నాడట. దాంతో ఆ ఈశ్వరయ్య వేలూరు ఆసుపత్రిలో మరణించాడట

స్త్రీ వ్యాపారి చావు తెలివి!

ప తేదీ అర్ధరాత్రి తిరుపతిలో సూర్యనారాయణ అనే 85 ఏళ్ళ వడ్డీ వ్యాపారి యింట్లో కొందరు దొంగలు జొరపడి ఆయన్ను కస కస కత్తితో పొడిచి చంపేసారట. వీరు డబ్బు నగలు అవీ ఏమీ తుత్తుకుపోకుండా ఏవో కొన్ని పత్రాలు మాత్రమే ఎత్తుకు పోయారట. తొమ్మిది కత్తిపోట్లతో చనిపోతూ ఆ సూర్యనారాయణచౌదరి గారు తనను హత్య చేసిన వారిని గుర్తుపట్టి పోలీసులకు తెలియజేశారట.

ప్రపంచంలో కెల్లా లోతైన రంధ్రం!

బౌన్ కి సమీపంలో భూగర్భ పరిశోధనలని మరింత క్షుణ్ణంగా అధ్యయనం చేయటం కోసం జర్మన్ శాస్త్రజ్ఞులు 14 కిలో మీటర్ల లోతు ఉండే రంధ్రాన్ని చేసారు. ఈ రంధ్రం ప్రారంభంలో 80 సెంటీ మీటర్ల వెడల్పుతో ఉండి పోను పోను 20 సెంటీ మీటర్ల వెడల్పును కలిగి ఉంది. 4000 మిలియన్ సంవత్సరాలుగా ఇలాంటిది లేదని జర్మన్‌కి చెందిన పరిశోధనల మంత్రి హెయిన్జ్ రయిసెన్ హ్యూబర్ అంటారు.

గతంలో 12 కిలోమీటర్ల లోతుగల ఒక రంధ్రాన్ని సోవియట్ ఇంజనీర్లు కోలా పెనిన్ సులా ప్రాంతంలో చేసారు. సాధారణంగా ఏడు, ఎనిమిది కిలో మీటర్ల లోతులోనే చమురు, సహజ వాయువులు లభ్యమవుతాయి. భూతలంలోని పొరలని మరింత సమగ్రంగా పర్యవేక్షించడానికి ఇలాంటి లోతైన రంధ్రాలు అవసరం. హోరన్ బెరగ్, ఎరబెన్ డొరఫ ప్రాంతాలలోని భూగర్భ సంపదని నిశితంగా పరిశీలించే కార్యక్రమం సుమారు మూడేళ్ల క్రిందటే ప్రారంభ మయిందని చెప్పాలి. పరిశోధనల మంత్రిత్వ శాఖ భారీ నిధులని సమకూర్చిన ఈ పథకంలో 200 మందికి పయిగా భూగర్భ శాస్త్రజ్ఞులు ఉన్నారు.

ఈ సరిక్రొత్త సుదీర్ఘ రంధ్రం ద్వారా ఎన్నో విషయాలని తెలుసుకోవటం జరుగుతుందని, పరిశోధనల అధ్యాయంలో ఇది క్రొత్త మలుపుని తీసుకొని వస్తుందని బాన్ ప్రభుత్వం అంటోంది......

(ది జర్మన్ ట్రిబ్యూన్ ఆధారంగా!)

రాజస్థాన్ వ్యభిచార గృహాలు!

రాజస్థాన్‌కు చెందిన ధోల్‌పూర్‌లో వ్యభిచార వృత్తి మూడు పూవులూ ఆరు కాయలు కాస్తోందట. ఏడాదికి సుమారు రెండు వేలమంది అమ్మాయిలను యీ వ్యభిచార గృహాలకు ముఠా నాయకులకు అమ్మేస్తున్నారట. పోలీసులు, అధికార పార్టీలో వున్న పెద్దలు, వూరి పెద్దలూ యీ చర్య వెనుక అండగా వున్నారట. ఈ విషయం డి. యం. కె. పి.పార్టీ సభ్యు డొకాయన శాసనసభకు తెలియజేశారట

తండ్రిని చంపిన తనయుడు!

లోవ కత్తూరు గ్రామంలో 50 ఏళ్ళ వడిశం అప్పారావు అనే అతను కలుపులమ్మ అమ్మ వారికి పెద్ద కోడిని తెగేద్దామంటే ఆతని కొడుకు 20 ఏళ్ళ పైడి నాయుడు పెద్ద కోడెందుకు దండగ. చిన్నది చాలన్నాడట. ఈ విషయం వాగ్యుద్ధమై పైడి నాయుడు ఆవేశంతో తన తండ్రిని చంపేశాడట.

పట్టు పురుగులలో కేన్సరు నివారణకు మందు!

పట్టు పురుగుల నుంచి కాన్సరు నివారణకు కావలసిన మందు తీయవచ్చునని జపాను విజ్ఞాన శాస్త్రం కనిపెట్టిందట. ఇంటర్ ఫెరాన్ అనే ప్రోటీనును పట్టు పురుగు తయారు చేస్తుందట. ఈ ప్రోటీను కాన్సరు నివారణకు అత్యుత్తమమైనదట. మనిషి కూడా ఈ ఆల్ఫా ఇంటర్ ఫెరాన్ ప్రోటీనును తన శరీరంలో వ్యుత్పత్తి చేసుకుంటాడనీ కారణాంతరాల వల్ల శరీరానికి ప్రోటీను వ్యుత్పత్తి చేసే శక్తి తగ్గిపోవడం వల్లనో, కావలసినంత చేయలేకపోవడం వల్లనో కాన్సరు వచ్చే అవకాశం వుందని జపాను డాక్టర్ డెయిటీ సెయూకిగారన్నారట.

"నేనిప్పుడే మాట్లాడతాను ప్రకాష్‌తో?" గభుక్కున కుర్చీలోంచి లేచాడు విజ్జూ.

అతని చెయ్యి పట్టుకులాగి మళ్ళీ కుర్చీలో కూర్చోపెట్టింది సస్య.

"చాలు చాలు నువ్వేం యిప్పుడు రాయబారం సీన్ను నడపక్కరలేదు!" కోపంగా అన్నది.

"అయితే చూస్తూ వూరుకోమంటావా, అదీగాక అసలు గొడవ నా వల్లనే కదా అయింది!" బాధగా అన్నాడు.

"నువ్వలా అనుకోకు. లైఫ్‌లో యిలాంటి చిన్న చిన్న వెన్నో జరుగుతుంటాయి. ఆమాత్రం అర్థం చేసుకునే తెలివి తేటలు అతని కుండాలి. ఇప్పుడు నువ్వెళ్ళి నచ్చచెపుతావు. జీవితాంతము ఎవరు చెపుతారు? అసలు..... అసలు నేనేమన్నా అతని వెంట పడ్డానా? నువ్వు లేనిదే నేను బ్రతకలేను లాంటి డైలాగులు చెప్పి, నాన్నగారిని ఒప్పించి, యిప్పుడిలా ముభావంగా వుంటాడా?

మన మధ్య ఎప్పట్నుంచి స్నేహముందో అతనికి తెలుసు! నేను నీకోసం ఇలా ఆదుర్దా పడటంలోని ఆత్మీయతను అర్థం చేసుకోలేడేం?" నీళ్ళు నిండిన సస్య కనులు వాటినాపుకునే ప్రయత్నంలో రెపరెప మన్నాయి.

విజ్జూ ఏం చేయలేని వాడిలా, నిస్సహాయంగా అలాగే కూర్చుండి పోయాడు చాలాసేపు.

"సస్యా... సస్యా?" రజియా పిలుస్తుంది కింద నుంచి. వదిన పిలుపు విని వెళ్ళడానికి లేచి నిలబడుతూ అన్నది సస్య-

"ఇప్పుడే కాదు అతనెక్కడ కనపడినాసరే మీరూ మీరూ ఏదైనా మాట్లాడుకోండి నాకనవసరం. నా విషయం మాత్రం అతని ముందు తేవద్దు! నువ్వేదైనా నా తరఫున చెప్పి ఆ మీదట అతను నాదగ్గరకు రావటం నాకిష్టం లేదు. అలా నువ్వేదైనా చేస్తే నేను నీతో మాట్లాడను!" దృఢంగా అన్నది.

"ఈ అమ్మాయిలు ఒక్కోసారి ఎందుకిలా మొండి తనంగా బిహేవ్ చేస్తారో కదా?" అనిపించింది విజ్జూకి.

గది బయటకు వెళ్ళి పోయిన సస్య వెనక్కి వచ్చి మామూలుగా అడిగింది.

"కాఫీ తీసుకురానా?"

"పద, నేనూ వచ్చేస్తున్నాను." విజ్జూ కూడా లేచాడు.

(ఇంకా ఉంది)

నిన్ను నీవు తెలుసుకో

వీరరాజు

ఛ, ఛ. . . . ఈ మనుషుల మీద నాకు నమ్మకం పోతోంది" వచ్చీ రావడంతోనే ఎదురుగా వున్న కుర్చీని విసురుగా సునీల్ పక్కకు లాగి, కూర్చుంటూ అన్నాడు నారాయణ

పేపర్‌లో 'వాంటెడ్ కాలమ్స్'ని అతి సీరియస్‌గా చూస్తున్న సునీల్‌కి అతని మాటలు వినపడినప్పటికీ, ఏమీ కామెంట్ చేయకుండా వూరుకున్నాడు

"ఆ వుద్యోగాలు మనకొచ్చి ఏడవ్వుగానీ కొంచెం పేపరు అవతల పడేయరా!" సునీల్ చేతిలోని పేపరు చనువుగా లాక్కుని మడిచి పక్కన పెడుతూ - అన్నాడు కొంచెం విసుగ్గా.

"నీకేరా బాబూ! కొద్దో గొప్పో వెనకాల వుంది. ఎన్ని కబుర్లయినా చెబుతావు. మరి నాలాటి సామాన్యుడికి తప్పదుకదా! యిప్పటికే రిటైరైపోయిన మనిషిలా యింట్లోవాళ్ళ మీద పడి బతుకుతున్నాను. ఈ సంవత్సరంలోగా నాకు వుద్యోగం రాకపోతే మాత్రం మా నాన్న, అదేదో సినిమాలో చూపించినట్లు ఏ మంగలి షాపులోనో పెట్టేస్తాడు." అన్నాడు నవ్వుతూ, ఆ నవ్వులో ఏదో వెలితి కనిపించింది.

"ఈ పెద్దవాళ్ళకి అసలు బుద్ధి వుండదు. వుద్యోగం రాకపోతే అది మన తప్పా? వెళ్ళిన యింటర్వ్యూలో సెలక్టు కాకపోతే అది మన నేరమా? అదేదో మన తప్పయినట్లు ఒక క్రిమినల్‌గా మనల్ని చూస్తారు. అటు వుద్యోగం రాక యిటు వీళ్ళ చూపుల విసుగుదల చూస్తుంటే జీవితం మీద విరక్తి కలుగుతోంది" కోపంగా అన్నాడు నారాయణ

"అది సరే గానీ, ఏవిటి యివ్వాళ అంత కోపంగా వున్నావ్ . . వచ్చీ రావడంతోనే సమాజం మీద, మనుషుల మీద విరుచుకు పడిపోతున్నావ్?" అడిగాడు సునీల్.

"నిజంగా ఈ దేశంలో పుట్టడం కంటే ఏ ఆఫ్రికా అడవుల్లో పుట్టినా బాగుండేదిరా. ఇక్కడి మనుషులకన్నా అక్కడి జంతువులే నయమనిపించేట్టుంది" అన్నాడు నారాయణ.

"మరీ అంత దారుణంగా మాట్లాడకు ఈ భూమ్మీద పుట్టినందుకు, ఈ గాలి పీలుస్తున్నందుకు, యిక్కడి నీళ్ళు తాగుతున్నందుకు మనం ప్రతి క్షణం గర్వించాలి" నవ్వుతూ అన్నాడు సునీల్

"అవును, యింత పెద్ద దేశాన్ని చూసి నువ్వే గర్వించాలి . . ఎందుకంటే నీలాంటి నిరుద్యోగులందరికీ చాల వుపకారాలు చేస్తుందికదూ!" వ్యంగంగా అన్నాడు

"చూడు నారాయణా! చదువుకుని కూడా ఏమీ తెలీని వాడిలా ఎంత అమాయకంగా మాట్లాడుతున్నావ్ నీకు వుద్యోగం లేదని దేశాన్నే దుయ్యబడుతున్నావ్ అఫ్‌కోర్స్ నీ కడుపు మంటతో నీకలా అన్పించవచ్చు. కానీ నీ అభిప్రాయం తప్పు అమెరికా, ఇంగ్లండు వంటి సంపన్న దేశాలు కూడా పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలతో సతమతమవుతున్నాయి అయితే అవన్నీ మనకు తెలియకపోవచ్చు. దూరపు కొండలు నునుపు మాదిరి ఆయా దేశాల్ని చూసి మనం ఏవేవో వూహించుకుంటూ కలలు కంటుంటాం. అంతే!" ఆవేశంగా అన్నాడు సునీల్

"నీ దేశభక్తి మెచ్చుకున్నానురా నాయనా! పొద్దున్నే వాయించేయకు – అసలు స్వాతంత్ర్యానికి ముందు నువ్వు పుట్టుంటే దేశం ఇంకో భక్తుడ్ని గురించి గొప్పగా చెప్పుకుని వుండేది" నవ్వుతూ అన్నాడు నారాయణ

"హమ్మయ్య వచ్చిన యింతసేపటికి నీ మొహం మీద నవ్వు కనిపించింది యిందాకట్నుంచీ ఒకటే సీరియస్ ఫోజు "ప్రతిపక్ష నాయకుడిలా," జోక్ చేస్తూ అన్నాడు సునీల్

ఇంతలో సునీల్ తల్లి కాఫీ కప్పులతో వచ్చింది. ఒకటి నారాయణకిస్తూ అంది "ఏం బాబూ! ఈ మధ్య బొత్తిగా కనపడ్డం మానేశావ్, వూళ్ళో లేవా?"

"అవునమ్మా! ఈమధ్య రాజమండ్రి వెళ్ళాను వీడు చెప్పలేదా"? అంటూ సునీల్ వైపు తిరిగి "ఏరా సునీల్, అమ్మకు చెప్పలేదా?" అన్నాడు

"మర్చిపోయానురా" అన్నాడు సునీల్

"అది సరేగానీ భోంచేసి వెళ్ళు బాబూ" అంది - సునీల్ తల్లి

అదే ఆవిడలోని గొప్పతనం. ఎవరింటికి వచ్చినా, భోజనం చేసి వెళ్తేనేగానీ ఆమెకు తృప్తి వుండదు ఒకరికి పెట్టే గుణం ఈ రోజుల్లో ఎవరికోగాని వుండటంలేదు ఆమె గుమ్మంలోకి వచ్చిన ముష్టివాడు సైతం వట్టి చేతులతో ఏ రోజు వెళ్ళలేదు. అందుకే ఆమెకు కొడుకుగా పుట్టినందుకు సునీల్ ఎంతో గర్విస్తుంటాడు

"ఎందుకమ్మా! ఎలాగూ యింటికెళ్ళి చేసేదేగా, యిప్పుడేమీ వద్దు . . కాఫీయే దండుగ మాలాంటి నిరుద్యోగులకి. పైగా భోజనం కూడానా?" నవ్వుతూ అన్నాడు నారాయణ.

"తప్పు బాబూ! అలా నిన్ను నువ్వు కించపర్చుకోకూడదు వచ్చినప్పుడే వస్తుంది వుద్యోగం దానికి మరీ అంత బాధపడాలా?" అంది ఆమె అక్కడే వున్న కప్పుల్ని తీసుకుని వెళుతూ!

"ఒరేయ్ నారాయణా అమ్మ సంగతి తెల్సుగా, బెట్టు చేయక ఫుడ్ కొట్టేసి వెళ్ళు" అన్నాడు సునీల్.

"ఆ మాటలకు నారాయణ సునీల్ వైపు తిరిగి, "ఏం నాయనా, రూమ్‌లోకి తీసుకెళ్ళి ఏ కొత్త కథైనా వినిపించడానికి యిదేమీ లంచం కాదుకదా?" అనుమానంగా అడిగాడు.

"నువ్వేమీ ఆ దిగులుపెట్టుకోవద్దు గానీ పైకి పద" నవ్వుతూ అన్నాడు

"సరే! తప్పుతుందా? నడు" అన్నాడు నారాయణ.

★ ★ ★ ★

"ఇప్పుడు చెప్పు ఇందాక నువ్వన్నావు కదా! ఈ మనుషుల మీద నమ్మకం పోతోందని . నీ కెందుకలా అన్పించింది?" అడిగాడు సునీల్.

"ఆ మాట నువ్వింకా మర్చి పోలేదా? అబ్బ ఈ రచయితలతో వచ్చిన చిక్కే అది, ఏదైనా పట్టుకుంటే రాజకీయ నాయకుల్లా సాగదీసి వదులుతారు" చిరు కోపంగా అన్నాడు

నువ్వు చెప్పింది నిజమేనేమో గానీ పూర్తిగా కాదు. ఎందుకంటే ఏ రచయితనైనా సమాజాన్ని, మనుషుల్నీ పూర్తిగా అర్థం చేసుకుని రకరకాల మనుషుల మనస్తత్వాన్ని కథల్లో చిత్రీకరించడానికి ప్రయత్నిస్తుంటాడు అలా రాసిన కథలూ, రచయితలూ పది కాలాలపాటు పాఠకులకి గుర్తుంటారు చవకబారు రచనలు తాత్కాలికంగా ఒకవర్గం పాఠకుల్ని ఆకట్టుకున్నా ఎక్కువ కాలం మనలేవు".

అంతవరకు ఎందుకు? ప్రఖ్యాత బెంగాలీ రచయితలు శరత్‌బాబు, ప్రేమ్‌చంద్, ఠాగూర్ మన తెలుగు రచయితలు కుటుంబరావు, బుచ్చిబాబు, గోపీచంద్‌లను తీసుకో వారి రచనల్లో మనుషుల వ్యక్తిత్వాన్ని, మనస్తత్వాన్ని ఎంతో అద్భుతంగ చిత్రీకరించారు అందుకే వారు లేకపోయినా, యిప్పటికీ వారి రచనలు పాఠకుల్ని విపరీతంగా ఆకర్షిస్తున్నాయి.

"కానీ అప్పటికీ యిప్పటికీ మనుషుల్లో విపరీతమైన మార్పు వచ్చింది" నారాయణ అన్నాడు.

"కరక్టే . .మనిషి నాగరికంగా చాల ఎత్తుకు పెరిగాడు అలాగే సైన్సు బాగా అభివృద్ధి చెందడం వలన సాంకేతిక పరిజ్ఞానాన్ని బాగా పెంపొందించుకున్నాడు." అన్నాడు సునీల్.

"నేను చెప్పేది నువ్వనుకునే మార్పు గురించి కాదు. అప్పటి మనుషుల్లో వున్న మంచితనం, మానవత్వం యిప్పటి ప్రజల్లో లేదు జనంలో నిస్వార్థత లోపించింది – ప్రతి మనిషిలోనూ స్వార్థం ప్రబలిపోతోంది. తను బాగుపడ్డం కోసం ఎదుటి మనిషిని ఏమైనా చేయడానికి వెనుకాడటంలేదు." ఆవేశంగా అన్నాడు నారాయణ

తర్వాత రెండు క్షణాలాగి మళ్ళీ అన్నాడు. "అంతెందుకు? నీకో విషయం చెబుతాను, విను ఆ మధ్య నేను నాన్నగారితో కలిసి ఏదో పని మీద రాజమండ్రి వెళ్ళవలసి వచ్చింది ట్రైను చాల రద్దీగా వుంది జనరల్ కంపార్ట్మెంట్‌లో జనం కుమ్మేసుకుంటున్నారు నాన్నగారికి ఆరోగ్యం బావుండలేదు. నించోడానికి కూడ ఓపిక లేదు ఆ విషయమే కో - పాసింజర్లకి చెప్పి బ్రతిమిలాడాను. ఒక్కరంటే ఒక్కరు కూడ జరిగి చోటివ్వలేక పోయారు మామూలు మనిషైతే ఫర్వాలేదు. కానీ రోగంతో నున్న మనిషని చెబుతున్నా, సానుభూతి చూపించకుండ ప్రవర్తించారంటే ఏమనుకోవాలి?" నారాయణ గొంతులో బాధ, ఆవేశం మిళితమై వున్నాయి

"అయితే మనుషుల్లో మంచితనం, మానవత్వం పూర్తిగా నశించిందంటావ్? అంతేగా!" అన్నాడు సునీల్.

"ముమ్మాటికీ అంతే", ధృఢంగా పలికాడు.

"నేను ఒప్పుకోను . మంచితనం మానవత్వం .. ఎక్కడైనా వుంటాయి. నీ మనస్సు మంచిదయితే నీకు మంచే జరుగుతుంది."

"నీ కథల్లో డైలాగులు ఇక్కడ చెప్పకు" కోపంగా అన్నాడు.

నారాయణతో వచ్చిన చిక్కదే. ఏ సబ్జక్టు మీద డిస్కస్ చేసినా ఒక వైపే ఆలోచిస్తాడు. వాదప్రతివాదనల్లో త్వరగా ఆవేశపడిపోతాడు అతని ...నికి అలవాటు పడిపోయిన మనిషి కాబట్టి సర్దుకుపోవడం సునీల్‌కేమీ కొత్త కాదు.

అలాగని నారాయణను విప్లవాదీ, తిరుగుబాటుదారుడు అని మాత్రం అనడానికి వీల్లేదు. అతనిది కేవలం అమాయకత్వంతో కూడిన ఆవేశం.

మౌనంగా వున్న నారాయణను చూసి, "సరే ఈ డిస్కషన్ యిక్కడితో ఆపేద్దాం కిందకు పద. .. అమ్మ పిలుస్తున్నట్టుంది" అన్నాడు సునీల్.

భోజనం పూర్తయిన తర్వాత అన్నాడు నారాయణ "ఎల్లుండి కృష్ణగాడి పెళ్ళికొస్తున్నావా?" అని.




కొంచెంసేపు ఆలోచించి అన్నాడు సునీల్ "సారీ, రావడానికి కుదర్దు, నాకొంచెం అర్జెంటు పనుందని చెప్పు" అని. "యింతకీ నువ్వే బండికి వెళుతున్నావ్?" అడిగాడు.

"ఎల్లుండి రాత్రి 8.30 బస్సుకి వెళ్ళుతున్నాను." అనేసి వెళ్ళిపోయాడు

★ ★ ★ ★

బస్సు రద్దీగా వుంది.

జనం ఒకరినొకరు తోసుకుంటూ, తొక్కుకుంటూ, తిట్టుకుంటూ నిలబడ్డారు. బస్సులో వున్న ఒకటి రెండు లైట్లు బాగా డిమ్‌గా వెలుగుతున్నాయి ఎండా

కాలమేమో వళ్ళంతా చెమటలు పట్టి చికాగ్గా వుంది.

బస్సు బయలు దేరింది.

ఇంతలో - 'బాబూ కాస్త చూసుకుని నిలబడండి, నా కాలు తొక్కేస్తున్నారు'

ఆ గొంతు వినబడిన వైపు వెనుదిరిగి చూశాడో యువకుడు-

బాగా పండి పోయిన పీచు లాంటి తెల్లని జుట్టు, పొడుగాటి తెల్లని గడ్డం-మాసిపోయి వంటి మీద వ్రేలాడుతోన్న అంగీతో చూడ్డానికి అసహ్యంగా కనపడుతున్నాడు వెంట తెచ్చుకున్న కర్ర బస్సులో కింద పెట్టవలసి రావడంతో బస్సుకుదుపులకి నిలదొక్కుకోడానికి చాల యాతన పడుతున్నాడు

ఆ యువకునికి ముసలాయన్ని చూస్తే జాలి వేసినట్టుంది. 'ఒరేయ్ మురళీ' అని గట్టిగా కేకేశాడు

'ఏమిటిరా?' అవతల్నుంచి మురళి అనే యువకుడు పలికాడు

'ఏం లేదు. నీ సీటు ఖాళీ చేసి ఈ ముసలాయనకివ్వు కూర్చుంటాడు' అన్నాడు.

'సరే! రమ్మను', అన్నాడు మురళి

'వెళ్ళు తాతా! వెళ్ళి ఆ సీటులో కూర్చో. పాపం, ఎంత సేపని నిలబడ తావు?' అన్నాడాయువకుడు సానుభూతిగా

'పర్వాలేదులే బాబూ! అయినా నేను వెళ్ళేది కొం-

నిన్ను నీవు తెలుసుకో

చెం దూరమా! ఏలూరు వరకు పోవాలి' అన్నాడు కొద్దిగా ఆయాసపడుతూ.

'ఫర్వాలేదు తాతా! కుర్రాళ్ళం మేమెంత దూరమైనా నించోగలం నువ్వెళ్ళికూర్చో' అన్నాడు

ఈలోగా ఓ కుర్రాడు ఆ ఖాళీ అయిన సీటుని ఆక్రమించేశాడు

'లేవయ్యా! బాబూ! లే! నీ కోసమే ఖాళీ చేశాననుకుంటున్నావా పిచ్చి తండ్రీ? అదిగో ఆ ముసలాయన కోసం' అంటూ ఆ కుర్రాడ్ని జబ్బ పట్టి లేపి ఆ సీట్లో ముసలాయన్ని కూర్చోబెట్టాడు

ముసలాయన కళ్ళు కృతజ్ఞతతో మెరిసాయి!

ఆ యువకుని వంక వాత్సల్యంతో చూశాడు

* * * *

బస్సు ఏలూరు చేరుకుంది

అందరూ హడావుడిగా తమ సామాను చేత పుచ్చుకుని దిగిపోతున్నారు

ఐదు నిమిషాల్లో బస్సంతా ఖాళీ అయిపోయింది

'ఒరేయ్ నారాయణా ఆగరా!' వడివడిగా అడుగులేస్తున్న నారాయణ ఆగి వెనక్కి తిరిగి చూశాడు

ఇందాక తను బస్సులో చూసిన ముసలాడు

ఆ ముసలాడ్ని ఎక్కడా చూసినట్టు గుర్తులేదు. బహుశా నాన్నగారికి తెలుసునేమో అనుకున్నాడు

అయితే మాత్రం 'ఒరేయ్' అంటూ పిలుస్తాడా ఎంత పొగరు?


ముసలాడు దగ్గరకొచ్చి ఆగేడు. కోపంగా అతనివైపే చూస్తూ 'ఎవరయ్యా! నువ్వు? ఆ పిలుపేమి వయస్సుతో పాటు మర్యాద, మంచితనం పెర

పొట్టివారికి వరప్రసాదం!

పొట్టిగా వున్నామని దిగులుపడే వారికి ఒక వరప్రసాదం రాబోతున్నది. మనుషుల పొడుగుని పెంచే హార్మోన్ సోమాటో ట్రాఫిన్పై పరిశోధనలు సాగుతున్నాయి. రసాయనికంగా శుద్ధి చేసిన సోమాటో ట్రాఫిన్ను వినియోగిస్తే ఏటా అయిదు నుండి 12 సెంటీ మీటర్ల పొడుగు పెరిగే అవకాశం వుంటుంది

ఈ హార్మోన్ కేవలం మనిషి పొడుగును మాత్రమే కాక, ఆల్బుమిన్ను కొవ్వు పదార్థాలను, కార్బోహైడ్రేట్ మార్పిడిని, రోగ నిరోధక వ్యవస్థని కూడా నియంత్రిస్తుంది

సోమాటో ట్రాఫిన్ ప్రాతిపదికగా అనేక రోగాలకు నివారణ ఔషధాలు రూపొందించవచ్చుని, శరీరంలో కొవ్వును తగ్గించడానికి, కాల్పులు ఎముకలు విరిగిన గాయాలు వేగంగా మాన్పడానికి ఔషధాలు తయారు చేయవచ్చునని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు (ఏ పి. ఎన్.)



తరక్కూడదు కోపంగా అన్నాడు

ఆ మాటలకు ముసలాయన విరగబడి నవ్వాడు ఏమిటిరా? అంత కోపం. నన్ను గుర్తుపట్టలేదు నేను 'సునీల్'నిరా అంటూ నవ్వసాగాడు

"అరె, నువ్వా! ఆ బస్సులో వచ్చింది నువ్వే కదూ! ఏమిటి ఫ్యాన్సీ డ్రస్సు?" ఆశ్చర్యంగా అడిగాడు

'నీ కోసమేరా బాబూ! ఈ అవతారం పెట్టుకున్న గడ్డాన్ని సవరించుకుంటూ అన్నాడు

అవునూ. నాకోసమంటున్నావేమిటి? మరీ ఆశ్చర్యపోతూ అడిగాడునారాయణ.

ఆ రోజు నాతో వాదించావు గుర్తుందా?మనుషుల్లో మంచితనం, మానవత్వం పూర్తిగా నశించిందనీ. స్వార్థం బాగా పెరిగిపోయిందని నీ అభిప్రాయం తప్పని నిరూపించడానికే ఈ అవతార

మెత్తాను చూశావుగా నన్ను చూసి జాలిపడి నాకెలా సహాయం చేసారో!

'నారాయణా! నువ్వూ నాతోపాటు ఆ బస్సులో వున్నావ్ నన్ను కొంచెం కూడ గుర్తుపట్టలేదు. అదీ ఒకందుకు మంచిదైంది కానీ నా పరిస్థితి చూసి' కూడా నువ్వా సమయంలో ఎందుకు సహాయం చేయలేకపోయావ్! ఇన్ని కబుర్లు చెప్పే నువ్వు నీ అంతట నువ్వు ఓ ముసిలాడికి నీ సీటుని త్యాగం చేయలేకపోయావు. కారణం నీ స్వార్థం ఎక్కువ దూరం నిలబడి వెళ్ళే ఓపిక నీకున్నా ఎందుకు నిలబడాలన్న మూర్ఖత్వం. ఆ రోజు అన్నావు గుర్తుందా? మా నాన్నగార్ని వూరికి తీసుకెళ్తుంటే ఎవ్వరూ కొద్దిగా కూడ జాలి చూపించి తమ సీటుని త్యాగం చేయలేకపోయారని ఎలా చేస్తారు? ఆ సమయంలో అక్కడున్నదీ నీలాంటి మనుషులే. ప్రతి మనిషీ తన స్వార్థమే కాకుండా ఎదుటి మనిషి కష్టాన్ని అర్థం చేసుకుంటే లోకం నిండా మంచే మిగులుతుంది ఎవరో ఏదో చేస్తారని నువ్వెప్పుడూ అనుకోవద్దు ముందు నిన్ను నీవు తెల్సుకో సాటి మనిషిని ప్రేమించడం నేర్చుకో ప్రతి మనిషీ అలా అనుకున్న రోజున మంచి సమాజం ఏర్పడ తుంది" ఆవేశంగా అన్నాడు

అప్పటివరకూ మౌనంగా వింటున్న నారాయణ. సునీల్ మాటలకు "హేయ్ సునీల్ రియల్లీ యూ ఆర్ గ్రేట్ నీలో యింత విజ్ఞానం, సంస్కారం వుందని నాకు తెలీదురా! నిజంగా నీ తెలివితేటల్ని, సమయస్ఫూర్తిని మెచ్చుకుంటున్నాను. నీ ప్రాక్టికల్ నాలెడ్జ్‌కి నా జోహార్లు .. నీ ముందు సగర్వంగా ఓడిపోతున్నాను పద .. పెళ్ళికి టైమవుతుంది అన్నాడు ముందుకు కదులుతూ.

'పద' అన్నాడు. సునీల్

ఈ వేషంతో నా? జనం భయపడతారు'

సునీల్ నవ్వి వూరుకున్నాడు

ఈ వేషం అంత చక్కగా ఎలా కదిరిందిరా? అసలు

సుభాషితాలు

సుఖార్థీ చేత్ త్యజేద్విద్యాం
 విద్యార్థీ చేత్ త్యజేత్సుఖమ్!
సుఖార్థినః కు తో విద్యా
 కుతో విద్యార్థిన స్సుఖమ్!!



సుఖాన్ని కోరేవారైతే విద్యను విడచి పెట్టాలి విద్యను కోరు వారైతే సుఖాన్ని విడిచిపెట్టాలి సుఖాన్ని కోరే వారికి విద్య ఎలా అబ్బుతుంది? విద్యార్థికి సుఖమెక్కడుంటుంది?
(నిరంతర పరిశ్రమ వల్లనే విద్యార్జన సాధ్యమౌతుందని భావము).

స్వగృహే పూజ్యతే మూర్ఖః
 స్వగ్రామే పూజ్యతే ప్రభుః!
స్వదేశే పూజ్యతే రాజా
 విద్వాన్ సర్వత్ర పూజ్యతే!!



మూర్ఖుడు తన యింటిలో మాత్రమే గౌరవింపబడతాడు ధనవంతుడు తన గ్రామంలో మాత్రమే గౌరవింపబడతాడు రాజు తన దేశంలో మాత్రమే గౌరవింపబడతాడు. విద్వాంసుడైతేనో అన్ని చోట్ల గౌరవింపబడ తాడు

—అయుర్వేద శిరోమణి రాజ రాజేశ్వర శర్మ

నిన్ను నీవు తెలుసుకో

నిన్ను గుర్తు పట్టలేకపోయానంటే నమ్ము పైగా గొంతు కూడా మార్చేసావ్" అన్నాడు నారాయణ ఆశ్చర్యపోతూ.

ఫ్యాన్సీ డ్రస్ పోటీలో ఈ వేషానికి నాకెప్పుడూ ఫస్ట్ ప్రైజే అంతెందుకు. ఓసారీ వేషంలో కాలేజీ నుంచి యింటికెళితే అమ్మకూడా గుర్తుపట్ట లేకపోయింది " నవ్వుతూ అన్నాడు సునీల్

సునీల్ నవ్వుతో శృతి కలిపాడు నారాయణ

ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని, మధులత లాడ్జి వైపు బయలుదేరారు – వేషం మార్చుకోడానికి! □

ఇంకా పొడుగు ఎదగండి



2'' – 8''
నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగుకండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంతమాత్రం లేదు. వివరములకు హిందీలోగాని తెలుగులోగాని ఉచితం.
NEW C.T. HOSPITAL
806, Dr. Mukerjee Nagar, Delhi-9.

హైదరాబాద్ నోట్‌బుక్

మాడపాటి తాతయ్యకు నూలుపోగు:–

ఆంధ్రులు అభిమాన శూన్యులు, అవివేక పూర్ణులు అని తక్కినవారు ఈసడిస్తున్న రోజులలో, తెలుగు మాట్లాడడమే మహాపరాధమైన కాలంలో ఏకాంగి వీరుడుగా నిజాం రాష్ట్రంలో ఆంధ్రోద్యమం ప్రారంభించి, తెలుగు పాఠశాలలు స్థాపించి, తెలుగు గ్రంథాలయోద్యమం నిర్వహించి మహిళలను ఉద్ధరించి ఆంధ్రుల అశేష ప్రేమ గౌరవాలను చూరగొని, ఆంధ్ర పితామహుడుగా తెలుగువారి మనసులలో ముద్రితులైన పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు గారికి శతజయంత్యుత్సవం సందర్భంగా, ఆయనతో కలిసి పనిచేసిన ప్రముఖులు పలువురు, ఇతరులు జోహార్లర్పించారు ఈ శతజయంత్యుత్సవానికి సాంస్కృతిక శాఖా మంత్రి శ్రీమతి ప్రతిభాభారతి అధ్యక్షత వహించారు ఇలాటి మహామహుల జీవితాలు ప్రజాసంక్షేమ కార్యకర్తలకు నిరంతర పాథేయంగా వుంటాయని ఆమె అన్నారు. ఈ శతజయంత్యుత్సవం ఏప్రిల్ 2 వ తేదీన రవీంద్ర భారతిలో రాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక శాఖ, హనుమంతరావు శతజయంత్యుత్సవ సంఘం సంయుక్తాధ్వర్యంలో జరిగింది మహనీయుల సన్మాన సభలలో పాలుపంచుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ కమిషనర్ శ్రీ పి, వి ఆర్ కె ప్రసాద్ అన్నారు

సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టరు శ్రీ ఇ. వి సుబ్బారావు స్వాగతం చెప్పారు డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు భక్తి పద్య కుసుమాంజలి సమర్పించారు శ్రీయుతులు అవ్వా సత్యనారాయణ, మాజీ మంత్రి ఎం ఎస్ రాజలింగం, బి బాబూరావు వర్మ, డి. రామలింగం హనుమంతరావు తాతయ్య సేవలను వివరించారు శ్రీ డి రామలింగం రచించిన హనుమంతరావు జీవిత చరిత్రను మంత్రి శ్రీమతి ప్రతిభా భారతి ఆవిష్కరించారు మాడపాటి హనుమంతరావు శత జయంత్యుత్సవ కార్యదర్శి శ్రీ ఎం. వి ఎల్. నరసింహారావు నివేదిక చదువుతూ శత జయంత్యుత్సవ నిర్వహణకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞత తెలిపారు శ్రీ హనుమంతరావుగారితో పాటు ప్రజా సేవారంగంలో పనిచేసిన శ్రీయుతులు వులిజాల వేంకట రంగారావు, రావి నారాయణరెడ్డి, ఉమ్మెత్తల కేశవరావు, మీర్ అహమద్ అలీఖాన్, కోదాటి నారాయణరావు, కొత్తూరు సీతయ్యగుప్త, డాక్టర్ దాశరధి కృష్ణమాచార్యులు, వెల్దుర్తి మాణిక్యరావు, కె. రాఘవరెడ్డి, ఎం బి. గౌతంలను, మాడపాటి వారి కోడలు శ్రీమతి సుజాతను, హనుమంతరావు జీవిత చరిత్ర రచయిత శ్రీ డి. రామలింగంను ఉత్సవ సంఘం పక్షాన మంత్రి శ్రీమతి ప్రతిభాభారతి కాశ్మీర శాలువలతోను, మెమెంటోలతోను సన్మానించారు శ్రీ అక్కిరాజు జనార్దనరావు ధన్యవాదాలు సమర్పించిన పిదప శ్రీ ఎ బి కె మోహన్‌రాజు, శ్రీమతి ఛాయాదేవి రామదాసు ఆత్మ నివేదనం గానం చేశారు

తెలుగు తల్లులకు సన్మానం:–

వివిధ రంగాలలో ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసి, ఆదర్శప్రాయులై తెలుగునాట మంగళ దీపాలుగా వెలుగుతున్న ఆరుగురు తెలుగు తల్లులను జంటనగరాలలోని 24 మహిళా సంఘాలు ఏప్రిల్ 2న ఆంధ్ర యువతీ మండలి హాలులో సన్మానించి, తెలుగువారి గౌరవాన్ని ఇనుమడింపజేశాయి ఈ సన్మాన సభకు న్యాయ మూర్తి శ్రీమతి కె అమరేశ్వరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి గవర్నర్ డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ తమ ప్రసంగంలో స్వాతంత్ర్యోద్యమ సమయంలో భారతీయ మహిళల అపూర్వ పాత్రను, ముఖ్యంగా అజ్ఞాతంగా శ్రీమతి కమలానెహ్రూ చేసిన సేవను ప్రశంసించి ఆరుగురు తెలుగు తల్లులకు సన్మాన పత్రాలు, మెమెంటోలు సమర్పించారు శ్రీమతి అమరేశ్వరి వారిని కాశ్మీర్ శాలువలతో సత్కరించారు ప్రారంభంలో సన్మాన సంఘ సమావేశకర్త్రి శ్రీమతి మల్లాది సుబ్బమ్మ స్వాగతం చెప్పి సమ్మాన్యులను పరిచయం చేశారు చివరన ఆంధ్ర మహిళా సభ కార్యదర్శిని శ్రీమతి కె. సుగుణమణి వందన సమర్పణ చేశారు సమ్మానితులయిన తెలుగు తల్లులు వీరు – 1 శ్రీమతి డి వి రమణమ్మ – మహా రచయిత, మహా వేదాంతి శ్రీ గుడిపాటి వెంకటచలం సోదరి నటి, రచయిత్రి, సంగీత విదుషి మచిలీపట్నంలో మహిళా సేవా మండలి స్థాపించి గొప్ప సేవ చేశారు వర్ణాంతర, శాఖాంతర వివాహాలు చేయించారు వయస్సు 85.(2) శ్రీమతి తలార్రి చంద్రమతీదేవి – రాష్ట్రంలోని పెక్కు సంస్థలకు ఆర్థిక సహాయం చేశారు, పెక్కు మహిళా మండలులను స్థాపించారు శారదా సంఘం అధ్యక్షురాలు రెడ్‌క్రాస్ సంఘ స్వర్ణ పతక గ్రహీతలు వేదాంతాన్ని, నవీన భావాలను సమన్వయపరచి వీరేశలింగం గారి ప్రభావంతో సంఘ సేవ చేస్తున్నారు వయస్సు 83 సంవత్సరాలు (3) శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారి – నిజాం పాలనలో ధైర్యంగా తెలుగు సంస్కృతి ప్రచారానికి, స్వాతంత్ర్యోద్యమానికి పూనుకున్న విదుషీమణి ఆంధ్ర యువతీ మండలి స్థాపకురాలు, రచయిత్రి, కవయిత్రి, వందల కొలది కన్యలకు ఆశ్రయమిచ్చిన సేవా పరాయణ మాజీ శాసన సభ్యురాలు వయస్సు 75 సంవత్సరాలు (4) శ్రీమతి తెహెమినాబాయి ధాగే – ప్రముఖ దేశ నాయకులు ఫిరోజ్ షా మెహతా కుమార్తె సంఘ సేవకుడు శ్రీ వి కె ధాగేను వివాహమాడారు పెక్కు అనాధ శరణాలయాలు స్థాపించారు ప్రపంచమంతా పర్యటించారు తమకు పిల్లలు పుడితే అనాధ శిశువులను సరిగా చూడలేమని పిల్లలు వద్దనుకున్న త్యాగమూర్తి, వయస్సు 73 సంవత్సరాలు (5) డాక్టర్ సి సరస్వతీబాయి – చెప్పినది, ఆచరించే స్థితప్రజ్ఞ రోజంతా ప్రకృతి వైద్యం చేస్తున్న సేవాపరాయణ పెక్కుమార్లు ప్రపంచ పర్యటన చేశారు తన భర్త డాక్టర్ సి బి రావుతోపాటు యావదాస్తిని రెడ్‌క్రాస్‌కు విరాళ మిచ్చారు ఉత్పాతాల సమయంలో ప్రజా సేవ కోసం లక్ష సేకరించి వినియోగించారు రెడ్‌క్రాస్ బంగారు పతకంతో సన్మానితులు వయస్సు 73 సంవత (6) శ్రీమతి ఎ శ్యామలాదేవి – మాజీ ఎం. ఎల్. ఏ. రాష్ట్ర సంఘ సంక్షేమ సలహా బోర్డు అధ్యక్షురాలు నాలుగు దశాబ్దాలుగా సంఘ సేవ చేస్తున్నారు వివిధ సేవా సంస్థలతో సంబంధమున్నవారు మూడు దశాబ్దాలుగా ఆంధ్ర యువతీ మండలి కార్యదర్శిని అగర్భ శ్రీమంతురాలయినా, రామకృష్ణ మఠ జీవిత పద్ధతిలో వుంటున్న నిరాడంబరురాలు వయస్సు 65 సంవత్సరాలు సన్మానోత్సవ నిర్వాహకులను, అజ్ఞాతంగా ఏర్పాట్లకు తోడ్పడిన శ్రీమతి తురగా జానకీరాణి మున్నగు సోదరీ మణులను అభినందిస్తున్నాను

ఉపశృతి :– ఈయన గొప్ప విద్యావంతుడు అని ఒకరిని మా మిత్రులు ఒకరు పరిచయం చేశారు ఏమి విద్య, నియత విద్యా, అనియత విద్యా?– అనడిగారు పక్కనే వున్న శ్రీ బి. సి కామరాజు ఇదేమిటి? కొత్త ప్రశ్న?– అన్నాను కొత్తదే. నియత విద్య అంటే ఒక పద్ధతి. అనియత విద్య అంటే మరొక పద్ధతి ఎవరి సత్తా ఏమిటో తెలియాలి గదా! అందుకే అడిగారు ఆయన – అని మరొక మిత్రు డన్నాడు.

–తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor · S. Radhakrishna, Phones . P. B. X : 61247, 61248 & 75667.

కొత్త శీర్షిక

బయోగ్యాస్ పరిచయం

వ్యాసం, ఫొటోలు: టి. సంపత్‌కుమార్



మండించటానికి సిద్ధముగా నున్న పిడకలు

ఉత్తర ప్రదేశ్‌లోని ఒక రైతు తన కుమార్తెను గోబర్ గ్యాస్ ప్లాంటు ఉన్న ఇంటికే పెళ్లిచేసి పంపడానికి దృఢమైన నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యంగానే తోస్తుంది! పక్కింటావిడ గోబర్ గ్యాస్ ప్లాంటు కట్టించుకుందని తెలిసి ఈర్ష్యపడిందో ఏమో! తనకు కాబోయే అత్తగారింట్లో గోబర్ ప్లాంటుంటే ఎంతో మంచిదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చిందో పెళ్లికాని గ్రామీణ అమ్మాయి!!! వంట ఇంట్లోకి అసలే అడుగుపెట్టని భర్త, గోబర్‌గ్యాస్ ప్లాంటు కట్టించుకున్న తరువాత భార్య వంట చేస్తున్నంతసేపు దగ్గర కూచొని కబుర్లు చెప్పడం మొదలు పెట్టాడు!!!!

ఏమి మాయ ఉందీ గోబర్ గ్యాస్ ప్లాంటులో?

* * *


శ్రీ యస్ వి దేశాయి మరియు శ్రీ బిస్వాస్ అను ఇరువురు పరిశోధకులు ఇండియన్ అగ్రికల్చరల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ – ఢిల్లీలో, పశువుల పేడను అవాయి పరిస్థితులకు లోనుచేసినపుడు మండే గుణం గల వాయువు జనించుతుందని 1945–46 ప్రాతంలో వెల్లడి చేశారు. ఈ ప్రయోగంలో వాయువునుత్పత్తి చేయటానికి పేడనుపయోగించారు కావున వ్యవహారిక భాషలో హిందీ – ఆంగ్ల మిశ్రమ పేరు "గోబర్‌గ్యాస్" అని. దీన్ని ఇచ్చే నిర్మాణాన్ని "గోబర్‌గ్యాస్ ప్లాంట్"గా దేశమంతా తెలిసిపోయింది. ఈ విధంగా మండే వాయువు కొరకు మొట్టమొదట పేడనుపయోగించిన ఘనత వీరికి దక్కింది ఈ చరిత్రాత్మక ఘట్టాన్నే గోబర్‌గ్యాస్ రంగంలో పునాది రాయిగా చెప్పుకోవచ్చు

భారత దేశానికి పశుసంపద (జనభా)లో అగ్రస్థానం ఉంది అందుకే మానవ జనాభాలో రెండవదైన మనదేశం ప్రతి సంవత్సరం 73 మిలియన్ టన్నుల పేడను పిడకల రూపంలో వంట ఇంధనంగా కాలుస్తున్నాం. దీనివల్ల అమూల్యమైన మొక్కల పోషక పదార్థాలు నశించి పోతాయి ఈ నగ్న-సత్యాన్ని ఇంకో రకంగా చెప్పుకోవాలంటే – ఈ పోషక పదార్థాల విలువ రసాయినిక ఎరువులను తయారు-చేసే పది సింధ్రీ ఎరువు కర్మాగారాలతో సమానమని కొన్నేళ్ళక్రితం గణించారు. పిడకలను కాల్చడంవల్ల వచ్చే పొగతో ఆడవారు వంట సమయంలో మహా ఇబ్బందులు పడతారు వంటశాల మరియు పాత్రలు నల్లబడుతాయి., పిడకలు కాల్చడంవల్ల వచ్చే పొగకు ఎలుకలను ప్రభావితం చేసినపుడు రకరకాల

ఉత్తర భారత దేశంలో పిడకలను నిలువ ఉంచుకునే నిర్మాణం: బిటోడా



పిడకలు కాల్చడంవల్ల అసహ్యంగా తయారైన పాత్రలు-పరిసరాలు





సౌఖ్యంగా పొగలేని పరిసరాలలో గోబర్‌గ్యాస్‌పై చపాతీలు చేస్తున్న మహిళ

శ్వాస వ్యాధులను చూపినట్లు ప్రయోగాలు తెలిపాయి. అందుకే ఇరుకైన వంటశాలల్లో వంట ఇంధనం వనరుల నుపయోగించి నిరంతరం పని-చేసే స్త్రీలు తరచుగా శ్వాస రోగాలు మరియు కంటి జబ్బులకు గురవుతారు.

పిడకలు చేయగా మిగిలిన పేడను ఎరువుగా మరియు ఇంటి సంబంధమైన ఇతర పనులలో వాడతాం. మామూలుగానైతే పేడను ప్రతిరోజు ఒక గుంటలో వేస్తూ కొంతకాలం తరువాత అవసరమయి-నపుడు వ్యవసాయ క్షేత్రాలకు జారవేస్తాం. ఈ విధంగా ఎరువు తయారు చేయడం పురాతన పద్ధతి అయినా ఇంకా చలామణిలో ఉంది కాని ఈ పద్ధతిలో మొక్కల పోషక పదార్థాలను ఎక్కువగా నష్టపోతాం.

పై రెండు ప్రధాన సమస్యలను పరిష్కరించటానికి ఒక్క దెబ్బకు రెండు పిట్టలన్నట్లుగా గోబర్‌గ్యాస్ టెక్నాలజీ ఎంతో సహాయ పడుతుంది. దీనివల్ల పేడలోని కర్బన పదార్థాలు గ్యాసుగా మారితే నత్రజని పదార్థాలు చక్కని ఎరువు రూపంలో బయటకు వస్తాయి. ఇంధనం 20 శాతం మరియు ఎరువు 40 శాతం ఎక్కువగా లభిస్తాయి. గ్యాసను పరిశీలించినపుడు 55–60 శాతం మీథేన్, సుమారుగా 35–40 శాతం కార్బన్‌డై ఆక్సైడ్, స్వల్పంగా హైడ్రోజన్ సల్ఫైడ్ మరియు హైడ్రోజన్ మొదలగునవి ఉంటాయి. ఈ వాయువు చక్కగా పొగ లేకుండా మండుతుంది. వంటపాత్రలు నల్లబడవు. వంటచేసే మహిళ జీవితం సుఖమయ-మవుతుంది.

ఇన్ని సులక్షణాలున్న గోబర్‌గ్యాస్ ప్లాంటును వివిధ గ్రామాల్లో గ్రామలక్ష్మి, భాగ్యలక్ష్మి, కామ-ధేనువు మరియు గ్రామదేవత అని పిలుస్తున్నారు. ఈ మధ్యకాలంలో అయితే టెలివిజన్, రిఫ్రిజరేటర్-లాంటి విలాస వస్తువుల మాదిరిగా గోబర్ గ్యాసు ప్లాంటును కూడ తమవద్ద ఉందని చెప్పుకోవడం "హోదా"గా భావిస్తున్నారు. ▢

(సౌజన్యం: బయోగ్యాస్ – డిజైన్)

B.E.D./M.A./L.L.B./M.E.D.

B.A/B.Com./B.S.C./M.A/M.Com/M.Sc.

B.E.D./M.A./L.L.B. కోర్సులకు గ్రాడ్యుయేట్లు అందరూ అర్హులు *B. E. D.* కు టీచింగు సర్వీసు అవసరం లేదు. *M.A. (One sitting) L.L.B.*

B.A; B.Com; B.Sc./M.A; M.Com; M.Sc. (ఒక సంవత్సరం మాత్రమే) *S.S.C.* పాస్ అర్హులు. ఏ విద్యార్హత లేని వారికి రెండు సంవత్సరములు మాత్రమే. అన్నింటికి పరీక్షలు *November* **85**. * సీట్లు పరిమితం * తక్కువ ఫీజు.

★ అత్యున్నత పోస్టల్ శిక్షణ మా ప్రత్యేకత ★

ప్రాస్పెక్టస్ కొరకు **6/-** *M.O.* చేయండి.

రికగ్నిషన్ గలదు. పాస్ గ్యారంటి గలదు.

Costing, Advanced Accounts (A.U.)

1972 to 84 వరకు **Solved Papers** తయారు చేయబడినవి. ధర **100/- Rs.** మాత్రమే **M.O.** చేయండి.

చిరునామా :

వివేకోదయా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్.

మసీదు ఎదురుగా, మూడులాంతర్లదరి, **విజయనగరం-2.**

The Largest Institute of Correspondence Courses In South India.

కార్టూనిస్టులకు సూచనలు

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి.

★ ప్రతీ కార్టూన్ **వెనుక** కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య **చిన్నదిగా, క్లుప్తంగా** వుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ **మీదే** పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తి ర స్క రిం ప బ డే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పి పంపడం జరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నిగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది. పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

సం॥



శరత్‌బాబు, జయసుధ, "అనురాగబంధం"లో



"ప్రచండభైరవి"లో ప్రభ

ఇతర భాషల్లో హిట్ అయిన చిత్రాల్లో ఏవో కొన్ని తప్ప – అన్నీ మన తెలుగులో బాగా పోవటం లేదు! చక్కని కథలు అల్లగల శక్తిమంతులు మన రాష్ట్రంలో ఎంతో మంది ఉన్నా – ఆ కథలను ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారోనన్న బెంగ నిర్మాతల్లో బాగా పాతుకుపోయింది. తెలుగుదనం, తెలుగు వాతావరణం ఉన్న చక్కని కథను మన ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు! అన్న ప్రముఖ నాటక, చలన చిత్ర రచయిత పినిశెట్టి శ్రీరామమూర్తి ఏప్రిల్ 10న మద్రాసులో గుండెపోటుతో తుది నిశ్వాస వదిలారు. 1920న నరసాపురంలో జన్మించిన పినిశెట్టి తన రెండో ఏటనే తల్లిని పోగొట్టుకుని, ఐదవ ఏట అమ్మ అనే కథను రాసి అందర్నీ చకితుల్ని చేశారు. ఆర్థిక ఇబ్బందుల మూలంగా ఏడవ తరగతితోనే చదువు ఆగిపోయినా – ప్రపంచమే పాఠశాలగా జీవితానుభవాలే పాఠాలుగా చక్కని రచయిత కాగలిగారు. కొంత కాలం పొలం పని, కుట్టు పని, జమిందారు గారింట్లో గుమాస్తా పని చేశాక పాలకొల్లులోని శ్రీరామ్‌మోహన్‌రాయ్ గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా పని చేశారు.



అప్పుడే ఆయన భారతిలో ప్రచురితమైన నిష్కృతి అనే కథానికను, ఆదర్శజ్యోతి అనే నాటకాన్ని రాశారు. కులం లేని పిల్ల, పత్ని, పడుచు అన్నాచెల్లెల్లు నాటకాలు ఆయనకు కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టాయి. ఆయన్ని సినిమారంగానికి పరిచయం చేసింది దర్శక నిర్మాత బి.ఏ. సుబ్బారావు. ఆయన చిత్ర కథలు తమిళ హిందీ భాషల్లోనూ తయారయ్యాయి. స్వీయ దర్శకత్వంలో నిత్యకల్యాణం–పచ్చతోరణం చిత్రాన్ని నిర్మించారు. చిలకా గోరింక చిత్రంలో ఒక హాస్య పాత్రను అసమాన చాతుర్యంతో అభినయించారు. ఆయన సంభాషణలు సమకూర్చిన చివరి చిత్రం జయకృష్ణ నిర్మించిన వీరభద్రుడు" ఈ చిత్రానికి ఆయన పుత్రుడు రవిరాజ్ తొలిసారిగా దర్శకత్వం నెరపాడు. భార్య, ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు, అశేష మిత్రబృందాన్ని దుఃఖసాగరంలో ముంచి దూరమైన పినిశెట్టి నా రచనల్లో నా కిష్టమైనది 'ఆంధ్రపత్రిక'లో ధారావాహికంగా వెలువడిన 'దత్తత' రచయితగా నాకు సముచిత స్థానాన్నిచ్చిన నవల అదే. అనేవారు

(జి.వి.జి.)



"బెబ్బులి వేట"లో స్వప్న, శివకృష్ణ

సినిమా

బిజీ అవుతూన్న కపిల్‌దేవ్

"మాయలాడి" చిత్రంలో కథానాయకుడుగా ఎంతో చలాకీగా నటించిన కపిల్‌దేవ్ మాజీ నటి చంద్రకళకు మరిది. ఈయన పుట్టింది నూజివీడులో. "కీర్తి కాంతం కనకం" చిత్రం ద్వారా తొలిసారిగా వెండి తెరకు పరిచయమయ్యాడు. "తెలుగు సినిమారంగంలో కథానాయకునిగా నాకు స్థానాన్ని కల్పించిన నిర్మాత ఎస్. వి. సుబ్బరాజు గారికి, డైరెక్టర్ ఏ. చంద్రశేఖరరెడ్డి గారికి, వారికి నన్ను పరిచయం చేసిన కె. ధ్రువకుమార్‌గారికి ఎంతైనా కృతజ్ఞుడ్ని," అనే కపిల్‌దేవ్ శ్రీ విజయలక్ష్మి ఆర్ట్స్, విష్ణుప్రియ ప్రొడక్షన్స్, ఈతరం పిక్చర్స్, పద్మప్రియ క్రియేషన్స్, ధర్మవిజయ పిక్చర్స్, ఎ. ఆర్. ఆర్. పిక్చర్స్, శ్రీవాణి ఆర్ట్స్ వారి రెండు చిత్రాలలోనూ హీరోగా బుక్ అయ్యారు. గుర్రపు స్వారీ, కరాటే, పాశ్చాత్య నృత్యాలలో తర్ఫీదు పొందిన కపిల్‌కు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని పరిశ్రమలోని పలువురి దృఢ విశ్వాసం.

"ప్రచండ భైరవి" లో కోదండం గడిబిడి

అడవి... కోదండం (నాగేష్) రొప్పుతూ వచ్చి ఒక చోట ఆగాడు. ముఖం మీది స్వేదబిందువులు తుడుచుకుంటూ, "గడిబిడిగడీ! మహారణ్యాలు వెతకడమైంది. ఇక మహానగరాలు వెతకాలి. ఈ వెదుకుడులో నా బతుకు గడిబిడిగడి అవుతుంది —ఏమో ...హమ్మయ్య," అంటూ కూలబడ్డాడు.

"నీకీ కష్టాలు ఎందుకు, ప్రియా!" పక్క నుంచి కమ్మని కంఠం వినిపించింది.

"ప్రియా!" ఉలిక్కిపడ్డాడు కోదండం. అటు చూడకుండానే "ఎవరమ్మా నువ్వు?" అడిగాడు.

"నేనే... నిన్ను పెళ్ళాడాలనుకుంటున్న దాన్ని."

కోదండం మెల్లగా తల పక్కకు తిప్పాడు. అంతే! "పుర్రె పుర్రె!" అంటూ పరుగు లంకించుకున్నాడు.

"నేను పుర్రెను కాదు, ప్రియా!" అంటూ ఆ పుర్రె వెంబడించి. చివరికి దయ్యమైంది.

"అయ్యో! పిశాచం! పిశాచం!"

"మా పిశాచాలందర్లోకీ అందగత్తెను నేనే. నా అందానికి సరైన అందగాడివి నువ్వే. పెళ్ళాడుకుందామా?"

"పెళ్ళీ వద్దు, పెటాకులూ వద్దు!" అంటూ కోదండం మరింత వేగంగా పరుగెత్తనారంభించాడు. అతను ఎటు తిరిగినా దయ్యం కనిపించసాగింది "ఓ ప్రియా!" అని చేతులు చాపుతూ.

చివరికి కోదండానికి సొమ్మసిల్లేంత పనైంది.


బి. ఎ. శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే శివశక్తి ఆర్ట్స్ "ప్రచండ భైరవి" చిత్రానికి కె. మహేంద్ర, కె. ప్రకాష్‌రెడ్డి నిర్మాతలు.

గిరిబాబు దరకత్వంలో "రణరంగం"

"ఏప్రిల్ నెలాఖరుకి షూటింగ్ ఫినిష్ చేశాం," అన్నారు గిరిబాబు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో కె. కేశవరావు నిర్మించే శ్రీ భ్రమరాంబ ఫిలిమ్స్ "రణరంగం" చిత్రంలో భానుచందర్, సత్యనారాయణ, జగ్గయ్య, చలపతిరావు, రామదాసు, సుమలత, జయమాలిని, నిర్మల, గిరిబాబు ప్రభృత నటవర్గం. అప్పలాచార్య సంభాషణలు, చక్రవర్తి సంగీతం, విజయ్ ఛాయ, రంగారావు శిల్పం, రాజా సాహసాలు, వీరప్ప కూర్పు తెరవెనుక హంగులు.

"రగిలే గుండెలు"లో జయమాలిని




అమృతాంజన్‌కే
తెలుసు
తలనొప్పి
బాధ
మృదువైన మూలపదార్థము వల్ల
ఉపయోగించుట సులభము.
క్రొత్త కార్కు అమరిక వల్ల
మందు శక్తికి రక్షణ.
AMRUTANJAN
Pain Balm
AMRUTANJAN
PAIN BALM
1984 ఒలింపిక్స్ క్రీడలలో
పాల్గొన్న భారత క్రీడాకారులకు
అధికారపూర్వకంగా పెయిన్ బామ్
సరఫరా చేసినవారు.
అమృతాంజన్
ఏ ఇతర బాధలు కల్గించని
శీఘ్ర నివారిణిని నమ్మండి
OBM 8708 TG


మీ ఊహాల రంగుల కదంబ మాలలు
ఆప్కో చేనేతలు
పొంగారే సింగారాలు – స్త్రీల కొంగు
బంగారాలు ఆప్కో చేనేతలు.
ప్రతీ పువ్వులోను ఆప్కో చీరల
సౌందర్యాలే! కదంబమాలలా
కవ్వించే ప్రకృతి శోభలే! అన్ని
సందర్భాలకూ వన్నె తెచ్చేవి – ఆప్కో
చేనేతలు. చూడగానే అందరూ
మెచ్చేవి – ఆప్కో చేనేతలు. అయిన
వారితో చెప్పండి ఆప్కో చీరల
గురించి. అను నిత్యం ధరించండి – ఆప్కోనే.
ఆప్కో
చేనేతలు
APSHWCSL
ది ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
హైదరాబాద్-500029
kiron/apco/85